RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDIA

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 130, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 21 - ఆగష్టు - 2025, వెల రూ.5/-

## 'ప్రధానమంత్రి, సీఎంలు, మంత్రుల తొలగింపు బిల్లు' పై ప్రతిపక్షాల ఫైర్

రాజ్యాంగ విరుద్ధమంటూ మండిపడ్డ ప్రియాంకా గాంధీ

నియంతృత్వ పోకడలకు దారితీసేలా ఉందని నేతల విమర్శ

రాజకీయ ప్రత్యర్థుల నుంచి అధికారం లాక్కునే ఆయుధం



2లో

## ఉపరాష్ట్రపతి పదవికి సీపీ రాధాకృష్ణన్ నామినేషన్



2లో

ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ నామినేషన్

ప్రధాని మోదీ, అమిత్ షా, ఇతర కేంద్ర మంత్రుల హాజరు

సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్

ఎలక్టోరల్ కాలేజీలో మెజారిటీతో రాధాకృష్ణన్ గెలుపు ఖాయం



## తెలంగాణలో ముగుస్తున్న వైన్ షాపుల లైసెన్సులు..

ప్రభుత్వం కీలక నిర్ణయం

- తెలంగాణలో మద్యం దుకాణాలపై ప్రభుత్వ కీలక నిర్ణయం
- నవంబర్ 30తో ముగియనున్న ప్రస్తుత లైసెన్సుల గడువు
- జనాభా ప్రాతిపదికన కొత్త లైసెన్స్ ఫీజుల ఖరారు
- రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,620 మద్యం దుకాణాలకు వర్తింపు

2లో

# హైదరాబాద్ అభివృద్ధిలో చంద్రబాబు, వైఎస్ పాత్ర ఉంది!

- ★1994 నుండి 2014 వరకు నాటి ముఖ్యమంత్రులు అభివృద్ధి చేశారు
- ★హైటెక్ సిటీని కట్టినప్పుడు అవహేళన చేశారు
- ★ఇప్పుడు మూసీ ప్రక్షాళనకు అడ్డుపడుతున్నారు
- ★ హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యో నగరాలతో పోటీ పడుతోంది
- ★ గూగుల్ వంటి దిగ్గజ సంస్థల్లో తెలుగువారు ఉన్నారు



హైదరాబాద్: హైదరాబాద్ నగర అభివృద్ధిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రులుగా పనిచేసిన చంద్రబాబు, వైఎస్ రాజశేఖరరెడ్డిల పాత్ర ఎంతో ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 1994 నుండి 2014 వరకు హైదరాబాద్ నగరాన్ని ఆనాటి ముఖ్యమంత్రులు అభివృద్ధి చేశారని ఆయన అన్నారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హైటెక్ సిటీని నిర్మిస్తున్న సమయంలో చాలామంది అవహేళన చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యో నగరాలతో పోటీ పడుతోందని తెలిపారు. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం చాలా అవసరమని అన్నారు. గూగుల్ వంటి దిగ్గజ సంస్థల్లో తెలుగువారు ఉన్నారని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ చొరవతోనే ఐటీ రంగంలో చాలామంది రాణిస్తున్నారని వ్యాఖ్యానించారు. అమెరికాలో మన ఐటీ నిపుణులు పనిచేయడం ఆపేస్తే ఆ దేశం స్తంభించిపోతుందని అన్నారు. మన ప్రాంతం విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని నాటి ముఖ్యమంత్రులు పలు విద్యాసంస్థలను నిర్మించారని తెలిపారు. ఇప్పుడు మనం హైదరాబాద్ అభివృద్ధికి పాటుపడుతుంటే కొందరు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, వారిని ప్రజలే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. మూసీ నది ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం కొంతమందికి ఇష్టం లేదని ఆయన అన్నారు. మిగతా.. 2లో

## 17వ రోజుకు చేరుకున్న సినీ కార్మికుల సమ్మె...

### సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

రంగంలోకి దిగిన తెలంగాణ ప్రభుత్వం

సినిమా హబ్ లక్ష్యానికి దెబ్బ అని సర్కార్ ఆందోళన

ఫెడరేషన్ నేతలతో మాట్లాడనున్న డీజీపీ



హైదరాబాద్: గత 17 రోజులుగా హైదరాబాద్‌లో కొనసాగుతున్న సినీ కార్మికుల సమ్మె వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం జోక్యం చేసుకుంది. సమ్మె కారణంగా తెలుగుతో పాటు ఇతర భాషల సినిమా షూటింగులు కూడా నిలిచిపోవడంతో ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ జోక్యంతో కీలక పరిణామాలు మిగతా.. 2లో

## పిఠాపురం మహిళలకు పవన్ కల్యాణ్ శ్రావణ శుక్రవారం కానుక



2లో

- 10 వేల మందికి చీరలు, పసుపు, కుంకుమల పంపిణీకి ఏర్పాట్లు
- పాదగయ క్షేత్రంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాల నిర్వహణ
- ఆగస్టు 22న ఐదు విడతలుగా కార్యక్రమం

## మంత్రి లోకేశ్ చొరవతో ఏపీకి కేంద్రం అధిక ప్రాధాన్యం

ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దిశగా వేగంగా అడుగులు

విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కృషికి కేంద్రం మద్దతు

సమగ్రశిక్షకు గతంలో కంటే అదనంగా రూ.432.19 కోట్ల నిధుల మంజూరు



అమరరావతి: విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో దేశంలోనే ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను ఉత్తమంగా తీర్చిదిద్ది ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ గురించి అందరూ మాట్లాడుకునే విధంగా చేస్తామనే మంత్రి లోకేశ్ మిగతా.. 2లో

# మీ వద్ద కొత్త ఐడియా ఉంటే దాన్ని అభివృద్ధి చేసే వేదిక ఏపీ

- ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తామన్న సీఎం చంద్రబాబు
- 'ఇంటికి ఒక పారిశ్రామికవేత్త' లక్ష్యంగా కొత్త పిలుపు
- ఆవిష్కరణలకు మెంటరింగ్, ఫండింగ్‌తో పూర్తి ప్రోత్సాహం
- ప్రారంభోత్సవంలో పాల్గొన్న టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్

### మంగళగిరిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం



అమరరావతి: మీ దగ్గర ఒక మంచి ఆలోచన ఉందా? దాన్ని ఆచరణలో పెట్టి విజయవంతం చేయాలని చూస్తున్నారా? అయితే ఆంధ్రప్రదేశ్ మీకు సరైన వేదికగా నిలుస్తుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు యువతకు భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తూ, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, పది మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. 'ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త' అన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రతన్ టాటా ఆలోచనలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి అని, ఆయన ఆశయాలను సజీవంగా ఉంచేందుకే ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఐదు కేంద్రాల్లో జీఎంఆర్, గ్రీన్‌కో, మేఘా, అదానీ, జిందాల్ వంటి ప్రముఖ సంస్థలు యువతకు శిక్షణ ఇస్తాయని వివరించారు. టాటా సన్స్ సీఈఓ చంద్రశేఖరన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అని ప్రశంసించారు. ఈ ఇన్నోవేషన్ హబ్‌లు నూతన ఆవిష్కరణలకు గొప్ప వేదికగా నిలుస్తాయని ఆయన అన్నారు. మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, యువత సవాళ్లను అవకాశాలుగా మార్చుకునేందుకు ఈ కేంద్రాలు దోహదపడతాయని, ఆంధ్రప్రదేశ్‌ను ఆవిష్కరణల హబ్‌గా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

మంగళగిరిలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' (ఆర్‌టీఐహెచ్)ను టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో కలిసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దడంలో మిగతా.. 2లో



2లో

## లోక్‌సభలో 'ఆన్‌లైన్ గేమింగ్' రగడ..

ప్రతిపక్షాల ఆందోళనతో దద్దరిల్లిన సభ!

లోక్‌సభలో ఆన్‌లైన్ గేమింగ్ బిల్లును ప్రవేశపెట్టిన కేంద్రం

సరిహద్దులు దాటి, విదేశాల నుంచి ఆడే మనీ గేమ్‌లపై పూర్తి నిషేధానికి ప్రతిపాదన

బిల్లు ప్రవేశపెట్టగానే తీవ్ర గందరగోళం సృష్టించిన ప్రతిపక్షాలు

ప్రతిపక్షాల వైఖరిపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర అసంతృప్తి



2లో

## యూఎస్ మార్కెట్‌లో కష్టాలా? రండి.. మేం ఉన్నాం: భారత్‌కు రష్యా భరోసా

- భారత ఉత్పత్తులకు తాము స్వాగతం పలుకుతామని రష్యా బంపర్ ఆఫర్
- రష్యా నుంచి చమురు కొనుగోలుపై భారత్‌పై అమెరికా ఒత్తిడి అన్యాయమని వ్యాఖ్య
- భారత్‌కు రష్యానే అతిపెద్ద ముడి చమురు సరఫరాదారు అన్న రష్యా డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్

## మాకు ఢిల్లీలో మాకు ఏ బాస్ లేదు ఏ పార్టీ మా బాస్ కాదు

ఉప రాష్ట్రపతి ఎన్నికలు.. 'మద్దతు'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన కేటీఆర్

'తెలంగాణ నుంచి బీసీ అభ్యర్థిని పెట్టి ఇదిగో మా చిత్తశుద్ధి అని చెప్పుకునేది ఉండే. బీసీలపై ప్రేమ మాత్రం నోట్లోనే ఉంటది.



హైదరాబాద్: ఉప రాష్ట్రపతి ఎన్నికల విషయంలో మీ పార్టీ స్టాండ్ ఏంటీ? అన్న ప్రశ్నలకు కేటీఆర్ సమాధానం ఇచ్చారు. వైస్ ప్రెసిడెంట్ ఎన్నిక విషయంలో అటు ఎన్‌డీఏ, ఇటు ఇండియా తమ తమ అ అభ్యర్థులన్ని ప్రకటించాయి. కానీ, బీఆర్ఎస్ అనేది సర్వస్వతంత్రమైన పార్టీ. మాకు ఢిల్లీలో ఎవరూ బాస్‌లు లేరు. మాకు ఢిల్లీలో మాకు ఏ బాస్ లేదు. ఏ పార్టీ మా బాస్ కాదు. మా బాస్‌లు ఎవరైనా ఉన్నారంటే.. తెలంగాణ ప్రజలే తప్ప.. మిగతా.. 2లో

## 30 రోజులు కస్టడీలో ఉంటే ప్రధాని, సీఎం పదవులు కోల్పోయే కీలక బిల్లు..

- లోక్‌సభలో విపక్షాల నిరసన
- వరుసగా 30 రోజులు కస్టడీలో ఉంటే సీఎం, పీఎం పదవి రద్దు
- ఐదేళ్లకు పైగా శిక్షపడే కేసులకు ఈ నిబంధన వర్తింపు
- ఇది ప్రభుత్వాలను అస్థిరపరిచే కుట్ర అంటూ విపక్షాల ఆందోళన
- కేంద్రంపై అసదుద్దీన్ ఒవైసీ ఆగ్రహం



ఢిల్లీ: తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజుల పాటు నిర్బంధంలో ఉండే ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి లేదా మంత్రులు తమ పదవిని కోల్పోయేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లులు లోక్‌సభలో తీవ్ర దుమారాన్ని రేపాయి. ఈ సంచలన నిబంధనలతో కూడిన బిల్లులను కేంద్ర హోంమంత్రి అమిత్ షా బుధవారం సభలో ప్రవేశపెట్టగా, విపక్షాలు వ్యతిరేకించాయి. కనీసం ఐదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు మిగతా.. 2లో

## మాకు ఢిల్లీలో మాకు ఏ బాస్ లేదు

# ఏ పార్టీ మా బాస్ కాదు



తెలంగాణ ప్రజలే తప్ప.. మాకు ఢిల్లీలో ఆజ్ఞాపించే, ఆదేశించేవారు ఎవరూ లేరు. మా పార్టీని ఇప్పటి వరకు సంప్రదించలేదు. ఈ కూటమి, ఆ కూటమి ఎవరూ మమ్మల్ని సంప్రదించలేదు, మమ్మల్ని అడగలేదు. ఏం ఒక పార్టీగా కేవలం మీడియాలో చూసిందే తప్ప ఉప రాష్ట్రపతి ఎన్నిక జరుగుతుందని.. తమని సంప్రదించింది లేదు. ఇంకా టైమ్ ఉంది. సెప్టెంబర్ 9న ఎన్నిక కాబట్టి.. కూర్చొని ఆలోచించి.. ఎన్నికల తేదీ నాటికి మా వైఖరిని ప్రకటిస్తాం. ఒకటి మాత్రం గుర్తు చేస్తున్నా. ఏం ఎన్‌డీఏ కూటమిలో, ఇండియా కూటమిలో లేము. ఇద్దరు అభ్యర్థుల్లో ఎవరికి మద్దతు చేయాలనే విషయంలో ఢిల్లీ నుంచి ఎలాంటి ఒత్తిడి లేదు. ఏ ఒత్తిడికి తలొగ్గాల్సిన అవసరం లేదు'

తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా..

'మేం తెలంగాణ ప్రజలకు మూడ్‌కు అనుగుణంగా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు, ప్రయోజనాలకు అనుగుణంగా ఏ నిర్ణయమైనా తీసుకుంటాం. ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. రేవంత్‌రెడ్డి పెట్టిన వ్యక్తి అయితే తాము వ్యతిరేకిస్తాం. కాంగ్రెస్ అనే చిల్లర పార్టీ, థర్డ్ క్లాస్ పార్టీ ఇవాళ రాష్ట్రంలో ప్రజలను ఎంత అరిగోస పుచ్చుకుంటున్నదో రాష్ట్ర ప్రజలకు తెలుసు. అలాంటి థర్డ్ క్లాస్ ముఖ్యమంత్రి.. థర్డ్ క్లాస్ పార్టీ పెట్టిన అభ్యర్థిని మేం సమర్థిస్తామని మీరెలా అనుకుంటారు? ఇవాళ జరుగుతున్నది అంతా ఒక డ్రామా. ఉప రాష్ట్రపతి ఎన్నికల విషయంలో డ్రామా. నిన్న మొన్నటి వరకు ఇదే రేవంత్‌రెడ్డి ఏమన్నడు ? బీసీల విషయంలో మా పార్టీ చిత్తశుద్ధితో ఉన్నది. బలహీన వర్గాల విషయంలో ఢిల్లీ వరకు కొట్లాడుతాం.. అవసరమైతే అంతరిక్షం వరకైనా కొట్లాడుతం అన్నడు. మరి బీసీని అభ్యర్థిగా ఎందుకు పెట్టలేదు. అంత ప్రేమ ఉన్నప్పుడు బీసీ అభ్యర్థిని పెట్టలేదు. తెలంగాణ నుంచి బీసీ అభ్యర్థి దొరకలేదా? కంచ ఐలయ్యను పెట్టాల్సింది' అన్నారు.

బీసీలపై ప్రేమ నోట్లోనే ఉంటది..

'తెలంగాణ నుంచి బీసీ అభ్యర్థిని పెట్టి ఇదిగో మా చిత్తశుద్ధి అని చెప్పుకునేది ఉండే. బీసీలపై ప్రేమ మాత్రం నోట్లోనే ఉంటది. ఎన్నికల్లో నిలబెట్టే సరికి బీసీలు కనిపించరు మీకు. మీ మాటలు మేం నమ్మాలి.. మీ వెనుకలా నిలబడాలి. మీరేమైనా మెర్బాని చేస్తున్నారా మాకు. మాది స్వతంత్రమైనా పార్టీ. ఎన్‌డీఏ, ఇండియాలో లేము. మోదీ మా బాస్ కాదు.. రాహుల్ మా బాస్ కాదు. తెలంగాణ ప్రజలు మా బాస్‌లు. వారి ఆలోచన, అభిప్రాయానికి అనుగుణంగా మా నిర్ణయం ఉంటుంది. ఒకటిమాత్రం వాస్తవం. కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే. తెలంగాణను ఇద్దరూ ముంచినవారే. 11 ఏళ్లు బీజేపీ ఏం చేయలేదు. 20 నెలలుగా కాంగ్రెస్ ఏమీ చేయలేదు. ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదు. ఆ ఇద్దరు అభ్యర్థులను సీరియస్‌గా తీసుకోవాల్సిన ఆలోచన ఉంటుందని వ్యక్తిగతంగా నేను అనుకోను. కానీ, నా అభిప్రాయం పార్టీ అభిప్రాయం కాదు. పార్టీగా కూర్చొని ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇన్‌చార్జీలు, రాష్ట్ర కమిటీ.. అవసరమైతే కేసీఆర్‌తో అభిప్రాయాలు చెప్పి పార్టీగా ఒక నిర్ణయం తీసుకుంటాం. వ్యక్తిగతంగా మాత్రం కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. రెండు తెలంగాణకు పనికివచ్చే పార్టీలు కాదు. రెండు ఢిల్లీ పార్టీలే, వాటిని పట్టించుకోవాల్సిన, వాటి రాజకీయం కోసం ఆలోచించాల్సిన అవసరం లేదనేది వ్యక్తిగతంగా నా అభిప్రాయం' అన్నారు.

## ఉపరాష్ట్రపతి పదవికి సీపీ రాధాకృష్ణన్ నామినేషన్



ఢిల్లీ: ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టం చోటుచేసుకుంది. అధికార ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ కార్యక్రమం ఎన్డీఏ కూటమి ఐక్యతను, బలాన్ని ప్రదర్శించేలా సాగింది. రాధాకృష్ణన్ నామినేషన్ దాఖలు చేసే సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు, ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ వంటి అగ్రనేతలు ఆయన వెంట ఉన్నారు. కూటమిలోని కీలక నేతలంతా హాజరుకావడంతో ఈ కార్యక్రమానికి రాజకీయ ప్రాధాన్యత ఏర్పడింది. సెప్టెంబర్ 9వ తేదీన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛనప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యాబలం దృష్ట్యా ఆయన ఎన్నిక ఏకపక్షంగానే జరగనుందని అంచనా వేస్తున్నారు.

## మీ వద్ద కొత్త ఐడియా ఉంటే

# దాన్ని అభివృద్ధి చేసే వేదిక ఏపీ




చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత ఆలోచనలే కీలకమని అన్నారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామో, వినూత్న ఆలోచనలకు ఊతమివ్వడానికి కూడా అంతే ప్రాధాన్యత ఇస్తామని చంద్రబాబు తెలిపారు. "ఆలోచనలపై పెట్టే పెట్టుబడి, మౌలిక వసతులపై పెట్టే పెట్టుబడితో సమానం. అందుకే రాష్ట్రంలో ఆవిష్కరణలకు అనువైన ఒక బలమైన పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నాం. క్షేత్రస్థాయి నుంచి వచ్చే సరికొత్త ఐడియాలకు చేయూతనిచ్చి, వాటిని విజయవంతమైన వ్యాపారాలుగా మార్చేందుకు ఈ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఒక వేదికగా నిలుస్తుంది" అని ఆయన వివరించారు. ఈ హబ్ ద్వారా అద్భుతమైన ఆలోచనలకు అవసరమైన మార్గనిర్దేశం (మెంటరింగ్), నిధులు (ఫండింగ్), సరైన గుర్తింపు లభిస్తాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఒక కొత్త నినాదాన్ని తెరపైకి తెచ్చారు. "గతంలో 'ఇంటికి ఒక ఐటీ నిపుణుడు' అనే నినాదం ఇచ్చాను. ఇప్పుడు టెక్నాలజీ మారింది, ప్రపంచం మారింది. అందుకే నేడు 'ఇంటికి ఒక పారిశ్రామికవేత్త' అనే కొత్త పిలుపునిస్తున్నాను. ప్రతి కుటుంబం కలలు కనాలి, వాటిని నిర్మించుకోవాలి, రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో భాగస్వామ్యం కావాలి" అని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా కేవలం స్టార్టప్‌లను ప్రోత్సహించడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఒక పెద్ద ఉద్యమానికి పునాది వేస్తున్నామని అన్నారు. ఆవిష్కరణలతో పాటు సామాజిక బాధ్యతకు ప్రతీకగా నిలిచిన గొప్ప దార్శనికుడు రతన్ టాటా స్ఫూర్తితో ఈ హబ్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ చారిత్రక ఘట్టంలో పాలుపంచుకునేందుకు విచ్చేసిన టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌కు, ఇతర ప్రముఖులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని చంద్రబాబు పేర్కొన్నారు.

## 30 రోజులు కస్టడీలో ఉంటే

# ప్రధాని, సీఎం పదవులు కోల్పోయే కీలక బిల్లు..

మొదటి పేజి తరువాయి



కనీసం ఐదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు కస్టడీలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను చేర్చారు. వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు. దీనిని విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు, జమ్ము కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ (సవరణ) బిల్లులను అమిత్ షా సభ ముందు ఉంచారు. ఈ బిల్లులు కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లోని ప్రజా ప్రతినిధులకు వర్తించేలా కొత్త చట్టపరమైన నిబంధనలను ప్రతిపాదిస్తున్నాయి. ఈ బిల్లులను ప్రవేశపెట్టడాన్ని ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది అధికారాల విభజన సూత్రానికి విరుద్ధమని ఆయన అన్నారు. "ఈ బిల్లుతో కార్యనిర్వాహక సంస్థలే న్యాయమూర్తిగా, జ్యూరీగా, శిక్ష అమలు చేసే వారిగా తయారవుతాయి... వాటికి అపరిమిత అధికారాలు లభిస్తాయి. ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు ఈ నిబంధనలను దుర్వినియోగం చేయవచ్చు" అని ఒవైసీ తీవ్రంగా ఆరోపించారు. కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ కూడా ఈ బిల్లులు రాజ్యాంగ మౌలిక స్వరూపాన్నే దెబ్బతీసేలా ఉన్నాయని విమర్శించారు. "నిరపరాధి అని నిరూపించుకునే వరకు ఎవరైనా నిర్దోషే అనేది మన చట్టబద్ధమైన పాలనలోని ప్రాథమిక సూత్రం. కానీ ఈ బిల్లు ఆ సూత్రాన్నే మార్చేలా ఉంది. ఇది ఒక కార్యనిర్వాహక అధికారిని ప్రధానమంత్రి కంటే ఉన్నత స్థానంలో నిలబెడుతుంది" అని ఆయన లోక్‌సభలో అన్నారు. విపక్ష సభ్యులు నినాదాలతో వెల్‌లోకి దూసుకెళ్లడంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ బిల్లులను హడావుడిగా తీసుకువచ్చారని ఆరోపించారు. గుజరాత్ హోంమంత్రిగా ఉన్న సమయంలో అమిత్ షా అరెస్టయిన అంశాన్ని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ లేవనెత్తారు. అమిత్ షా స్పందిస్తూ, బిల్లులను హడావుడిగా తీసుకురాలేదని, సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపనున్నట్లు తెలిపారు. తాను గుజరాత్ హోంమంత్రిగా ఉన్నప్పుడు అరెస్టుకు ముందే నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేశానని అమిత్ షా గుర్తు చేశారు. కోర్టు తనను నిర్దోషిగా ప్రకటించాకే ప్రభుత్వంలో చేరానని తెలిపారు. విపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ స్పీకర్ సభను మధ్యాహ్నం 3 గంటల వరకు వాయిదా వేశారు.

## 'ప్రధానమంత్రి, సీఎంలు, మంత్రుల

# తొలగింపు బిల్లు' పై ప్రతిపక్షాల ఫైర్

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'ప్రధాని, సీఎంలు, మంత్రుల తొలగింపు బిల్లు'పై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. రాజకీయ ప్రత్యర్థుల నుంచి అధికారాన్ని లాక్కునేందుకు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కారు చేస్తున్న కుట్ర అని ఆరోపించాయి. దేశాన్ని పోలీస్ రాజ్యంగా మార్చేందుకు ప్రయత్నిస్తోందని, నియంతృత్వం వైపు నడిపిస్తోందంటూ బీజేపీపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ బిల్లు చట్టంగా మారితే ప్రతిపక్షాలకు చెందిన సీఎంలను పదవి నుంచి దింపేయడం కేంద్రానికి సులభమవుతుందని పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు. ఈ బిల్లుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఎక్స్ వేదికగా స్పందించారు. కేంద్రం తీసుకొచ్చిన బిల్లు రాజ్యాంగ విరుద్ధమని ఆమె ఆరోపించారు. రాజకీయ నేతల అవినీతిని అడ్డుకునేందుకే ఈ బిల్లు తెచ్చామంటూ బీజేపీ ప్రజల కళ్లకు గంతలు కడుతోందని విమర్శించారు. ప్రతిపాదిత బిల్లు చట్టంగా మారితే.. ఓ రాష్ట్ర ముఖ్యమంత్రిపై తప్పుడు కేసుతో 30 రోజులకు పైగా జైలులో పెట్టి బీజేపీ అధికారాన్ని లాక్కుంటుందని ప్రియాంక ఆరోపించారు. బిల్లు అప్రజాస్వామికమని, దురదృష్టకరమని ఆమె అన్నారు.

## 17వ రోజుకు చేరుకున్న సినీ కార్మికుల సమ్మె...

### సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

హైదరాబాద్: గత 17 రోజులుగా హైదరాబాద్‌లో కొనసాగుతున్న సినీ కార్మికుల సమ్మె వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం జోక్యం చేసుకుంది. సమ్మె కారణంగా తెలుగుతో పాటు ఇతర భాషల సినిమా షూటింగులు కూడా నిలిచిపోవడంతో ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ జోక్యంతో కీలక పరిణామాలు చోటుచేసుకోనున్నాయి. హైదరాబాద్‌ను దేశంలోనే ప్రధాన సినిమా హబ్‌గా మార్చాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఈ సమ్మె అడ్డంకిగా మారిందని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్ర సినిమా పాలసీపై కూడా ఇది తీవ్ర ప్రభావం చూపుతుందని ప్రభుత్వం ఆందోళన చెందుతోంది. ఈ నేపథ్యంలో, సమస్య పరిష్కారానికి అధికారులు ఇప్పటికే ఫిల్మ్ ఛాంబర్ ప్రతినిధులతో ఒక విడత చర్చలు జరిపారు. దీనికి కొనసాగింపుగా, ఈరోజు ఫెడరేషన్ నాయకులతో కూడా సమావేశం కానున్నారు. డీజీపీ సైతం ఫెడరేషన్ నేతలతో మాట్లాడనున్నట్లు తెలుస్తోంది.

## తెలంగాణలో ముగుస్తున్న వైన్ షాపుల లైసెన్సులు..

హైదరాబాద్: తెలంగాణలో మద్యం దుకాణాల లైసెన్సులకు సంబంధించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని వైన్ షాపులకు జనాభాను ప్రామాణికంగా తీసుకుని కొత్త లైసెన్స్ ఫీజులను ఖరారు చేసింది. ప్రస్తుత లైసెన్సుల గడువు ఈ ఏడాది నవంబర్ 30వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో, ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. దరఖాస్తుల ఫీజును రూ. 2 లక్షల నుంచి రూ. 3 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2025 డిసెంబర్ నుంచి 2027 నవంబర్ వరకు రెండేళ్ల కోసం లైసెన్సులు జారీ చేయనున్నట్లు పేర్కొంది. మద్యం దుకాణాల కేటాయింపులో రిజర్వేషన్లు కూడా కల్పించింది. గౌడ్ లకు 15 శాతం, ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,620 మద్యం దుకాణాలకు వర్తించే ఈ కొత్త విధానం ప్రకారం, జనాభాను బట్టి ఫీజులను పలు స్లాబులుగా విభజించారు.

అబ్కారీ శాఖ నిర్ణయించిన వివరాల ప్రకారం:

5 వేల లోపు జనాభా ఉన్న ప్రాంతాల్లో లైసెన్స్ ఫీజును రూ. 50 లక్షలుగా నిర్ణయించారు. 5 వేల నుంచి 50 వేల వరకు జనాభా ఉంటే రూ. 55 లక్షలు చెల్లించాలి. 50 వేల నుంచి లక్ష జనాభా ఉన్న చోట ఫీజు రూ. 60 లక్షలుగా ఉంది. లక్ష నుంచి 5 లక్షల జనాభా వరకు రూ. 65 లక్షలు ఖరారు చేశారు. 5 లక్షల నుంచి 20 లక్షల జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ. 85 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. 20 లక్షలకు పైగా జనాభా ఉన్న నగరాలు, పట్టణాల్లో అత్యధికంగా రూ. 1 కోటి 10 లక్షల లైసెన్స్ ఫీజును నిర్ణయించారు. ప్రస్తుత లైసెన్సుల గడువు ముగియనుండటంతో, రాబోయే విడతకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ కోసం అబ్కారీ శాఖ ఇప్పటినుంచే కసరత్తు ప్రారంభించింది.

## పిఠాపురం మహిళలకు

# పవన్ కల్యాణ్ శ్రావణ శుక్రవారం కానుక

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తన నియోజకవర్గ మహిళలకు శ్రావణమాస కానుకను ప్రకటించారు. శ్రావణమాసంలో చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని, 10 వేల మంది మహిళలకు చీరలతో పాటు పసుపు, కుంకుమలను అందించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 22వ తేదీన పిఠాపురంలోని ప్రసిద్ధ శ్రీ పాదగయ క్షేత్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అక్కడి ఉమా కుక్కుటేశ్వరస్వామి, పురుహూతిక అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు జరపనున్నారు. ఈ వ్రతాల్లో పాల్గొనే మహిళలకు ఈ కానుకలను అందజేయనున్నారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు, రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఐదు విడతలుగా వరలక్ష్మీ వ్రతాలను నిర్వహిస్తారు. ప్రతి విడతకూ అంబిక, భ్రమరాంబ, చాముండి, దుర్గ, ఈశ్వరి అని అమ్మవార్ల పేర్లతో నామకరణం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే మహిళల కోసం గురువారం నుంచే కూపన్ల పంపిణీ ప్రారంభం కానుంది. ప్రతి కూపన్‌పై నిర్దిష్ట సమయాన్ని ముద్రిస్తారు. మహిళలు తమకు కేటాయించిన సమయానికి ఆలయానికి చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు. మధ్యాహ్నం 1 గంట తర్వాత వచ్చే మహిళలకు కూడా కానుకలు అందజేస్తామని స్పష్టం చేశారు. ఈ బృహత్కార్యక్రమాన్ని దేవాలయ సిబ్బంది, పోలీసులు, జనసేన వాలంటీర్లు సమన్వయంతో పర్యవేక్షించనున్నారు.

## లోక్‌సభలో 'ఆన్‌లైన్ గేమింగ్' రగడ..

# ప్రతిపక్షాల ఆందోళనతో దద్దరిల్లిన సభ!

ఢిల్లీ: లోక్‌సభ బుధవారం తీవ్ర గందరగోళం మధ్య ప్రారంభమైంది. దేశంలో వేగంగా విస్తరిస్తున్న ఆన్‌లైన్ గేమింగ్ రంగాన్ని నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కీలక బిల్లుపై రగడ చెలరేగింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ 'ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్, నియంత్రణ బిల్లు 2025'ను సభలో ప్రవేశపెట్టగానే ప్రతిపక్ష సభ్యులు తీవ్ర నిరసనలకు దిగారు. వారి ఆందోళనలతో సభా కార్యకలాపాలు నిలిచిపోయాయి. దీంతో సభ ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది.

ప్రతిపక్షాల తీరుపై మంత్రి రిజిజు ఆగ్రహం

సభలో ప్రతిపక్షాల తీరుపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్లమెంటు సభ్యుల ప్రవర్తనను చూసి పాఠశాల పిల్లలు కూడా ప్రశ్నించే పరిస్థితి ఏర్పడిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. "అంతరిక్ష రంగంలో మనం సాధించిన విజయాలపై చర్చించేందుకు కూడా వారు అనుమతించడం లేదు. ప్రజలంతా గమనిస్తున్నారు" అంటూ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

బిల్లులోని ముఖ్యాంశాలు ఏమిటంటే..?

ఈ-స్పోర్ట్స్, ఎడ్యుకేషనల్ గేమ్స్, సోషల్ గేమింగ్‌తో సహా మొత్తం ఆన్‌లైన్ గేమింగ్ రంగాన్ని ఒకే గొడుగు కిందకు తెచ్చి నియంత్రించేందుకు ఈ బిల్లును రూపొందించారు. దీని కోసం జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేక అథారిటీని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ముఖ్యంగా రాష్ట్రాల సరిహద్దులు దాటి లేదా విదేశాల నుంచి నిర్వహించే డబ్బుతో కూడిన ఆన్‌లైన్ గేమ్‌లను పూర్తిగా నిషేధించాలని ఈ బిల్లు లక్ష్యంగా పెట్టుకుంది. ఆన్‌లైన్ గేమింగ్ వల్ల యువత వ్యసనాలకు బానిస కావడం, మోసాలు, వ్యక్తిగత డేటా ఉల్లంఘనలు వంటి సమస్యలను అరికట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆర్థిక వ్యవస్థ, జాతీయ సార్వభౌమత్వ పరిరక్షణ కూడా ఈ బిల్లు ఉద్దేశాలలో ఒకటి.

# హైదరాబాద్ అభివృద్ధిలో చంద్రబాబు, వైఎస్ పాత్ర ఉంది!



మూసీ నది ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం కొంతమందికి ఇష్టం లేదని ఆయన అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. మూసీ నది ప్రక్షాళనతో పాత నగరానికి పూర్వ వైభవం తీసుకువస్తామని హామీ ఇచ్చారు. మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటున్నారో అర్థం కావడం లేదని విమర్శించారు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తామని చెప్పారు. నగర అభివృద్ధికి అడ్డుపడేవారు ఎవరైనా మనకు శత్రువులేనని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలతో కూడిన ఉద్యోగ భద్రతను ఇచ్చామని తెలిపారు. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలని ఆయన ఆకాంక్షించారు.

దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ: రేవంత్ రెడ్డి

రాజీవ్ గాంధీ దేశ యువతకు స్ఫూర్తి అని కొనియాడారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ గాంధీ అమరుడు అయ్యారని రేవంత్ చెప్పుకొచ్చారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో పరిపాలన కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి. ఈ సందర్భంగా తెలంగాణ సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి రేవంత్, కాంగ్రెస్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ గాంధీ అమరుడయ్యారు. దేశానికి సాంకేతిక నైపుణ్యాన్ని కృషి చేసిన పునాదులు వేసిన నేత రాజీవ్ గాంధీ. యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం రాజీవ్ గాంధీ కల్పించారు. రాహుల్ గాంధీ దేశానికి ప్రధాని అవ్వగానే 21ఏళ్లకే ఎమ్మెల్యేగా పోటీ చేసే విధంగా అసెంబ్లీలో బిల్లు పెడతాం. దేశ కలలు సహకారం కావాలంటే రాహుల్ గాంధీ ప్రధాని అవ్వాల్సిందే. స్థానిక సంస్థల్లో చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన నేత రాజీవ్ గాంధీ. సిలికాన్ వ్యాలీని ఈరోజు మహిళలు నడుపుతున్నారు అంటే రాజీవ్ ఘనతే. నేటి యువతకు ఆయన స్ఫూర్తి ప్రదాత. రాజీవ్ స్ఫూర్తితో తెలంగాణలో పరిపాలన కొనసాగిస్తున్నాం. ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు మన ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. అలాగే, మూసీ ప్రక్షాళనను మన ప్రభుత్వం చేయబోతోంది అని చెప్పుకొచ్చారు.

# మంత్రి లోకేశ్ చొరవతో ఏపీకి కేంద్రం అధిక ప్రాధాన్యం



అమరరావతి: విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో దేశంలోనే ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను ఉత్తమంగా తీర్చిదిద్ది ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ గురించి అందరూ మాట్లాడుకునే విధంగా చేస్తామనే మంత్రి లోకేశ్ సంకల్పానికి కేంద్రం కూడా మద్దతుగా నిలుస్తోంది. సమగ్రశిక్ష ప్రాజక్టుకు గతంలో కంటే అదనంగా రూ.432.19 కోట్ల నిధులను కేంద్రం మంజూరు చేసింది. దేశానికే ఏపీ విద్యాశాఖ దిక్సూచిగా మారాలనే లక్ష్యంతో పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష వినూత్నమైన కార్యక్రమాలతో, విద్యలో నాణ్యతా ప్రమాణాలు పెంచే విధంగా అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఆంధ్రప్రదేశ్ సమగ్రశిక్షకు కేంద్రం నుంచి నిధులు మంజూరు అయ్యాయి. మంత్రి లోకేశ్ చొరవతో నిధుల కేటాయింపు విషయంలో రాష్ట్రానికి కేంద్రం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. మంత్రి లోకేశ్ కృషి కారణంగా సమగ్ర శిక్ష, పాఠశాల విద్యాశాఖకు వరుసగా కేంద్ర ప్రభుత్వం నుంచి అదనపు నిధులు మంజూరయ్యాయి.

ఐసీటీ ల్యాబ్ లు, స్మార్ట్ క్లాసెస్ కు రూ.167.46 కోట్ల అదనపు నిధులు మంజూరు

సెకండరీ, సీనియర్ సెకండరీ పాఠశాలల్లో విద్యార్థులను బలోపేతం చేయడానికి ఐసీటీ ల్యాబ్ లు, స్మార్ట్ తరగతులు, సైన్స్ ల్యాబ్స్ ఏర్పాటు చేసేందుకు కేంద్రం రూ.167.46 కోట్ల అదనపు నిధులను మంజూరు చేసింది. దీంతో పాటు డైట్ కళాశాలలను సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ గా మార్చడానికి గతంలో 50 శాతం మాత్రమే నిధులు రాగా, ఈ ఏడాది రూ. 45 కోట్లకు గానూ 96 శాతం అంటే రూ. 43.23 కోట్ల నిధులు మంజూరు చేసింది. దశల వారీగా ఇతర డైట్ కళాశాలలను సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ గా మార్చేందుకు తగిన నిధులు మంజూరు చేయనుంది.

ఆదివాసీ విద్యార్థులకు వసతి గృహాల కోసం రూ.11 కోట్లు మంజూరు

ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకంలో భాగంగా రాష్ట్రంలో ఉన్న ఆదివాసీ విద్యార్థుల కోసం 4 వసతి గృహాలను నిర్మించేందుకు కేంద్రం రూ.11 కోట్లు నిధులు మంజూరు చేసింది. ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం అనేది గిరిజన తెగల సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక కార్యక్రమం. 2024-25 నుంచి 2028-29 వరకు ఐదేళ్ల కాలానికి ఈ పథకం అమలు చేయనున్నారు. గిరిజన మెజారిటీ గ్రామాలన్నింటిలోనూ సంపూర్ణ అభివృద్ధిని సాధించడం, వారికి మెరుగైన మౌలిక వసతులు, విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలను కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యం.

జనజాతీయ ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకం కింద రూ.210.5 కోట్లు మంజూరు

ప్రధాన మంత్రి జనజాతీయ ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకం లో భాగంగా రెండు దశల్లో మొత్తం 79 హాస్టళ్లు నిర్మించేందుకు కేంద్రం రూ.210.5 కోట్ల నిధులు మంజూరు చేసింది. గత ఏడాది నాలుగు హాస్టళ్లు మాత్రమే మంజూరు కాగా.. ఈ ఏడాది అత్యధికంగా 79 హాస్టళ్లు ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపి ఈ మేరకు నిధులు కేటాయించింది.

మంత్రి లోకేశ్ చొరవతో పీఎంశ్రీ కింద అదనంగా 80 పాఠశాలలు ఎంపిక

ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథక కింద రాష్ట్రంలో ఈ ఏడాదికి మొత్తం 80 పాఠశాలలను కేంద్రం ఎంపిక చేసింది. వీటికి ఇంకా నిధులు కేటాయించాల్సి ఉంది. రాష్ట్రంలో మొదటి దశలో 662 పీఎంశ్రీ పాఠశాలలు, రెండో దశలో 193 కలిపి మొత్తం 855 పాఠశాలలను పీఎంశ్రీ కింద ఎంపిక చేయగా.. మంత్రి నారా లోకేశ్ చొరవతో ఈ విద్యా సంవత్సరం అదనంగా మరో 80 పీఎంశ్రీ పాఠశాలలను రాష్ట్రానికి కేంద్రం మంజూరు చేసింది. దేశవ్యాప్తంగా 14,500 పీఎంశ్రీ పాఠశాలలు ఉండగా.. అత్యధికంగా ఏపీకే 935 పీఎంశ్రీ పాఠశాలలను కేటాయించడం జరిగింది. మొత్తం మీద మంత్రి లోకేశ్ కృషి కారణంగా సమగ్రశిక్ష కింద రాష్ట్రానికి అదనంగా రూ.432.19 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

## యూఎస్ మార్కెట్‌లో కష్టాలా? రండి..

# మేం ఉన్నాం: భారత్‌కు రష్యా భరోసా




ఢిల్లీ: భారత ఎగుమతులపై అమెరికా ఆంక్షల ఒత్తిడి పెంచుతున్న వేళ, రష్యా కీలక ప్రకటన చేసింది. ఒకవేళ అమెరికా మార్కెట్‌లో భారత వస్తువులకు ఇబ్బందులు ఎదురైతే, తమ దేశ మార్కెట్ తలుపులు తెరిచే ఉంటాయని స్పష్టం చేసింది. భారత ఉత్పత్తులకు తాము స్వాగతం పలుకుతామని బంపర్ ఆఫర్ ఇచ్చింది. రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై అమెరికా అనుసరిస్తున్న వైఖరి ఏకపక్షమని, అన్యాయమని తీవ్రంగా విమర్శించింది. బుధవారం ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో రష్యా డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ రోమన్ బాబుష్కిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. "భారతీయ వస్తువులు అమెరికా మార్కెట్లోకి ప్రవేశించడానికి ఇబ్బందులు పడుతుంటే, రష్యా మార్కెట్ వాటిని స్వాగతించడానికి సిద్ధంగా ఉంది. ఆంక్షలు విధించే వారికే అవి నష్టం కలిగిస్తాయి. ఇది భారత్‌కు సవాలుతో కూడిన పరిస్థితి అయినప్పటికీ, మా సంబంధాలపై మాకు పూర్తి నమ్మకం ఉంది" అని ఆయన తెలిపారు. బాహ్య ఒత్తిళ్లు ఉన్నప్పటికీ భారత్-రష్యా ఇంధన సహకారం కొనసాగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యాపై ఒత్తిడి పెంచేందుకు, ఆ దేశం నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై ఆగస్టు 27 నుంచి 25 శాతం అదనపు సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే ప్రకటించారు. ఈ నేపథ్యంలో రష్యా అధికారి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. భారత్‌కు రష్యానే అతిపెద్ద ముడి చమురు సరఫరాదారు అని, భారత్ ఇంధన అవసరాలు ఏటా పెరుగుతున్నాయని బాబుష్కిన్ గుర్తుచేశారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లోనూ భారత్, రష్యా బంధం వ్యూహాత్మకంగా కొనసాగుతోందని ఆయన అన్నారు. "పశ్చిమ దేశాలు మిమ్మల్ని విమర్శిస్తున్నాయంటే, మీరు సరైన మార్గంలోనే వెళుతున్నారని అర్థం. వారు తమ సొంత ప్రయోజనాల కోసమే చూసుకునే నయా వలసవాద శక్తుల్లా ప్రవర్తిస్తారు. స్నేహితులు ఇలా ప్రవర్తించరు" అంటూ అమెరికా తీరుపై ఆయన పరోక్షంగా చురకలు అంటించారు. ఇటీవలే రష్యా అధ్యక్షుడు పుతిన్, ప్రధాని మోదీకి ఫోన్ చేసి ఉక్రెయిన్ పరిణామాలను వివరించారని, దీన్ని బట్టే రష్యాకు భారత్ ఎంత ముఖ్యమో అర్థమవుతుందని చెప్పారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ప్రస్తుతం రష్యా పర్యటనలో ఉన్న సమయంలో ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం.

# ప్రభుత్వం కూలీల అడ్డాను ఏర్పాటు చేయాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య.**

**అడ్డ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి.**



ఇబ్రహీంపట్నం(నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 20: బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు,యాచారం మండల కేంద్రంలో కూలీల అడ్డాను పర్శిలించి, సమస్యలు తెలుసుకోవడం జరిగింది,అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య మాట్లాడుతూ,కూలీల అడ్డాలో కనీస సౌకర్యాలు,మరుగు దొడ్లు,ఏర్పాటు లేక పోవడంతో మహిళా కూలీలు, త్రివమైన ఇబ్బంది పడుతున్నారు. అనేక ఇతర రాష్ట్రాల నుండి బ్రతుకు దెరువు కోసం,పొట్ట చేత పట్టుకొని వలసలు వచ్చిన కూలీలు గాని, ఇతర ప్రాంతాలు గ్రామాల నుండి అడ్డాల మీదికి వచ్చి,పనులకు పోతున్నారు. ఆయా ప్రాంతాలల్లో అత్యాలు అత్యాచారాలు, జరుగుతున్న పరిస్థితి వుంది. యాచారం మండల కేంద్రంలో వున్నా అడ్డా మీదికి వచ్చేవారు కూలీలు చతిష్ గడ్ వారు,60 మంది వరకు వుంటారు.లోకల్ వారు10 మంది మొత్తం 70 మంది పనిచేస్తున్నారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చి పని చేస్తున్నకూలీలకు శ్రమ దోపిడీ లేకుండా సమన కూలీ ఇవ్వాలి. కూలీలందరు లేబర్ కార్డులు కూడా తీసుకొవాలని ఈ సందర్భంగా కోరుతున్నాము.

## కందుకూరు మండల కేంద్రంలో...
# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

మండల్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు చౌడపు వెంకటేష్ గౌడ్




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 20:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సౌదపు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా గణ నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మండల్ కో-ఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్, మాజీ ఉపసర్పంచ్ గుండ్ర సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, మోటై రమేష్, బుక్క పాండురంగారెడ్డి, ఎడ్ల కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, గాదె కుమార్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఫయాజ్, నిరంజన్, నవీన్ కుమార్, చందం శ్రీకాంత్, సంతోష్, వెంకటరమణ, మహేందర్, రాజశేఖర్ రెడ్డి, వరికుప్పల శివ, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణేషులను వాడదాం
# పర్యావరణాన్ని కాపాడుదాం కేఎల్ఆర్

ప్రకృతి ప్రసాధించిన రంగులతో చెరువులకు పునర్జీవం పోదాం

మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి -



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 20:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో కేఎల్ఆర్ మాట్లాడుతూ.... హిందూ బంధువులందరూ ప్రతిష్టాత్మకంగా జరుపుకునే నవరాత్రి ఉత్సవాల్లో మట్టి గణపతులను ప్రతిష్టించాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు.చెరువులను, ప్రకృతిని పరిరక్షించుకోవాలంటే రంగు రంగుల విఘ్నేశ్వరులకు స్వస్తి చెప్పి... మట్టి వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయాలని లక్ష్మారెడ్డి సూచించారు.ప్రకృతిని నువ్వు కాపాడితే - అది నిన్ను విలయం నుంచి కాపాడుతుందని కేఎల్ఆర్ చెప్పారు.లీడ్ ఇండియా ప్రోగ్రాం ద్వారా ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తిని, నైపుణ్య శిక్షణను రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల విద్యార్థులకు అందిస్తూనే... ప్రకృతి వనరులను ఎలా కాపాడుకోవాలని మా టీమ్ తెలియజేస్తుందని కిచ్చెన్నగారు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలందరూ, భక్తులు, యువకులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వర్షాలకు విద్యుత్ తీగలు, గుంతలను... స్వామి ఊరేగింపులో పసిగట్టి ప్రాణాలు కాపాడుకోవాలని కేఎల్ఆర్ విజ్ఞప్తి చేశారు.

## రాజీవ్ గాంధీ ఖేల్ ఉత్సవ త్రీ కే రన్ లో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి

కొత్తపేట అచా చౌరస్తా నుండి ఎల్బీనగర్ ఇండోర్ స్టేడియం వరకు త్రీ కె 3కిలోమీటర్లు రన్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 20:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ యువత డ్రగ్స్ కి మద్యపానానికి అలవాటు కాకూడదని స్కూలు అయిపోయిన వెంటనే గ్రౌండ్లకు పరుగులు తీయాలని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ముందు సాగాలని కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో మద్యపానాన్ని మానండి క్రీడలకు ప్రోత్సాహంగా రాజీవ్ గాంధీ ఖేల్ ఉత్సవ 3 కే రన్ మాజీ ప్రధాని రాహుల్ గాంధీ జయంతి సందర్భంగా త్రీ కే రన్ పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి , ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధు యాష్కీ గౌడ్ తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ చైర్మన్-రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ శివసేనా రెడ్డి ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి కొత్తపేట్ ఓమ్ని హాస్పిటల్ నుండి ఇండోర్ స్టేడియం వరకు రన్ వే కార్యక్రమంలో పాల్గొన్నారు .... ఈ కార్యక్రమంలో క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య నేతలు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దేవాలయ కమిటీల డైరెక్టర్లు, మహిళా, సేవాదళ్ , యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు...



# ఇందిరమ్మ ఇంటికి ముగ్గు

గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షురాలు కేక్కర్ల స్వరూప-వెంకటేష్



మంథని /రామగిరి, ఆగష్టు-20 (నేటిశుభోదయ): మంథని నియోజకవర్గం లోని రామగిరి మండలం రత్నపూర్ గ్రామంకు చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కేక్కర్ల స్వరూప - వెంకటేష్ దంపతుల ఇంటికి ఇందిరమ్మ ఇల్లు ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శైలజరాణి , రత్నాపూర్ సెక్రెటరీ సంతోష్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ మహిళలు, గ్రామ ప్రజలు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

## మాజీ ప్రధాని ఘనంగా 81 వ జయంతి వేడుకలు
## కేక్ కట్ చేసి, సంబరాలను జరుపుకున్నారు
## చేవెళ్ల ఎమ్మెల్యే “కాలే యాదయ్య




చేవేళ్ల నేటి శుభోదయ ప్రతి నిధి ఆగస్టు 20: మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం చెవిలో ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు బుధవారం నాడు మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ క్రాస్ రోడ్లో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ. స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన కుటుంబం మొత్తం దేశానికి, దేశ ప్రజల సేవలకే అంకితమైందన్నారు. ప్రధానిగా రాజీవ్గాంధీ అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి చేశారన్నారు. రాజీవ్ గాంధీ




1944 ఆగష్టు 20 -1991 మే 21, ఇందిరా గాంధీ, ఫిరోజ్ ఖాన్ దంపతుల పెద్ద కుమారుడు. భారతదేశ 6వ ప్రధానమంత్రిగా (గాంధీ - నెహ్రూ కుటుంబం నుండి మూడవ వాడు). 1984, అక్టోబరు 31 న తల్లి మరణంతో ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ 1989, డిసెంబరు 2 న సాధారణ ఎన్నికలలో పరాజయం పొంది, రాజీనామా చేసే వరకు ప్రధానమంత్రిగా పనిచేశాడు. 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ, భారత ప్రధానమంత్రి పదవి నిర్వహించినవారిలో అతి పిన్న వయస్కుడు. శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు (ఎల్.టి.టి.ఈ) చేసిన మానవ బాంబు దాడిలో మరణించాడు. ఇతని వర్ధంతి రోజైన మే 21నాడు జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహిస్తారు. అన్ని గుర్తు చేశారు వారి ఆశాల కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమంలో టీపీపీసీ కార్యదర్శి షాబాద్ దర్శన్, మాజీ జడ్పీటీసీ కాలే శ్రీకాంత్, హిమత్ నగర్ కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు పల్లగొల్ల అశోక్ యాదవ్ మొయినాబాద్, పి ఏ సి ఎస్ మండడి చెంద్ర రెడ్డి నారాయణ పూరం మహేందర్ ముదిరాజ్, రవీందర్ రెడ్డి,సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ జంగయ్య, బాకారం జాగీర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, సురంగల్ కాంగ్రెస్ పార్టీ సినియర్ గడ్డం వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పి ఏ సి ఎస్ చేర్మెన్ గోనే ప్రతాప్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ పట్నం రాం రెడ్డి, పెద్ద మంగళవారం గ్రామ మాజీ సర్పంచ్ చేగురి రామ కృష్ణ గౌడ్,కిసాన్ సేల్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రమేష్ ముదిరాజ్, బాబన్న,మొయినాబాద్ మాజీ ఉప సర్పంచ్ చిరాగ్ రాజేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మద్దపురం విజవ్ రాజ్, పెద్ద మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మండడి రాఘవ్ రెడ్డి చిన్న మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయులు గౌడ్, సురంగల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొత్తపల్లి విక్రమ్ రెడ్డి, కమ్మరి యాదగిరి చారి,తలారి నరేష్,ప్రజాప్రతినిధులు మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి కి గ్రామ సింహాలే రక్షణ....

**వీధి కుక్కలా స్వైర విహారం**

**ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లు కంటే కుక్కల సైన్యం ఎక్కువ**

**నిద్ర మత్తులో పరిపాలన విభాగం**



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: సాధారణంగా నగరంలో ఎక్కడైనా వీధి కుక్కలు కరిస్తే గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చికిత్స చేయించుకుంటారు. కానీ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోనే 50 నుండి 60 కుక్కలు స్వైర విహారం చేస్తుంటాయి. కనీసం వాటిని అదుపు చేసే పరిస్థితి ఉండదు. ప్రధానంగా అత్యవసర విభాగం వద్దా మరియు ఓపి వద్దా విచ్చలవిడిగా తిరుగుతుంటాయి. వైద్య సేవల కోసం వచ్చిన రోగులు వీధి కుక్కల ప్రభావంతో మరింత ఆందోళన కు గురి అవుతున్నారు. ఆసుపత్రిలో రోగులు పొరపాటున వీధి కుక్కల బారిన పడితే పరిస్థితి ఎంత గందరగోళంగా ఉంటుందో ఊహించుకోవచ్చు.

### వార్డ్ లలో అదే పరిస్థితి:



వీధి కుక్కలు ఆసుపత్రి ప్రాంగణంలో తిరగడమే ఆందోళన కరం అయితే ఆసుపత్రిలో రోగులు చికిత్స తీసుకునే వార్డుల్లో కూడా వీధి కుక్కలు తిరుగుతున్నాయి అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా ఆసుపత్రి పరిపాలన విభాగం ఇటువంటి సమస్యల మీద దృష్టి సారించి రోగులను కాపాడవలసిన అవసరం ఉంది..

## కేశంపేట మండలంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

**జూలపల్లి అనసూయమ్మ ముదిరాజ్, మండల మహిళా అధ్యక్షురాలు గుండె రాణి,**




కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): మండలంలో భారత మాజీ ప్రధాని, ప్రజాహితానికి అంకితభావంతో పనిచేసిన దూరదృష్టి నాయకుడు రాజీవ్ గాంధీ గారి జయంతి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మండల కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు శ్రీమతి జూలపల్లి అనసూయమ్మ ముదిరాజ్, మండల మహిళా అధ్యక్షురాలు గుండె రాణి, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీధర్ రెడ్డి కర్ణాకర్ విజయ్ రెడ్డి వై.గిరి యాదవ్ శ్రీకాంత్ రెడ్డి పర్వతాలు గోపని భీమయ్య పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ - “రాజీవ్ గాంధీ భారత రాజకీయాల్లో ఆధునికతకు బాటలు వేసిన దూరదృష్టి నాయకుడు. సమాచార సాంకేతిక రంగాన్ని దేశంలోకి తీసుకువచ్చి యువతకు కొత్త అవకాశాలు కల్పించారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామీణ ప్రజలకు అధికారాలను అందజేశారు. యువజన శక్తి, మహిళా శక్తి అభివృద్ధి పట్ల రాజీవ్ గాంధీ చూపిన కృషి మరువలేనిది” అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొని రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకున్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేటు అందుకున్న

**కావటి సతీష్ యాదవ్**




మంథని రూరల్, ఆగస్టు -20 (నేటిశుభోదయ): మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన కీర్తిశేషులు కావటి మల్లయ్య-రాజమ్మ దంపతుల కుమారుడు కావటి సతీష్ ఉస్మానియా విశ్వ విద్యాలయం ఠాగూర్ ఆడిటోరియం హైదరాబాద్ లో మంగళ వారం జరిగిన 84 కాన్వి కేషన్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఉస్మానియ విశ్వవిద్యాలయ చాన్సిలర్ జిష్టు దేవ్ వర్మా, ఇస్రో చైర్మన్ డా.వి. నారాయనన్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియ విశ్వవిద్యాలయ వి.సి ఆచార్య కుమార్, వివిధ విభాగాల డీన్ లు, ప్రొఫెసర్లు, విద్యారులు పాల్గొన్నారు. డాక్టరేట్ అందుకున్న సతీష్ యాదవ్ ను పలువురు అభినందించారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమం

**భారత రాజకీయాల్లో రాజీవ్ గాంధీ కృషి మరువలేనిది**

**ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ**



ముత్తారం:నేటి శుభోదయ-20: ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి కార్యక్రమం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దూరదృష్టి గల నాయకుడని,భారత రాజకీయాల్లో వారి కృషి మరువలేనిదని, సమాచార సాంకేతిక రంగాన్ని భారత్ లో అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంథని మండలం లో రెండు చెక్ పోస్టులు

**90.31 టన్నుల యూరియా అందుబాటులో ఉంది - ఏడిఏ అంజని మిశ్రా**




మంథని రూరల్ , ఆగష్టు-20 (నేటి శుభోదయ): మంథని మండల కేంద్రంలో సొసైటీ, ప్రైవేట్ దుకాణాలలో కలుపుకొని యూరియా నిల్వలు రైతులకు సరిపడా అందుబాటులో ఉన్నాయని ఏడిఏ అంజని మిశ్రా బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....మండలంలో ప్రస్తుత యూరియా నిల్వలు 90.31 టన్నులు ఉన్నాయన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంథని మండలంలో రెండు చెక్ పోస్ట్ లు ఒకటి అడవి సోమనపల్లి , మరొకటి సుందిళ్ల పార్వతి బారేజ్ వద్ద ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుత వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు యూరియా వాడాలని,రైతులు సరిపోయేంత యూరియా తీసుకోవాలి అని అధికంగా నిల్వలు చేసుకోకూడదని సూచించారు.

## మంథనిలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



మంథని, ఆగష్టు-20 (నేటిశుభోదయ): మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని బుధవారం రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, అజీమ్ ఖాన్,ఎరుకల ప్రవీణ్,బూడిద శంకర్, గోటికార్ కిషన్ జీ మాట్లాడుతూ....రాజీవ్ గాంధీ చిన్న వయసులో ప్రధానమంత్రి పదవి చేపట్టి భారతదేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగంలో అగ్రస్థానంలో నిలపడం జరిగిందని,ఫోన్లు, టీవీలు,ఎలక్ట్రానిక్ వస్తువులు వాడుతున్నామంటే ఆయన చేసిన సంస్కరణల వల్లే అని,యుద్ధ విమానాలు రాకెట్లు అనేక ప్రయోగాలు చేస్తున్నామంటే రాజీవ్ గాంధీ ముందు చూపు వలనే అని ఈ సందర్భంగా తెలిపారు.గ్రామాల అభివృద్ధి ద్వారానే దేశం అభివృద్ధి చెందుతుందని నమ్మి 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడం జరిగింది. స్థానిక సంస్థ ఎన్నికల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు. ఆ మహనీయుని స్ఫూర్తితో శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో యువతీ యువకులను విద్యారంగంలో ఉపాధి కల్పనలో రాజకీయాల్లో వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధనలో శ్రీధర్ బాబు, శీను బాబు ల నాయకత్వంలో ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులమంతా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మీసేవలు అద్భుతం!...

### కూటమి నాయకులు! జడ్పీ టి.సి,వాళ్ళ రంగారెడ్డి...



వి.ఆర్.పురం, ఆగస్టు 20(నేటి శుభోదయ ప్రతినిధి) : భారీ వర్షాలు కురుస్తున్నాయి, అన్నవరం వాగుపై తాత్కాలిక చప్టా కొట్టుకుపోవడం పోలీసు శాఖ ఎస్సై సంతోష్ కుమార్, రెవెన్యూ తహసిల్దార్, సహకారం మరువలేనిదని,మీ సేవలు అద్భుతంగా ఉన్నాయని తెలుగుదేశంపార్టీ నాయకులు, జెడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి , కొనియాడారు. ఈ సందర్భంగా బుధవారం,వి.ఆర్ పురం తహసిల్దార్ సరస్వతి,తో మాట్లాడుతూ వి.ఆర్.పురం, నుండి చింతూరు వెళ్లే ప్రయాణికులు,రోగులను,గర్భిణీ స్త్రీ లను,సుమారుగా 40 గ్రామాల ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారని,మీ సేవలు అద్భుతంగా ఉన్నాయని అన్నారు. వరినాట్లు వేసే సమయం కావటంతో రైతులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఎస్సై సంతోష్ కుమార్, తహసిల్దార్ సరస్వతి, రక్షణ చర్యలు తీసుకుని రైతుకూలీలను, ప్రయాణికులను సురక్షితంగా పంపించి సహకరిస్తున్నారని చెప్పారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. తహసిల్దార్ సరస్వతి,ని కలిసిన వారిలో కూటమి నాయకులు,తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు, ముత్యాల సిద్ధార్ధ (సిద్దు) తెలుగు దేశం మాజీ అధ్యక్షులు జంగాల మల్లీకార్జునరావు, జనసేనపార్టీ అధ్యక్షరాలు వీర మహిళ బాగుల ప్రమీల రాణి, కార్యదర్శి బాగుల అంజన్ రావు, బి.జె.పి.పార్టీ నాయకులు ముత్యాల రాంబాబు,కడుపు వెంకట రమణ,కడుపు రాజు, తదితరులు హాజరయ్యారు.



# శ్రీ చైతన్య లో టాస్క్ ఆధ్వర్యంలో జాబ్ రెడీనెస్ ప్రోగ్రాం

ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కలశాల లో ప్రముఖ సాఫ్ట్వేర్ సంస్థ అయిన ఐ బి మ్ ఆధ్వర్యంలో జాబ్ రెడీనెస్ అనే అంశం పై ఈ కార్యక్రమం కి రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన ఐ బి మ్ స్కిల్స్ బిల్డ్ హెడ్ తమన్నా శ్వేత విటల్



మాట్లాడుతూ క్యాంపస్ టు కార్పొరేట్ కనెక్ట్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పరిశ్రమకు సంబంధించిన టెక్నాలజీ సంబంధిత సమాచారం, కోర్సువేర్ను యాక్సెస్ చేయడానికి వీలుగా ఈ ప్రోగ్రాం నిర్వహిస్తుంది అని అన్నారు. ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులను పరిశ్రమ-విద్యా సంబంధాలను మరింతగా పెంచుకోవడం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా టెక్నికల్, సాఫ్ట్ స్కిల్ వంటి అంశాలపై అవగాహన పెంచుకోవచ్చని , పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులతో ప్రాజెక్ట్ వర్క్ చేయించడం వంటి అంశాల పై అవగహన కల్పిస్తామని అన్నారు. కళాశాల చైర్మన్



మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ "విద్యారంగంలో న్యూ ఎడ్యుకేషన్ పాలసీ ద్వారా సమూలమైన మార్పులు వస్తున్నాయి అని, విద్యార్థులను ప్రపంచతో పోటీ పడే విధంగా వారిని తయారు చేయడం, మార్పులకి అనుగుణంగా టెక్నికల్ విద్య తోపాటు పరిశ్రమలకు కావలసిన స్కిల్స్ నేర్పించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. కళాశాల డైరెక్టర్ శ్రీ విద్య మాట్లాడుతూ విద్యార్థులు పట్టభద్రులైన తర్వాత పరిశ్రమల అవసరాలకు సిద్ధంగా ఉండేలా చేయడానికి, క్యాంపస్ ప్లేసెమెంట్ ఎంపికలకు తగినట్టు గా వారికీ కావాల్సిన టెక్నికల్ నాలెడ్జి అందించడానికి విద్యార్థుల కి ఈ ప్రోగ్రాం ఎంతో తోడ్పాటు అందిస్తుంది అని, అందరూ వినియోగించుకోవాలని అని అన్నారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గితిక మాట్లాడుతూ టాస్క్ ఐ బి మ్ వంటి సంస్థలు జాబ్ రెడీనెస్ వంటి కార్యక్రమం నిర్వహించి తమ వంతు బాధ్యత నిర్వహిస్తుంది అని, దానిని ఆచరించి విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఎప్పటికప్పుడు కొత్త అంశాలపై అవగాహన ఉండాలని దాని ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందడం సులభతరం అవుతుందని దానిలో భాగంగా ఈరోజు జాబ్ రెడీనెస్ ప్రోగ్రాం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో



అకాడమిక్ డీన్ డాక్టర్ వి సుదర్శన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, పాలిటెక్నిక్ ఇన్చార్జి సిహెచ్ కృష్ణ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చిరంజీవి, డాక్టర్ ప్రణతి, శ్రీ కుమార్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులతో జర భద్రం

### ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి కళావతి బాయి



ఖమ్మం, నేటి శుభోదయ ::: వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి కళావతి బాయి పేర్కొన్నారు. బుధవారం ఆమె " నేటి శుభోదయ " తో పలు విషయాలను పంచుకున్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధులు సోకకుండా పాటించాల్సిన నియమాలు గురించి ఆమె వివరించారు. వర్షాకాలంలో గాలిలో అధిక తేమ వలన హానికరమైన బ్యాక్టీరియా, వైరస్ వృద్ధి చెందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అవి రోగ నిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం చూపడం వలన వివిధ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. సీజనల్ గా మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, విషజ్వరాలు, చికెన్ గునియా, డయేరియా లతోపాటు దగ్గు, జలుబు, జ్వరం వంటి సాధారణ సమస్యలు కూడా వస్తాయన్నారు. మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు గురికాకుండా ఇంటి పరిచరాల్లో దోమలు వృద్ధి చెందకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాకాలంలో నీరు కలుషితమై డయేరియా కు గురయ్యే ప్రమాదం ఉంటుందని, కాచి చల్లార్చిన నీరును తాగాలన్నారు. ఆస్తమా, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు ఉన్నవారు జాగ్రత్తలు పాటించాలన్నారు. వృద్ధులు వర్షం పడినప్పుడు రోడ్లపై నడిచే సమయంలో జారిపడి తలకు, ఎముకలకు దెబ్బలు తలిగే ప్రమాదం ఉందన్నారు. పిల్లలు వర్షంలో తడవడం వల్ల దగ్గు, జలుబు, జ్వరంకు గురి అవుతారని తల్లిదండ్రులు పిల్లలను వర్షంలోకి వెళ్లకుండా ఓ కంట కనిపెట్టి ఉండాలన్నారు. వర్షాకాలంలో జీర్ణ వ్యవస్థ నెమ్మదిస్తుందని తేలికగా జీర్ణమయ్యే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు వంటి పదార్థాలను తీసుకోవాలన్నారు. నిల్వ ఉన్న ఆహారం తీసుకోకుండా వేడిగా ఉన్న ఆహారం ను తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల లక్షణాలు కనబడితే సమీపంలోని యూపీహెచ్సీలలో ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బి కళావతి బాయి విజ్ఞప్తి చేశారు.

# తిరుమలాయపాలెం మండల సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



ఖమ్మం, తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండలానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఊరట కల్పిస్తూ సీఎంఆర్ఎఫ్ నిధులను ప్రభుత్వం అందజేసింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో 54 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీను, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడా మంగీలాల్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, వున్నం రాజశేఖర్, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు భరోసా కల్పించేలా పలు సంక్షేమ చర్యలు చేపట్టిందని, ముఖ్యంగా వైద్య ఖర్చులు భరించలేని పేదల కోసం సీఎంఆర్ఎఫ్ నిధులను వేగంగా అందజేస్తోందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పేదలకు అండగా నిలబడటం ఒక్కో కుటుంబానికి నమ్మకం కల్పించడం తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ సహాయం పొందిన లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు కష్టకాలంలో అండగా నిలిచిందని కృతజ్ఞతలు తెలిపారు.

# నోడల్ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవం



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: గుంటూరు జిల్లా టిడిపి నాయకులు శ్రీ తాళ్ళ వెంకటేష్ యాదవ్ "కేర్ డెంటల్ – నర్సింగ్ " మరియు "విజేత పబ్లిక్ స్కూల్ " వారి ఆధ్వర్యంలో గుంటూరు ఏ టి అగ్రహారం 2/2 నందు నోడల్ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవానికి అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తెనపల్లి ఎమ్మెల్యే , మాజీ మంత్రి కన్నా లక్ష్మీ నారాయణ పాల్గొని ప్రారంభోత్సవం చేసినారు. తాళ్ళ వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ మధ్య తరగతి ప్రజలకు మరియు విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా చూడాలి అని ఇంకా అనేక హెల్త్ సెంటర్లు నగరంలో ప్రారంభించాలి డాక్టర్ రితుశ్రీ కోరుతూ యాజమాన్యానికి అభినందనలు తెలియ చేసినారు. టీం తాళ్ల వెంకటేష్ యాదవ్ గుంటూరు జిల్లా టిడిపి నాయకులు

## ప్రేరణ క్రియేషన్ ఆర్ట్ అకాడమీ స్టూడియోలో అగ్ని ప్రమాదం




రాజేంద్రనగర్,ఆగస్టు20(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ హైదర్ గూడలోని ఓ అపార్ట్మెంట్ ప్లాట్ లో ప్రేరణ క్రియేషన్ ఆర్ట్ అకాడమీ స్టూడియోలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పూజ గదిలో దీపం పెట్టడంతో ఒకసారిగా అక్కడే పక్కనే ఉన్న ఓ పేపర్ కి నిప్పు అంటుకొని ఒక్కసారిగా మంటలు చిలరేగాయి.భారీగా మంటలు ఎగిసిపడేసరికి అక్కడే ఉన్న స్థానికులు చూసి వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు.ఆ తలుపులని బద్దలు కొట్టిలోపలికి వెళ్లి మంటలోని అదుపులోకి తీసుకొచ్చిన అగ్నిమాక సిబ్బంది.వెంటనే పోలీసులు సమాచారం అందుకోగానే ఘటన స్థలానికి చేరుకొని ఫైర్ సిబ్బంది వెంటనే మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చిందన్నారు.ఘటన ఎలా జరిగిందని స్థానికులతో పాటు యాజమాన్యని అడిగి పోలీసులు సమాచారం తెలుసుకుంటున్నరు.






# ప్రణాళికాబద్ధంగా పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### భూముల సర్వే పూర్తి చేసి భూ సేకరణ నోటిఫికేషన్ జారీ

### నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణపై సమీక్షించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: నీటిపారుదల ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి నీటి పారుదల ప్రాజెక్టుల భూ సేకరణపై సంబంధిత అధికారులతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకంలో వివిధ ప్యాకేజీలలో మొత్తం 3778 ఎకరాల భూమి సేకరించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 1964 ఎకరాల భూ సేకరణ పూర్తి చేశామని, మరో 1814 ఎకరాల భూ సేకరణ పెండింగ్ ఉందని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో ప్యాకేజి 14, 15 లోని పెండింగ్ భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేయాలని, ప్యాకేజీ 13 సంబంధించి 167 ఎకరాల భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేశామని, సంబంధిత రైతులతో చర్చలు జరిపి సజావుగా జరిగేలా చూడాలని అన్నారు. ప్యాకేజీ 6 లో 667 ఎకరాల భూమి, ప్యాకేజీ 2 లోని 510 ఎకరాల భూమి ఎంజాయ్ మెంట్ సర్వే, మార్కింగ్ సమాంతరంగా జరగాలని, వీటిని నిర్దిష్ట గడువు లోగా పూర్తి చేసి నోటిఫికేషన్ జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. భూ సేకరణ ప్రక్రియ సకాలంలో పూర్తి చేసేందుకు టైం లైన్ పెట్టుకొని పని చేయాలని అన్నారు. ప్రణాళిక ప్రకారం భూ సేకరణ పూర్తి చేయాలని, ఎంజాయ్ మెంట్ సర్వే, పబ్లిక్ నోటిఫికేషన్ జారీ, అవార్డు జారీ, భూముల బదలాయింపుకు నిర్దిష్ట గడువు పెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. రాజేశ్వరి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ల్యాండ్ అక్విజిషన్ కలెక్టరేట్ సూపరింటెండెంట్ షాజియా సుల్తానా, ఇరిగేషన్ అధికారులు, ఈఈ బి.అర్జున్ డిప్యూటీ ఈఈ కోటేశ్వర్ రావు, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పార్లమెంట్ లో ఘన నివాళులర్పించిన

### ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 81వ జయంతిని పురస్కరించుకుని బుధవారం పార్లమెంట్ లోని సెంట్రల్ హాల్ లో రాజీవ్ చిత్రపటం వద్ద ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఘన నివాళులర్పించారు. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కడియం కావ్య తదితరులతో కలిసి ప్రసంగించారు. భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి అని, నవ భారత నిర్మాత అని పేర్కొంటూ నేటి యువత ఆయన మార్గదర్శ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# నిండుకుండలా వైరా రిజర్వాయర్

### త్రాగు నీటికి అల్లాడుతున్న ప్రజలు

### సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్

### సిపిఐ(ఎం) ఆద్వర్యంలో మున్సిపాలిటీ వద్ద నిరసన



వైరా, నేటి శుభోదయ ::: శివుడి శిరస్సుపై ఉన్న గంగలాగ వైరా శిరస్సుపై ఉన్న వైరా రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి మట్టంతో నిండుకుండలా ఉన్నప్పటికీ, వైరా పట్టణంలోని ప్రజలు త్రాగు నీటికి అల్లాడుతున్నారని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ విమర్శించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి ప్రాంతంలో గత పది రోజులుగా పంపు నీరు రాకపోవడంతో బుధవారం సిపిఐ(ఎం) వైరా బ్రాహ్మణపల్లి శాఖ ఆధ్వర్యంలో ప్రజలు స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం వద్ద పంపు నీటిని విడుదల చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ మాట్లాడుతూ 25 వేల ఎకరాలకు సాగునీరు, ఏడు మండలాల ప్రజలకు త్రాగునీరు అందిస్తున్న వైరా రిజర్వాయర్ నిండుకుండలా ఉన్నప్పటికీ వైరా పట్టణ ప్రజలకు త్రాగునీటి కష్టాలు తీరటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఒకవైపు రహదారులపై పంట కాలువలు మాదిరిగా డ్రైనేజీ మురుగు నీరు పారుతుందని, మరొకవైపు పంపుల్లో చుక్క నీరు రాక ప్రజలు త్రాగటానికి, కుటుంబ అవసరాలకు మంచినీరు లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వెంటనే పంపు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ(ఎం) నిరసనకు స్పందించిన మున్సిపాలిటీ కమిషనర్ చింతా వేణు సాయంత్రం నుంచి పంపు నీటిని విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, యనమద్ది రామకృష్ణ, చావా కళావతి, చిత్తోజు స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### టీయుఎఫ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి



మంథని, ఆగష్టు-20 (నేటిశుభోదయ): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారులు రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి డిమాండ్ చేశారు. తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ప్రతిపక్ష నేత ఎంపీ రాహుల్ గాంధీకి బుధవారం పోస్ట్ కార్డులు పంపించారు. మందకృష్ణ మాదిగ మంథనికి వచ్చిన సందర్భంగా ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా జ్యోతి రెడ్డి మాట్లాడుతూ... ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పోస్టు కార్డుల ఉద్యమాన్ని మంథనిలో ప్రారంభించామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఝార?ండ్ రాష్టంలో అమలు చేసిన విధంగా అమలు చేయాలని అదేవిదంగా పింఛన్, గుర్తింపు కార్డులు, ఉచిత బస్సు, రైలు ప్రయాణం హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. రాష్ట్రంలోని 33 జిల్లాల ఉద్యమకారులంతా ఈ పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం,రాష్ట్ర కార్యదర్శి లలిత ఠాగూర్, చందుపట్ల ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ గృహాలు

### పాలెపు విజయ వెంకటరమణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవారికి ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసింది అని 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ పేర్కొన్నారు. బుధవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 44 వ డివిజన్ లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు మేరకు 44 వ డివిజన్ లో ఎస్ టి కాలనీలో కాంగ్రెస్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ చేతుల మీదుగా రెండు ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమము లో 44 వ డివిజన్ వార్డు అధికారి సింధు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.



# సైబర్ మోసాలపై దృష్టి సారించాలి : సునీల్ దత్



ఖమ్మం, నేటి శుభోదయ ::: సైబర్ మోసాలకు గురై పోగొట్టుకున్న నగదు బాధితులకు రీఫండ్ చేసే వరకు పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారుల ఆదేశించారు. సైబర్ నేరాలలో బ్యాంక్ ఖాతాలో స్తంభింపజేసిన నగదు ప్రాసెస్ ప్రకారం తిరిగి భాదితులకు రిఫండ్ చేయడంలో తీసుకోవాల్సిన చర్యలపై వీడియో కాన్ఫిరెన్ ద్వారా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సైబర్ మోసాన్ని గుర్తించిన వెంటనే "గోల్డెన్ అవర్" లో సైబర్ మోసాన్ని గుర్తించి ఫిర్యాదు చేయడం చాలా ముఖ్యమని అన్నారు. నేరాన్ని సైబర్ సెక్యూరిటీ వెంటనే నివేదించడం వల్ల నిందితుడి బ్యాంకు ఖాతాలు మరియు డిజిటల్ వాలెట్లలో కాజేసిన సొమ్ము మొత్తాన్ని స్తంభింపజేయడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయని అన్నారు, తద్వారా బాధితులకు రీఫండ్లను సులభతరం చేస్తుందని అన్నారు. పౌరులకు గణనీయమైన ఆర్థిక నష్టాలను కలిగించే సైబర్ నేరాల నేపథ్యంలో నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ఎఫ్ఐఆర్లు నమోదు మొదలు బాధితులకు రీఫండ్లు చేయడంలో సులభతరం అయిన నేపథ్యంలో సైబర్ నేరలకు గురైన బాధితులు 1930 కి కాల్ చేయడం ద్వారా లేదా %ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ% పోర్టల్లో వెంటనే ఫిర్యాదు చేయాలని కోరారు. అదేవిదంగా అపరిచితులు, సంస్థలతో ఆన్లైన్లో వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు. విభిన్న ఖాతాలకు బలమైన, ప్రత్యేకమైన పాస్వర్డ్లను ఉపయోగించి, వాటిని తరచుగా మార్చుకోవాలని, దుష్పరిమాణాల నుండి రక్షించుకోవడానికి మీ సాఫ్ట్వేర్ మరియు భద్రతా వ్యవస్థలను అప్డేట్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీ సైబర్ క్రైమ్ ఫణీందర్, సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు, సిఐ స్వామి ఎస్సై విజయకుమార్ పాల్గొన్నారు.

# అమరావతి లో జరిగే "రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్ టి ఐ హెచ్)" ప్రారంభం



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: అమరావతి లో జరిగే "రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్ టి ఐ హెచ్)" ప్రారంభానికి గౌరవ అతిధి గా విచ్చేసిన రతన్ టాటా చైర్మన్ శ్రీ ఎన్ రామచంద్రన్ ని గన్నవరం ఎయిర్ పోర్ట్లో మర్యాదపూర్వకంగాస్వాగతం పలికి రిసివ్ చేసుకొన్నా గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని )తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, విజయవాడ పశ్చిమ పరిశీలకుడు చిట్టిబాబు .

# పొన్నూరు వైసిపి ఇన్చార్జి అంబటి మురళి

నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: పొన్నూరు నియోజకవర్గంలో సరైన ప్రత్యర్థి లేకనే ఎన్నిసార్లు ధూళిపాళ్ల గెలవగలిగాడు. నరేంద్ర నియోజకవర్గంలో గ్రౌండ్ వర్క్ ఎప్పుడు చేయలేదు. ప్రస్తుత ఎమ్మెల్యే ఇంట్లో కూర్చుని కుటుంబ వ్యవహారాలు చూసుకుంటున్నాడు. ఆయన నియోజకవర్గంలో తిరగలేక నాపై కేసులు బనాయిస్తున్నాడు. నేను పారిపోతాను అని భ్రమ పడుతున్నాడు. ఎలా పుట్టాము అన్నది కాదు ఎలా గిట్టాము అన్నదే ముఖ్యం. దూళిపాళ్ల ప్రతిదాంట్లో డబ్బులు దండుకుంటున్నారు. స్వయాన వారి పత్రిక ఈ విషయం తెలియజేసింది. పొన్నూరు శాసనసభ్యుడికి గుంటూరులో ఏం పని. మంత్రి రాకపోయేసరికి కలెక్షన్ కింగ్ గా మారాడు. అఖిలపక్షం పిలిచి కొండవీటి వాగు, రాజధాని ముంపు చూపించవచ్చు కదా!. పొన్నూరు నియోజకవర్గంలో ముంపుకు సంబంధించి ప్రభుత్వం స్వేత పత్రమైన విడుదల చేయొచ్చు కదా! టిడిపిలో ఈసారి టికెట్ కూడా ఇవ్వరు. బిజెపి వైపు చూస్తున్నాడు. రైతులు పంట మునిగితే తన ప్రోడక్ట్ ప్రమోషన్, కృష్ణాష్టమికి కోలాటం ఆడుకుంటున్నాడు. పొన్నూరు నియోజకవర్గంలో 31 వేల ఎకరాలు మునిగితే లేవవుట్లేసుకోమని రైతులకు స్థానిక ఎమ్మెల్యే సలహా ఇచ్చాడంట. ఎకరాకు పది వేల చొప్పున కమిషన్ అడిగారని పత్రికలో వచ్చింది.

## దుమ్ముగూడెం మండలం తూరుబాక వద్ద రోడ్డు డైవర్షన్ పాయింట్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్,ఎస్పీ

### జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలి : కలెక్టర్ జితేష్ వి.పాటిల్

### అత్యవసరమైతే వెంటనే 100 కు ఫోన్ చేయండి : ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నది.కావున గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా అధికార యంత్రాంగం ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు.ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ జిల్లా పోలీస్ శాఖ లోతట్టు ప్రాంత ప్రజలకు అండగా ఉంటుందని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ లు దుమ్ముగూడెం మండలం తూరుబాక వద్ద రహదారిపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జ్ పాయింట్ ను తనిఖీ చేసి,ఒకవేళ గోదావరి ఉధృతి మరింతగా





పెరిగినట్లయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం భద్రాచలం వద్ద కరకట్టపై నుండి గోదావరి నది వరద ఉధృతిని పరిశీలించారు. భద్రాచలం పట్టణవాసులతో పాటు పరిసర లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని,అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలివెళ్లే విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు.అక్కడ విధులలో ఉన్న ఎన్ డిఆర్ ఎఫ్, డిడిఆర్ఎఫ్ బృందాల అధికారులకు కూడా పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వినాయక్ నగర్ లో గాయత్రి మాత టెంపుల్ ప్రాంతంలో పర్యటించిన కార్పొరేటర్ తోకల



రాజేంద్రనగర్,ఆగస్టు20(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ నియోజకవర్గం వర్గ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ లో గాయత్రి మాత టెంపుల్ ప్రాంతంలోని పరిసర ప్రాంతాల్లో సిసి రోడ్డు లేక



చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు నూతన సీసీ రోడ్డుల కొరకై రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,జిహెచ్ఎంసి,వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి కాలనీలో పర్యటించారు. వీలైనంత త్వరగా సీసీ రోడ్లు పనులకు నూతన ఎస్టిమేషన్లు వేసి పనులు త్వరగా ప్రారంభం అయ్యేవిధంగా చూడాలని అధికారులకు తెలపడం జరిగింది. ఆప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే బస్తీవాసులు తన దృష్టికి తీసుకొని వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కార్పొరేటర్ బస్తీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసిఐ ఎఇ నరసింహమూర్తి,వర్కింగ్ స్పెక్టర్ రాహుల్,లోకనాథ్, సీనియర్ నాయకులు శశిధర్ రెడ్డి,మహేందర్, సాయి,షేక్,సవాలి చిన్నయ్య,తన్వీర్,శ్రీకాంత్ రెడ్డి,శంకర్ రెడ్డి,శివ, తాజుద్దీన్,మహబూబ్ భాషా,సమీర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్న దోమ - పెద్ద ప్రమాదం

పులిచెర్ల, ఆగస్టు 20,(నేటి శుభోదయ) :చిన్న కీటకమైన దోమ వలన మానవాళికి పెద్ద ప్రమాదం ఉందని పులిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా పులిచెర్ల గ్రామములో ఆయన ఆధ్వర్యాన ఆరోగ్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు




20న ప్రపంచ దోమల దినోత్సవమును జరుపుకుంటామని, అందుకు కారణం ఇదే దినమున 1897లో బ్రిటీష్ వైద్య శాస్త్రవేత్త సర్ రోనాల్డ్ రాస్ మలేరియా వ్యాధి మనుషులకు దోమల ద్వారా వ్యాపిస్తుందని శాస్త్రీయంగా నిరూపించారని, ముఖ్యంగా ఆడ అనాఫిలిస్ దోమలు ప్లాస్మోడియం అనే పరాన్నజీవిని మానవ శరీరంలోకి ప్రవేశపెట్టి మలేరియాను వ్యాపింపజేస్తాయని ఆయన కనుగొన్నారని, ఈ ఆవిష్కరణ వైద్యరంగ చరిత్రలో ఒక పెద్ద మైలురాయిగా నిలిచిందని తెలిపారు. ఆయన సేవలను స్మరించుకుంటూ, ప్రజలకు దోమల వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. దోమకాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, జికా వైరస్ మరియు మెదడువాపు జ్వరాలు వ్యాప్తి చెందుతాయని కావున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మలేరియా సబ్ యూనిట్ అధికారి విద్యాసాగర్ దోమ కాటు వలన వ్యాప్తి చెందే జ్వరాలను నియంత్రించేందుకు ఆరోగ్య సిబ్బంది మరియు ప్రజలందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చి వారిచే ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, గ్రామాల్లో నిల్వ నీరు లేకుండా చేయటం ద్వార దోమల వృద్ధిని అరికట్టవచ్చునని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ శ్రీదేవి, ఆరోగ్య విస్తరణాధికారి చంద్రయ్య, సీనియర్ అసిస్టెంట్ వరప్రసాద్, పర్యవేక్షకులు పురుషోత్తం, సిబ్బంది జయప్రకాష్, జ్యోతికుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆరోగ్యకార్యకర్తలు, ఆశాలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేమూరు నియోజకవర్గ ఆర్ - బి అధికారులతో గుంటూరు క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించిన వేమూరు శాసనసభ్యులు శ్రీ నక్కా ఆనందబాబు.



నేటిశుభోదయబ్యూరో గుంటూరు: వేమూరు నియోజకవర్గం లోని రోడ్లు, పురోగతి గురించి అధికారులు వివరాలు తెలియజేశారు. ఇంకా ప్రారంభమైన పనులను వేగంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. టెండర్ దశలో ఉన్న పనులకు సంబందించి టెండర్లను వెంటనే పూర్తి చేసి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని సూచించారు. వేమూరు నియోజకవర్గం ప్రధాన పనులను గుర్తించాలని వాటిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన నిధులను సాధిస్తానని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. ఈ సమావేశంలో వేమూరు నియోజకవర్గానికి చెందిన 5 మండలాల ఆర్ %ఙ% బి డి.ఈలు, ఏ.ఈలు మరియు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటకోసం కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం!.....

### జెండాఊపి స్త్రీశక్తి ఉచితబస్ సౌకర్యం ప్రారంభించిన నాయకులు!.....



### జెడ్పీ.టి.సి, వాళ్ళ రంగారెడ్డి!.....

వి.ఆర్.పురం, ఆగస్టు 20(నేటి శుభోదయ ప్రతినిధి ): ఇచ్చినమాట ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న కూటమిప్రభుత్వమని, జడ్పీ.టి.సి, వాళ్ళ రంగారెడ్డి,స్పష్టం చేశారు. బుధవారం వి.ఆర్.పురం,మండల కేంద్రంలోని రేఖపల్లి బస్ పాయింట్ నుండి తెలుగుదేశంపార్టీ నాయకులు, అద్యక్షులు ఆచంట శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు జడ్పీ.టి.సి, వాళ్ళ రంగారెడ్డి,డైనమిక్ యూత్ నాయకులు ముత్యాల సిద్ధార్థ,(సిద్దు)జెండా ఊపి స్త్రీశక్తి ఉచిత బస్ సౌకర్యం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ విలీన మండలాలైన వరరామచంద్రాపురం కూనవరం చింతూరు,ఎటపాక,మండలాల్లో కొంత టెక్నికల్ ప్రాబ్లమ్స్ వల్ల కొంతఆలస్యం జరిగిందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్



కళ్యాణ్, ఆదేశాలతో యుద్ధప్రాతిపదికన టెక్నికల్ ఇష్యూస్ క్లియర్ చేసి విలీన మండలాలకు స్త్రీశక్తి ఉచిత బస్ సౌకర్యం అందించారని వివరించారు. ఇచ్చిన మాటప్రకారం కూటమిప్రభుత్వం, సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తుందని చెప్పారు. ఉద్యోగాల భర్తీ,ఉపాధి అవకాశాలు మెరుగుకోసం, అహర్నిశలు ఇద్దరు ముఖ్యమంత్రులు పని చేస్తున్నారని వారు వివరించారు. ఉచితంగా బస్ సౌకర్యం ప్రారంభించడంతో మహిళలు పెద్దఎత్తున హర్షంవ్యక్తం చేస్తున్నారు.ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు,వడ్డనపు శారద,పాయం రామారావు,జన సేన పార్టీ మండల కార్యదర్శి బాగుల అంజన్ రావు,వీర మహిళ బాగుల ప్రమీల రాణి,బి.జె.పి, పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

## మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన

# పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



మంథని/రామగుండం, ఆగష్టు-20 (నేటి శుభోదయ): నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం రామగుండం పోలీస్ కమిషనరేట్ కు నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక



పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, అత్యాధునిక పరికరాల తో రూపొందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని రామగుండం కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎద్కెనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వ్రేలిముద్రలతో ఇతర సాక్ష్యాదారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ఏ ఓ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏ. రాము, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ మంచిర్యాల్, ఇన్స్పెక్టర్ లు రవీందర్, చంద్రశేఖర్ గౌడ్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, ఆర్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిసి హరీష్ తో ఇతర పోలీస్, క్లూస్ టీమ్, ఆర్. ఎఫ్.ఎస్.ఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా కృత్రిమ కొరత సృ ష్టిస్తే చర్యలు

### జిల్లాకలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్నేటి శుభోదయ ఆగష్టు 20: ఎరువుల కృత్రిమకొరత స్రుష్టి స్తే,కఠిన చర్యలు ఉంటాయని జిల్లాకలెక్టర్ అద్వైత కుమార్ హెచ్చరించారు.బుదవారం జిల్లాలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఆన్లైన్విధానంద్వారా మాత్రమే యూరియాను పంపిణీ చేయాలన్నారు. అదికదరలకు విక్రయించిన,అక్రమనిల్వలుచేసిన చట్టబద్ధ చర్యలుంటాయన్నారు. రైతు భూమి వివరాలు,ఆదార్ ద్వారా పరిశీలించాలన్నారు. రైతులు ఆందోలన చెందవద్దని సరిపడా ఎరువులు తెప్పిస్తామన్నారు.ఈ తనిఖీల్లో అధికారులు విజయనిర్మల శ్రీనివాస్ తదితరులున్నారు.

## గంబూచియా చేపలను వదిలినవైద్య ఆరోగ్య శాఖ.....



గోకవరం నేటి శుభోదయ:::: గోకవరం మండలం లోని వివిధ ప్రాంతాలలో నీటి నిల్వలు వున్న ప్రాంతాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గంబూచియా చేపలను వదిలిపెట్టడమైనది. ఈ కార్యక్రమం లో భాగంగా గోకవరం మండల ఎమ్. పి. డి. ఓ. గోవిందు చేతులమీదుగా మండల ఆఫీస్ పరిసర ప్రాంతం లో నున్న కొలనులో గంబుజియా చేపలను వదిలారు. వీటివలన దోమ లార్వ పెరగకుండా అవి తినివేస్తాయని గోకవరం లో పలు ప్రాంతాలలో వీటిని విడిచిపెట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో హెల్త్ అసిస్టెంట్ లు పవన్, శ్రీనివాస్, మరియు గోకవరం 3,గోకవరం. 2సచివాలయం సెక్రటరీ లు పాల్గొన్నారు.



## డాక్టర్ మిట్టపల్లి ఐశ్వర్య కు ఆల్ ఇండియా నీట్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో ర్యాంక్



వైరా, నేటి శుభోదయం ::: వైరాకు చెందిన మిట్టపల్లి నాగేశ్వరరావు (గోల్డ్ షాప్) అనురాధ దంపతుల కుమార్తె డాక్టర్ మిట్టపల్లి ఐశ్వర్య మంగళవారం ప్రకటించిన ఆల్ ఇండియా నీట్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఫలితాల్లో 21685 ర్యాంకు సాధించింది. నల్గొండ జిల్లా నార్కెట్పల్లి కామినేని హాస్పిటల్ లో ఎంబిబిఎస్ పూర్తి చేసింది నీట్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఫలితాల్లో ఐశ్వర్య కు ఆల్ ఇండియా ర్యాంకు రావటం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్ రావు, ఉండ్రు శ్యాంబాబు, వనమా విశ్వేశ్వరరావు, మిట్టపల్లి నాగి, మిట్టపల్లి సత్యంబాబు, నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాద్ రావు, వై బుచ్చి రామారావు, చెరుకూరి శ్రీనివాసరావు, గద్దె నీరజ, మాదినేని దుర్గాప్రసాద్ మాదినేని సునీత, రంగా సత్యనారాయణ , నంబూరు శ్రీనివాసరావు, షేక్ లాల్ అహ్మద్, రంగా వాసవి, మిట్టపల్లి మంజుల, రాయల అన్నపూర్ణ, మిట్టపల్లి మహాలక్ష్మి, మిట్టపల్లి సంధ్య, రాయపూడి వెంకటేష్, రాయపూడి రజిని, గజ్జల కృష్ణమూర్తి, పెనుగొండ ఉపేందర్ రావు, రాయపూడి నారాయణరావు, ముళ్ళపాటి సీతారాములు, మిట్టపల్లి వెంకటరమణ, మిట్టపల్లి శివ, మిట్టపల్లి నాగేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, నూకల అన్నపూర్ణ తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ప్రపంచ దోమల నివారణా దినోత్సవంపై “అవగాహనా, ర్యాలీ




గోకవరం నేటి శుభోదయ: గోకవరం మండలం గోకవరం నందు జి. కొత్తపల్లి పి. హెచ్. సి వైద్యులు డా. తిరన్, డా.నిఖిత ఆధ్వర్యంలో “ప్రపంచ దోమల నివారణా దినోత్సవం “సందర్భంగా, ర్యాలీ మరియు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక దాసరి తమ్మన్న దొర ఓకేషనల్ జూనియర్ కాలేజ్



ప్రిన్సిపాల్ ప్రసాద్ సమక్షంలో స్టూడెంట్స్ అందరూ కలసి వైద్య ఆరోగ్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించి అనంతరం అందరూ ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమం లో డా. తిరన్ దోమలు నిర్మూలన, పరిసరాల పారిశుభ్రత, డెంగీ, మలేరియా వ్యాదులు గురించి అవగాహన కల్పించారు. డా.నిఖిత విద్యార్థినీలు నుద్దేశించి ఆరోగ్య విద్య జరిపారు.అనంతరం హెల్త్ అసిస్టెంట్ పవన్ “సర్ రోనాల్డ్ రోస్” గురించి అయన జీవిత చరిత్ర గురించి వివరించి ఆడ ఎనాఫిలిస్ దోమ కాటువలన మలేరియా సోకుతుందనే విష యాన్ని కనుగొనందుకు నోబెల్ ప్రైజ్ పొందారని ఆయన జ్ఞాపకార్థము ప్రపంచ దోమల దినోత్సవం ను జరుపు కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్. ఎల్. హెచ్. పి లు, ఏ.ఎన్. ఎమ్ లు, హెల్త్ అసిస్టెంట్ లు ఆశాలు తమ్మన్న దొర కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రసాద్, లెక్చరర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## 17వ వార్డు సమస్యలపై వైరా మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 17 వార్డు పల్లిపాడు గ్రామం ఎస్సీ కాలనీ బజార్లో ఉన్న వీధి లైట్లు,బ్లీచింగ్ పౌడర్,దోమల మందు స్ప్రే వార్డులలో రోడ్లకు ఇరువైపులు ఉన్న సైడ్ డ్రైనేజీల్లో అడ్డుగా ఉన్న చెత్త చదరాన్ని కూడా క్లీన్ చేయలనీ అలాగే బజారు లైన్ లో ఉన్న కరెంటు తీగలపై చెట్టు కొమ్మలు అడ్డుపడిన వాటిని కూడా తొలగించాలని వినతి పత్రం ద్వారా అధికారులు వివరించారు. చేపట్టవలసిన పనులలో నిర్లక్ష్యం వహిస్తే మాత్రం పై స్థాయి అధికారులు వద్దకు వెళ్తామని ప్రజాసేవ సంఘ సంస్థ తెలిపింది. అనంతరం మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తడికమళ్ళ నరసింహారావు ఎన్ జి ఓ దాసరి రాంబాబు, కారుమంచి జయశంకర్ నవీను పాల్గొన్నారు.

## రిజర్వాయర్ పర్యాటక ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్ అనుదీప్



వైరా, నేటి శుభోదయ ::: వైరా నియోజకవర్గ కేంద్రం లోని రిజర్వాయర్ పర్యాటక ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ పరిశీలించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతం గుట్టలను బోటింగ్ ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పర్యాటకశాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆనకట్ట సమీపంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతాన్ని టూరిజం శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం మత్స్యశాఖ విత్తన కేంద్రాన్ని కలెక్టర్ అనుదీప్ ఆకస్మిక తనిఖీ చేశారు. మత్స్య శాఖ విత్తన కేంద్రంలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. మున్సిపల్ కార్మికులతో మత్స్యశాఖ విత్తన కేంద్రంలో పిచ్చి మొక్కలను చెత్తను తొలగించాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు కలెక్టర్ వెంట టూరిజం శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, మత్స్య శాఖ శాఖ ఏడీ శివప్రసాద్, తహసిల్దార్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వేణు, మండల అధికారులు పాల్గొన్నారు.



## భద్రాద్రి కొత్తగూడెం గ్రంథాలయ చైర్మన్ ను

# సత్కరించిన శెట్టి రంగారావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నికైన పసుపులేటి వీరబాబును మున్నూరు కాపు ఖమ్మం జిల్లా నాయకత్వం ఖమ్మం రాపర్తి నగర్ శెట్టి రంగారావు ఇంటినందు బుధవారం ఘనంగా సత్కరించారు. అనంతరం కాంగ్రెస్ జిల్లా నాయకులు మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో సత్కరించి రానున్న కాలంలో మరింత అభివృద్ధి బాటలో పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్నూరు కాపు నాయకులు పసుపులేటి దేవేందర్,మున్నూరు కాపు ట్రస్ట్ బోర్డు కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య,చౌడం నరసింహరావు, సముద్రాల శ్రీనివాసరావు,జి శ్రీదేవి,దేవిశెట్టి వెంకటేశ్వరావు,చెరుకూరి పూర్ణచంద్రరావు, జి వి వి ఎల్ నరసింహారావు,సి హెచ్ విప్లవ్ కుమార్, భూపతి శ్రీనివాసరావు ,నాంపల్లి శంకరయ్య, వాకాటి రమేష్, ఆకుతోట ఉపేందర్, కోనేటి నారాయణ,జయప్రకాశ్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వెలగపూడి శివరాం ప్రసాద్ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

### వెలగపూడి సురేందర్ తో ఫోన్లో మాట్లాడి పరామర్శించిన మాజీ ఎంపీ నామ



మధిర, నేటి శుభోదయ ::: మధిర మండలం, సిరిపురం గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు, మార్క్ ఫైడ్ మాజీ డైరెక్టర్ వెలగపూడి శివరాం ప్రసాద్ మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్షనేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. ఆయన కుమారుడు వెలగపూడి సురేందర్ కు నామ ఫోన్ చేసి మాట్లాడి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ లో ఉన్న నాటి నుండి వెలగపూడి తో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ గుర్తు చేసుకున్నారు. రాజకీయ జీవితం లో వెలగపూడి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసే వారని కొనియాడారు. ఆయన ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## యువతకు ఉపాధి అవకాశాలు : డాక్టర్ తుమ్మల యుగంధర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉద్యోగావకాశాల తోనే ఫీల్డ్ రిక్రూటర్ అవకాశం ఉంటుంది అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ పేర్కొన్నారు. ఒక ప్రముఖ ఫుడ్ ఇండస్ట్రీ కంపెనీలో ఫీల్డ్ రిక్రూటర్‌లను నియమించుకోవడం జరుగుతోంది అని తెలిపారు. అర్హతలు, ఏదైనా డిగ్రీ లేదా ఎం బిఏ పూర్తి అయి ఉండాలి. మూడు భాషల్లో ఉత్తమ కమ్యూనికేషన్ నైపుణ్యాలు తప్పనిసరి ఉండాలి. బృందాన్ని సమర్థవంతంగా నిర్వహించగల నైపుణ్యం ఉండాలని తెలిపారు. సంబంధిత రంగంలో కనీసం 2-5 సంవత్సరాల అనుభవం ఉండాలి. వెంటనే జాయిన్ అవగలిగే అభ్యర్థులు మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. ఉద్యోగ వివరాలు. జీతం: రూ 4 నుండి రూ 6 లక్షల వరకు (వార్షికంగా) ఉంటుంది అని తెలిపారు.

ఎలా అప్లై చేయాలి.

ఆసక్తి ఉన్న అభ్యర్థులు, మీ నవీకరించిన రిజ్యూమ్‌ను 9550769816 నంబరుకు పంపించండి. ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల మధ్య కాల్ చేయవచ్చు. షార్ట్‌లిస్టు అయిన అభ్యర్థులను మాత్రమే సంప్రదిస్తారు.వెంటనే జాయిన్ అయ్యే అభ్యర్థులు, అదే రంగంలో అనుభవం ఉన్నవారిని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు అని యుగంధర్ పేర్కొన్నారు.

## వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి

### ఏన్కూర్ ఎస్సై రఫీ.




ఏన్కూర్, నేటి శుభోదయం:: వినాయక చవితి సందర్భంగా నిర్వహించే మండపాలకు, ఉత్సవాల కు తప్పనిసరిగా పోలీసుల అనుమతులు తీసుకోవాలని ఏన్కూరు ఎస్సై రఫీ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... వినాయక ప్రతిష్ఠించే మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని ,వినాయక విగ్రహం స్థలం దాత అంగీకార పత్రం ,విద్యుత్ శాఖ అంగీకార పత్రాలను పోలీస్ స్టేషన్లో సమర్పించాలని, డిజె సౌండ్ అనుమతి ఇవ్వలేదని వినాయక కమిటీ గమనించి పోలీసులను సంప్రదించాలని కోరారు. వినాయక చవితి సందర్భంగా నిర్వహించే ఉత్సవాలకు ఎవరైనా శృతిమించి చట్ట వ్యతిరేక చర్యలకు పాలు పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండపాల దగ్గర ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత కమిటీ వారిదేనని ఆయన అన్నారు.

## దోమల నివారణకై ఉద్యమిద్దాం!...

### ప్రజలకు రక్షణ కల్పిద్దాం!...

### ర్యాలీలో! డాక్టర్ అనిల్ కుమార్!...




వి.ఆర్.పురం, ఆగస్టు 20(నేటి శుభోదయ (ప్రతినిధి): దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకై ఉమ్మడి భాగస్వామ్యంతో ఉద్యమిద్దామని డాక్టర్ అనిల్ కుమార్,పిలుపునిచ్చారు. బుధవారం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అనిల్ కుమార్, సారథ్యంలో ప్రపంచ దోమల దినోత్సవర్యాలీ చేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్,మాట్లాడుతూ అనపిలస్ ఆడదోమ ద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుందని దీనిని అరికట్టేందుకు గట్టి ప్రయత్నం చేయాలని సూచించారు.దీనిని సార్ రోనల్డ్ రస్,




గుర్తిచినా రోజును దోమల దినోత్సవం రోజుగా పాటించాలనిచెప్పారు. అయితే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారణకై ఉమ్మడి భాగస్వాముతో ఉద్యమిద్దాంమన్నారు. వారంపై భడిననీటినిల్వలను తొలగించాలని,దోమతెరలు వాడుదాం! మనఇళ్లలోదోమల మందు పిచ్చకారి చేయిద్దాం దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారిద్దాంమని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు నీటినిల్వలు తొలగించాలని సూచించారు. అలాగే గోదావరి ఎఫెక్ట్ రోడ్ బ్లాక్ అయన గ్రామాల్లో హెల్త్ క్యాంపులు పెట్టటం జరుగుతుందన్నారు. పెద్దమట్టపల్లి సబ్ సెంటర్ లో ఒక మెడికల్ ఆఫీసర్ ని నియమించటం జరిగిందని చెప్పారు.ఈ ర్యాలీ కార్యక్రమంలో పి.హెచ్. ఎన్ భద్రకాళి, హెచ్.వి, సీత, ఏ.ఎన్.ఏం, లక్ష్మి, పార్వతి, ఏం.ఎల్.హెచ్.పి, మంగ, హెచ్.ఏ,లు శ్రీనివాస్, రత్తయ్య, సతీష్, సత్యనారాయణ, ఆశలు పాల్గొన్నారు.

## 28 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

### - ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆగస్టు 28 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు 3వ, 5వ,8వ తరగతులలో మిగిలిపోయిన సీట్లలో ప్రవేశం కొరకు కోయ, గోండు, నాయకపోడు, తదితర గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో మిగిలిన సీట్లలో ఖమ్మం జిల్లాకు చెందిన అర్హులైన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రవేశం అందిస్తున్నామని, 3వ తరగతిలో మిగిలిన (4) సీట్లు, 5వ తరగతిలో (2) సీట్లు, 8వ తరగతిలో మిగిలిన (2) సీట్లలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆగస్టు 30న ప్రాజెక్టు అధికారి అధ్యక్షతన ఐటీడీఏ భద్రాచలం ఆఫీసు నందు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను తరగతి వారీగా లాటరీ పద్ధతిన ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఒక కుటుంబం నుంచి ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేయు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల రూపాయలు, గ్రామీణ ప్రాంతాల్లో లక్ష యాభై వేల రూపాయల లోపు ఉండాలని అన్నారు. దరఖాస్తుకు కుల, నివాస ధృవీకరణ పత్రం, గత సంవత్సరం చదివిన పాఠశాల స్టడీ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు జత చేయాలని, ఆసక్తి గలవారు ఆగస్టు 28 న సాయంత్రం ఐదు గంటల లోపు ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం, రూమ్ నెంబర్ ఎస్ - 30 సమీకృత జిల్లా కలెక్టరేట్ ఖమ్మం నందు దరఖాస్తులను సమర్పించాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇదేమి నరకం హాస్టల్ కాదు ఇది

### ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్.

### మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ బిసి సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 20: ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్ మాట్లాడుతూ,వర్షం వస్తే రూమ్లలోకి నీళ్లువస్తాయి,పడుకోవడానికి



జాగా లేనటువంటి పరిస్థితి ఉంది. శుభ్రత లేకపోవడం తో జ్వరాలు వచ్చి ఇంటికి వెళ్తున్నటువంటి పరిస్థితి,



విద్యార్థుల దగ్గర్నుంచి ఫ్యాన్ తెప్పించుకోవడం అనేది జరుగుతోంది, ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తల్లితండ్రులు, భవనాన్ని, గదులను చూసి, పాఠశాలకు పంపాలటే భయపడుతున్నారు. వర్షా కాలంలో పాఠశాల గదులు ఎప్పుడు కూలిపోతాయని విద్యార్థులు, హాస్టల్లో భయంతో చదువుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల లోఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ నిరుపేద పిల్లలు ఉన్నారని అన్నారు.తక్షణమే నిధులు మంజూరు చేసి,బిల్డింగ్ నిర్మించాలని డిమాండ్ చేశరు. లేని పక్షంలో విద్యార్థులను, తల్లిదండ్రులను కలుపుకొని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గడ్డం సాయిరాం, జస్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## పెసర, పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### - రైతు సంఘం డిమాండ్



ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: చింతకాని మండలంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు కొదుమూరు, వందనం, రాఘవాపురం గ్రామాల్లో అధిక వర్షాల వల్ల పెసర, పత్తి పంటలను బుధవారం రైతు సంఘం నాయకులు సందర్శించారు. అధిక వర్షాల వల్ల చేతికొచ్చిన పెసర పైరులు



మొత్తం మొలకలు వచ్చి, పత్తి పంట నీరు ఊటలు తీసి పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులకు తీవ్ర నష్టం జరిగిందని, కావున ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణమే నష్టపరిహారం విడుదల చేయాలని రైతుల్ని ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేసింది. అలాగే రైతులకు కొన్ని రోజులుగా యూరియా దొరకక మరియు కాంప్లెక్స్



ఎరువులు దొరకక ఇబ్బంది పడుతున్నారు అని అధికారులు వెంటనే ఈ సమస్యను గుర్తించి రైతులకు సకాలంలో ఎరువులు అందే విధంగా చూడాలని రైతు సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు, కార్యదర్శి దొబ్బల వెంగళరావు, పదిమల వెంకట నరసయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సింగారపు సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కార్యదర్శులు వేముల జానకిరాములు, గోగుల ఆది, ఏఐవైఎఫ్ జిల్లా కోశాధికారి కొల్లి రవి, షేక్ దస్తగిరి, నక్కనబోయిన కృష్ణ, నారపోగు నాగార్జున, ఉప సర్పంచ్ వీరబాబు, నీరేడు గోవిందరావు, నారపోగు శ్రీను, నక్కనబోయిన శ్రీను, భాను, దొబ్బల నరసింహారావు, కొండపర్తి బాలాజీ రావు, మేడ వీరయ్య, ఉపేందర్, రామలింగం, సింగారపు రాంబాబు, నారపోగు వసంతరావు, వలిరాజు, ఆవుల పుల్లయ్య, అమర్లపూడి ఎంకన్న, రైతులు, రైతు సంఘం నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## వైరా రిజర్వాయర్ ను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలి

### - ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### పర్యాటకుల అవసరాలు, బోటింగ్, వసతుల కల్పనలకు చర్యలు

### మత్స్యకారుల జీవనోపాధికి చేపలు అందించేందుకు చర్యలు చేపట్టాలి

### వైరా రిజర్వాయర్ పర్యటక ప్రాంతాలు పరిశీలించి, మత్స్య విత్తన క్షేత్రంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



వైరా, ఖమ్మం, నేటి శుభోదయ ::: పర్యాటక ప్రాంతాలలో మౌళిక వసతుల ఏర్పాటుతో, పర్యాటకంలో జిల్లాను ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం వైరా కేంద్రంలోని రిజర్వాయర్ పర్యాటక ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించారు. రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతం గుట్టలను, బోటింగ్ ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు. కావాల్సిన మౌళిక వసతుల ఏర్పాటు గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆనకట్ట సమీపంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మత్స్య విత్తన క్షేత్రం ను కలెక్టర్ అనుదీప్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మత్స్య శాఖ విత్తన కేంద్రంలో మౌళిక వసతులను పరిశీలించారు. మత్స్యశాఖ విత్తన కేంద్రంలో పిచ్చి మొక్కలను, చెత్తను తొలగించాలని, పరిసరాలను పరిశు





భ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతాన్ని టూరిజం శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. బోటింగ్, కాటేజ్ గదులు, బిల్డింగ్ మరమ్మత్తులకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. మత్స్యకారులకు జీవనోపాధి కల్పించడం కోసం జిల్లాకు సంబంధించి మత్స్యకార సహకార సంఘాలు, వేల మంది సభ్యులందరికీ ఉపయోగపడే విధంగా చెరువులలో చేప పిల్లలు సరఫరా చేయడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట మత్స్య శాఖ ఎడీ శివప్రసాద్, జిల్లా టూరిజం శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, వైరా తహసిల్దార్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వేణు, అధికారులు, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అండగా ఉన్నాం వారిని ఆదరిద్దాం

### 7 వార్డులో 50 మంది వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి 7 వార్డులో జరిగినటువంటి సేవా కార్యక్రమములో బెతెస్త ప్రత్యక్షత మినిస్ట్రీస్ పాస్టర్ కే ఎస్ పౌలు అధ్యక్షతన దుప్పట్ల పంపిణీ చేయటం జరిగినది. ఈ కార్యక్రమమునికి వైరా ఎస్ ఐ పుష్పాల రామారావు, వైరా టౌన్ కాంగ్రెస్ నాయకులు, పణితి సైదులు పాల్గొన్నారు. సుమారు 50 మంది వృద్ధులకు రానున్న చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని దుప్పట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా, ఎస్సై రామారావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో ఎప్పుడు ప్రజలకు అండగా ఉండి ఆదరించడం ఎంతో శుభపరిణామని వృద్ధుల పట్ల మీరు చూపుతున్న ఆదరణ ప్రేమానురాగం వారికి ఎంతో మనోధైర్యాన్నిస్తుందని ఆయన అన్నారు. అనంతరం పనితి సైదులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి వంతు వారి చాతనైనంత ఆపదలో ఉన్న వారికి అండగా ఉండి వారికి చేయూతను అందిద్దామని అన్నారు . ఈ కార్యక్రమంలో పోటు మధు, పాస్టర్ ఓ జయరాజు, పాస్టర్ తిమోతి, పాస్టర్ స్టీఫెన్ పాల్, పాస్టర్ నతనీయులు, పాస్టర్ క్రీస్తు దాసు, కోటేశ్వరరావు, ధారా వెంకన్న, పనితి వెంకటేశ్వర్లు, అనేకమంది పెద్దలు, పాస్టర్స్ , తదితరులు పాల్గొన్నారు.

## కాల్వ సుజాత పై అసత్య ఆరోపణలు మానుకోండి

### కాల్వ సుజాత అభిమాన సంఘం



వైరా, నేటి శుభోదయ ::: ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ఆర్యవైశ్య ల ఎదుగుదల ధ్యేయంగా పనిచేస్తున్న కార్పొరేషన్ చైర్మన్ పై అసత్య ఆరోపణలు చేస్తూ ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్నారని ఈ పద్ధతి సరైనది కాదని మార్చుకోవాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు కాల్వ సుజాత అభిమాన సంఘం నాయకులు మిట్టపల్లి నాగేశ్వరరావు గ్రంధి ప్రవీణ్ అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్ట మొదటిసారిగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్యవైశ్య మహిళను చైర్మన్ చేస్తే అభినందించవలసింది పోయి విమర్శించటం మంచిపద్ధతి కాదని అన్నారు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత ఉద్దేశించి ప్రతిపక్షాలు కు చెందిన ఆర్యవైశ్య నాయకులు కార్యకర్తలు కొంతమంది అవాకులు చవాకులువ్యక్తిదూషణలకుపాల్పడుతున్నారని ఈపద్ధతివ మానుకోవాలని సంఘం బాధ్యులు తెలిపారు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత వైశ్యులకు చేసింది ఏమీ లేదని ఉత్సవ విగ్రహం తప్ప మాటలు తప్ప చేతలు లేవని చైర్మన్ విమర్శిస్తున్నారని ఇటువంటి నాయకులకు త్వరలోనే సరైన సమయంలో ఘాటుగా సమాధానం చెబుతామని ఇప్పటికైనా దూషించటం మానుకోవాలని సూచించారు గత పది సంవత్సరాలుగా కార్పొరేషన్ చైర్మన్ సాధించలేని నాయకులు కూడా మాట్లాడడం విడ్డూరంగా ఉందని సంఘ నాయకులు పేర్కొన్నారు సమావేశంలో మిట్టపల్లి నాగేశ్వరరావు గ్రంధి ప్రవీణ్ కుమార్ మిట్టపల్లి శ్రీనివాసరావు అనుమలు భాస్కరరావు తాటికొండ రాము మైలవరపు శ్రీనివాసరావు రాయల్ నాగేశ్వరరావు కొణతం రాజారావు పాల్గొన్నారు.

## నిండుకుండలా వైరా రిజర్వాయర్

### త్రాగు నీటికి అల్లాడుతున్న ప్రజలు

### సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్



వైరా, నేటి శుభోదయ ::: వైరా రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి మట్టంతో నిండుకుండలా ఉన్నప్పటికీ, వైరా పట్టణంలోని ప్రజలు త్రాగు నీటికి అల్లాడుతున్నారని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ విమర్శించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి ప్రాంతంలో గత పది రోజులుగా పంపు నీరు రాకపోవడంతో బుధవారం సిపిఐ(ఎం) వైరా బ్రాహ్మణపల్లి శాఖ ఆధ్వర్యంలో ప్రజలు స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం వద్ద పంపు నీటిని విడుదల చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ మాట్లాడుతూ 25 వేల ఎకరాలకు సాగునీరు, ఏడు మండలాల ప్రజలకు త్రాగునీరు అందిస్తున్న వైరా రిజర్వాయర్ నిండుకుండలా ఉన్నప్పటికీ వైరా పట్టణ ప్రజలకు త్రాగునీటి కష్టాలు తీరటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఒకవైపు రహదారులపై పంట కాలువలు మాదిరిగా డ్రైనేజీ మురుగు నీరు పారుతుందని, మరొకవైపు పంపుల్లో చుక్క నీరు రాక ప్రజలు త్రాగటానికి, కుటుంబ అవసరాలకు మంచినీరు లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వెంటనే పంపు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ(ఎం) నిరసనకు స్పందించిన మున్సిపాలిటీ కమిషనర్ చింతా వేణు సాయంత్రం నుంచి పంపు నీటిని విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, యనమద్ది రామకృష్ణ, చావా కళావతి, చిత్తోజు స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## పుట్టమదు వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




మంథని , ఆగష్టు-20 (నేటి శుభోదయ): మాజీ జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్ మంగళవారం సిరిపురం బ్యారేజ్ వద్ద చేసిన ఆరోపణలను ఖండిస్తూ బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంథని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, తెలంగాణ బోర్డు విద్యుత్ నియంత్రణ కమిటీ సభ్యులు శశి భూషణ్ కాచే, సింగల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ మాట్లాడుతూ..... సిరిపురం బ్యారేజ్ వద్ద ప్రెస్ మీట్ లో పుట్టమధు మాట్లాడుతూ బ్యారేజీ నుండి నీళ్లను వృధా కిందికి వదిలిపెడుతున్నారని మాట్లాడడం విడ్డూరంగా ఉందని నాయకులు అన్నారు. సరిపోయినంత భారీ వర్షం వల్ల బ్యారేజీలలో వరద నీరు చేరి బ్యారేజ్ నిండుకుండలా ఉండడం ద్వారా వరద నీటిని అధికారులు కిందికి వదులు తున్నారని ఇది కూడా తెలవకుంటే పుట్ట మధు అజ్ఞానానికే వదిలేస్తున్నామని అన్నారు. రాబోయే రోజులలో గట్టు వామన్ రావు దంపతుల హత్య కేసులో సిబిఐ విచారణలో మొదటగా అరెస్టు అయ్యే వ్యక్తి పుట్ట మధు అని చట్టం ముందు ప్రతి ఒక్కరు సమానమేనని ఇన్ని రోజులు వేచి చూసిన సందర్భం త్వరలోనే రాబోతున్నదని సిబిఐ ఎంక్వయిరీ లో బట్టబయలు అయితదని తెలిపారు.ఈ ప్రాంత రైతులు బ్యారేజ్ల ద్వారా నష్టపోయారే తప్ప ఈ ప్రాంత రైతులకు ఒక్క చుక్కనీరు అందించిన పాపాన పోలేదని గత ప్రభుత్వం లో బ్యారేజీల బ్యాక్ వాటర్ ద్వారా పంట పొలాలు వరద నీరు చేరి ఈ ప్రాంత రైతులు నష్టపోయారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఈ ప్రాంత ఇసుకను దోచుకుని ప్రభుత్వాన్ని నడిపించిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు అన్ని తెలుసు కాబట్టి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా ప్రభుత్వాన్ని నిర్మించారని ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని వారన్నారు. ఈ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఉద్దేశంతో జేఎన్టీయూ, పాలిటెక్నిక్, ఐటిఐ డిగ్రీ ఇంటర్ తదితర కాలేజీలను ఈ ప్రాంత విద్యార్థుల కోసం తీసుకువచ్చి మంచి విద్యను అందించాలని సంకల్పంతో శ్రీధర్ బాబు ముందుకెళ్తున్నారని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ప్రజాప్రతినిధులు భీముని వెంకటస్వామి, ఆకుల కిరణ్, బూడిద శంకర్, ఎరుకల ప్రవీణ్, అరెల్లి కిరణ్ గౌడ్, పోలు శివ, మంథని సత్యం, అజీమ్ ఖాన్, రొడ్డ రాజేశ్వరరావు,మంథని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యదర్శి గా నియమితులైన ఆకుల కిరణ్ కు ఘన సన్మానం

### కాంగ్రెస్ పార్టీ నాయకులు



మంథని, ఆగష్టు-20 (నేటిశుభోదయ): రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యదర్శి గా నియమితులైన మంథని మండలం సూరయ్య పల్లి గ్రామానికి చెందిన ఆకుల కిరణ్ ను బుధవారం మంథని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి క్యాంప్ కార్యాలయం లో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం లో మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, కమాన్ పూర్ మండల అధ్యక్షుడు అన్వర్, మాజీ సర్పంచ్ లు దోరగొల్ల శ్రీనివాస్, మంథని కర్ణ కృష్ణ, భీముని వెంకటస్వామి, మాజీ అధ్యక్షుడు యూత్ కాంగ్రెస్ ఎరుకల ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు రాం రాజశేఖర్, కాసిపేట బాపు, సమ్మయ్య, గట్టయ్య, కొండ మహేందర్, ఎరుకల సురేష్, చంద్రు విజయ్, అరెల్లి వరుణ్, కిరణ్ గౌడ్, మంథని సమ్మయ్య, పోగుల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంజనీరింగ్ యాజమాన్యాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలో బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన 12 ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్లు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, మధర్ థెరిస్సా కళాశాల చైర్మన్ చలసాని సాంబశింరావు, శ్రీచైతన్య కళాశాల చైర్మన్ శ్రీదర్, ప్రియదర్శిని కళాశాల నవీన్, నేషనల్ డిగ్రీ కళాశాల భరత్, ధరిపల్లి కళాశాల కిరణ్, బొమ్మా కళాశాల రాజేశ్వరరావు, కె. ఎల్. ఆర్. కు చెందిన మణి, సాయిస్ఫూర్తి నుండి దాసరి ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ ఖలామ్ నుండి చావా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలోని ఇంజనీరింగ్ కళాశాలల ఫీ రీయింబర్స్మెంట్ టోకెన్ అమౌంట్ సుమారు 24 కోట్ల రూపాయలను వెంటనే ఇప్పించాలని వామపక్ష పార్టీల



సెక్రటరీలను, ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులను కలవాలని నిర్ణయించారు. ఫీ రీయింబర్స్మెంట్ అనేది కళాశాలలకు సంబందించినది కాదని, ఇది కేవలం విద్యార్థులకు సంబందించిన అంశమని, రీయింబర్స్మెంట్ రావటం జాప్యం జరగటం వలన విద్యార్థులు మానసిక వత్తిడికి లోనవుతున్నారని, దానిని ప్రభుత్వం గ్రహించాలని కోరారు. ఫ్రీ రీయింబర్స్మెంట్ వలన పేద, గ్రామీణ ప్రాంతాలను చెందిన విద్యార్థులు ఈ రోజు సాఫ్ట్వేర్ రంగంలో స్థిరపడి, కుటుంబాలు ఉన్నత స్థితికి చేరాయని అని తెలిపారు. ఫీ రీయింబర్స్మెంట్ లో అత్యధిక భాగం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలవే కావున హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను మినహాయించి మిగిలిన 8 జిల్లాలను రూరల్ జిల్లాలుగా భావించి కళాశాలల యాజమాన్యంతో కలిసి ప్రభుత్వంపై వత్తిడి తేవాలని నిర్ణయించారు.

# ఐటీ రంగాన్ని ప్రవేశపెట్టిన

## ఘనత రాజీవ్ గాంధీ దే. - వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్.



ఏన్కూరు, నేటి శుభోదయం:: దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఏన్కూరు మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజీవ్ గాంధీ సాంకేతిక రంగానికి పెద్ద పీట వెయ్యడమే కాకుండా ఈనాడు సెల్ ఫోన్లు, కంప్యూటర్లు ఒక భాగంగా మారాయి అంటే దానికి కారణం రాజీవ గాంధీ అని ఆయన కొనియాడారు. రాజ్యాంగ సవరణ





ద్వారా 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించి 1991 సంవత్సరంలో పార్లమెంటు ఎన్నికలలో 40% సీట్ల యువతకు అవకాశం ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. దేశంలోని ఆర్థిక సంస్కరణ తీసుకొచ్చారని దేశ ప్రధానిగా విద్య ఐటి టెలికం రక్షణ వాణిజ్య వంటి సంస్కరణలు ప్రవేశపెట్టిన ఘనత దక్కిందని ఆయన పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందటంలో కీలక పాత్ర పోషించారని నేటి యువత రాజీవ్ గాంధీ ఆశయాల ను ముందుకు తీసుకుని వెళ్లాలని యువతను కోరారు. అనంతరం పూర్ణ కంటి మోష కుటుంబాన్ని పరామర్శించి, చిత్రపటానికి పూలమాల చేశారు. అనంతరం అభిమల్ల జగన్నాథం అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని ఆయన నివాసానికి వెళ్లి అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమాలు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు,వేముల కృష్ణ ప్రసాద్ ,మేడ ధర్మారావు, కొప్పుల ప్రభావతి రెడ్డి, మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్ , భూక్య లాల్, తాళ్లూరి నవీన్, మాలోతు నరసింహారావు,పూర్ణ కంటి మైసారావ్, శోభన్ నాయక్, గిద్దగిరి సత్యనారాయణ, కట్ట సత్యనారాయణ, భువనేశ్వర్ రాజు, లెనిన్ సీతారాములు ,బొగ్గు నన్నే ఖాన్, సాయి రోహిత్, పంతగాని నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కేటీపీఎస్ ఆధునికీకరణకు

# కేంద్రం ప్రోత్సాహకం అందించాలి

### రెండో యూనిట్ విస్తరణకు, పాత థర్మల్ స్టేషన్లకు ఆర్థిక సహకారమివ్వాలి

### లోక్ సభలో 377 నిబంధన కింద కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ ( కేటీపీఎస్ ) ఆధునికీకరణ, పాత ప్లాంట్ల పునరుద్ధరణకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ చొరవ చూపాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా బుధవారం.. 377 నిబంధన కింద ఈ అంశాన్ని ప్రస్తావించారు. దక్షిణ భారతదేశంలోనే ప్రఖ్యాతమైంది. తెలంగాణ రాష్ట్రంలో 820 మెగావాట్ల విద్యుత్తును అందిస్తున్న ఈ కేటీపీఎస్ ప్లాంట్ దక్షిణ భారతదేశంలోనే ప్రఖ్యాతమైందని ఎంపీ రఘురాం రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా రెండు 800 మెగావాట్ల యూనిట్లుగా ఆధునికీకరణ చేపట్టాలని అన్నారు. 500 ఎకరాల్లో విస్తరించి ఉన్న కేటీపీఎస్ కు పుష్కలమైన బొగ్గు నిల్వలు, నీటి సరఫరాకు కిన్నెరసాని రిజర్వాయర్, రైల్వే లైన్ల అనుసంధానం, సబ్ స్టేషన్లు మరియు విద్యుత్ సరఫరా లైన్లు ఉన్నట్లు వివరించారు. పాత థర్మల్ స్టేషన్లకు ఆర్అండ్ఎం వంటి కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంతో సాంకేతిక సహకారం, ఆర్థిక తోడ్పాటు అందించాల్సిందిగా కోరారు.

# బంగారు సాయిలు కు అంతర్జాతీయ అంబేద్కర్ అవార్డు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 28(నేటి శుభోదయ): జిల్లా వాసి,సామాజిక సేవా కార్యకర్త బంగారు సాయిలు కు అమెరికా దేశానికి చెందిన యూనివర్సిటీ ఆఫ్ టోలోసా వారు అంతర్జాతీయ అంబేద్కర్ అవార్డును బహుకరించారు.బుధవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బంగారు సాయిలు మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి టోలోసా యూనివర్సిటీ వారు అంబేద్కర్ పేరిట ఉన్న అంతర్జాతీయ అవార్డును అందించడం ఆనందం కలిగిస్తుంది అన్నారు.ఈఅవార్డు రావడంతో మరింత బాధ్యతలు పెరిగాయాన్నారు. జిజి కాలేజీలో ఎన్ఎస్ఎస్ కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించి నేటి వరకు తాను చేసిన సేవల పేపర్ కటింగ్ లను యూనివర్సిటీ ఆఫ్ టోలోసా కు పంపడంతో తనకు ఈ గుర్తింపు లభించింది అన్నారు.జిల్లాలో ఈ అవార్డు సాధించిన వ్యక్తిని తాను ఒక్కడినేనని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కోనేరు సాయికుమార్,అశోక్,షేక్ హుస్సేన్,పింకీ,కేశ్పల్లి రవి, సక్కి ప్రభంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో నిబంధనలు తప్పకుండా పాటించాలి

- ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ప్రతి ఆసుపత్రి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి
- ప్రైవేట్ ఆసుపత్రులలో ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలి
- ఆరోగ్య శ్రీ, సీఎం రిలిఫ్ ఫండ్ లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు
- ఆసుపత్రులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
- హెచ్.ఎం.ఎస్, వైద్య ఖర్చుల నియంత్రణ, పి.సి.పి.ఎన్.డి.టి, ఇతర యాక్ట్ లపై ప్రైవేట్ ఆసుపత్రుల ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో నిబంధనలు తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రైవేట్ డాక్టర్లు, ప్రైవేట్ హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ లకు బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన, శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వైద్య



రంగానికి సంబంధించి చట్టాల పట్ల ప్రైవేట్ ఆసుపత్రుల వారికి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, హాస్పిటల్ మేనేజ్మెంట్ సిస్టం (హెచ్.ఎం. ఎస్.), వైద్య ఖర్చుల నియంత్రణ, పిసి పి.ఎన్.డి.టి., క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, ఎంటిపీ యాక్ట్, ఐ.వి.ఎఫ్. సరోగసి నియమాలు పాటిస్తూ నాణ్యమైన సేవలు ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో సంబంధిత చట్టాలపై ట్రైనర్ల ద్వారా శిక్షణ అందిస్తున్నామని అన్నారు. మన వాహనాలకు ఏ విధంగా రిజిస్ట్రేషన్, లైసెన్స్ తీసుకుంటామో, అదే విధంగా ప్రైవేట్ ఆసుపత్రులు కూడా తప్పనిసరిగా వంద శాతం క్లినికల్ రిజిస్ట్రేషన్ యాక్ట్ క్రింద రిజిస్టర్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులు పాటించాల్సిన నిబంధనలు ప్రభుత్వం నిర్ణయిస్తుందని అన్నారు. ప్రతి ఆసుపత్రిలో వివిధ వైద్య సేవలకు వసూలు చేసే ఫీజుల వివరాలు, ధరల పట్టిక ప్రదర్శించాలని అన్నారు. నిరుపేదలకు ఎంపానెల్మెంట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల చికిత్స అందించాలని ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం అమలు చేస్తుందని, ఈ పథకం పట్ల అక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఒకే చికిత్సకు సీఎం రిలిఫ్ ఫండ్, ఆరోగ్య శ్రీ రెండు చోట్ల క్లెయిమ్స్ చేస్తున్నారని, ఈ పద్ధతి మారాలని అన్నారు. ఐ.వి.ఎఫ్ ఫర్టిలిటీ సెంటర్ నిర్వహణలో నిబంధనలు పాటించాలని అన్నారు. హైదరాబాద్ కేసులో టెస్ట్ ట్యాబ్ బేబి నుంచి మానవ రవాణా వరకు తప్పులు జరిగాయని, అటువంటివి నివారించేందుకు మనం నిబంధనలు పాటించాలని అన్నారు. ఫర్టిలిటి సెంటర్, ఐ.వి.ఎఫ్. క్లినిక్, జెనెటిక్ కౌన్సిలింగ్, నర్సింగ్ హెూమ్, దయాగ్నొస్టిక్, స్పీచ్ థెరపీ వంటి అనేక రకాల ఆసుపత్రులు వస్తున్నాయని, వీరందరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. స్పీచ్ థెరపీ పేరుతో అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, అక్కడ క్వాలిఫైడ్ వైద్యులు ఉన్నారా వంటి అంశాలు పరిశీలన చాలా అవసరమని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా పార్కింగ్ సౌకర్యం, అగ్ని ప్రమాదాల నివారణకు వాహనాలు వచ్చేలా ఫైర్ క్లియరెన్స్ ఉండాలని అన్నారు. హైదరాబాద్ లో ఓల్డ్ సిటీ లో అగ్ని ప్రమాదం కారణంగా ఒక ఇంట్లో మూడు తరాలకు చెందిన ప్రజలు మరణించారని, ఫైర్ సేఫ్టీ నిబంధనలను ఆసుపత్రులు తప్పనిసరిగా పాటించాలని, ఇందులో ఎటువంటి సడలింపు ఇవ్వడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు, టీబీ నియంత్రణలో ప్రైవేటు ఆసుపత్రులు తమ సహకారం అందిస్తున్నారని అన్నారు. ఆరోగ్యకరమైన ఖమ్మం జిల్లాను తయారు చేయడంలో ప్రైవేట్ ఆసుపత్రులు తమ సహకారం అందించాలని అన్నారు.





స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి.సి.పి.ఎన్.డి.టి, ఇతర చట్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఐ.ఎం.ఏ. జిల్లా అధ్యక్షులు డాక్టర్ కంభంపాటి నారాయణ మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులు ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లింపుపై హై కోర్టు స్టే ఇచ్చిందని, దీనిని మున్సిపాలిటీ లలో అమలు అయ్యేలా చూడాలని అన్నారు. చిన్న ఆసుపత్రులకు ఫైర్ సేఫ్టీ అంశంలో కొంత సడలింపు ఇవ్వాలని అన్నారు. అనంతరం ప్రైవేటు ఆస్పత్రుల నిర్వహణ పట్ల ప్రైవేట్ వైద్యులు అందించిన సూచనలు, సలహాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్ గౌడ్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ చందు నాయక్, డాక్టర్ వెంకట రమణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ, స్టేట్ టి.ఓ.టి. లు డాక్టర్ కల్పన తోరన్, ఎస్.ఎం.ఓ. డాక్టర్ మురారి రాజేంద్రప్రసాద్, డాక్టర్ నారాయణ మూర్తి, ప్రభుత్వ, ప్రైవేట్ గైనకాలాజిస్టులు, రేడియోలజిస్టులు, డాక్టర్లు, హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్లు, డెమో సుబ్రహ్మణ్యం, స్థాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్, డిపిఎం. దుర్గ, హెల్త్ ఎడుకేటర్ అన్వర్,



డిడిఎం. నాగరాజు, డిఎస్ఓ వేణు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగష్టు 20(నేటి శు భోదయ): బుధవారం స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ భవన్ నందు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం వినాయక్ నగర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూనమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి,పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంతిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ అతి చిన్న వయసులో దేశానికి ప్రధాని అయిన నాయకుడని, ఆయన కుటుంబం దేశం కోసం ప్రాణాలు అర్పించిందని దేశసేవ కోసమే వారి కుటుంబం అంకితమైందని ఆయన తెలిపారు.18 సంవత్సరాల వయసులోని యువతకు ఓటు హక్కు కల్పించి తమకు నచ్చిన ప్రజా ప్రతినిధిని ఎన్నుకునే హక్కు కల్పించిన నాయకుడని,అదే విధంగా ఐటి రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లమాత్మకంగా దేశ అభివృద్ధికి కృషి చేసిన నాయకుడని,అదే విధంగా గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశాలు బాగుంటాయి అని చెప్పిన గాంధీజీ



మాటలను నమ్మిన ఆయన గ్రామపంచాయతీలకే నేరుగా నిధులు ఇవ్వడం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని భావించి ఆర్టికల్ 73, 74 సవరణ ద్వారా నేరుగా గ్రామపంచాయతీలకే నిధులు అందించిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానిగా దేశ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని,రాజీవ్ గాంధీ తీసుకున్న సుదీర్ఘ నిర్ణయాల వలన ఈ రోజు దేశం ప్రపంచ స్థాయిలో అభివృద్ధిలో ముందుంది అని, దేశానికి ఐటీ రంగాన్ని అందించిన నాయకుడని రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన సంస్కరణ వల్లనే ఈరోజు దేశం అభివృద్ధి చెందుతుంది అని, యువతకు18 సంవత్సరాలలో ఓటు హక్కు కల్పించడం గాని, నేరుగా గ్రామ పంచాయతీలకు నిధులు అందించడం గాని రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయాలనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష,యాస్ సి సెల్ నగర అధ్యక్షులు వినయ్,అవిన్,ఎస్టీ సెల్ నగర అధ్యక్షులు సుభాష్ జాదవ్, లవంగ ప్రమోద్,రాజేంద్రప్రసాద్,బంటు బలరాం,అపర్ణ,ఆదే ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మించండి

### నాలుగు ప్రాంతాల్లో విద్యుత్ సమస్య తీవ్రం

### 40 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఫేజ్-1 ను ఫేజ్-3కి మార్చాలి

### నాలుగు చోట్ల నూతన విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మించాలి

### విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటిని కోరిన ఎమ్మెల్యే నసీర్



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి సమస్యకూ శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే నసీర్ తీవ్ర కృషి చేస్తున్నారు. దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలను వేధిస్తోన్న మురుగు, విద్యుత్ వంటి సమస్యల పరిష్కారానికి ముందడుగు వేశారు. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే నసీర్ బుధవారం వెలగపూడి సచివాలయంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను ప్రత్యేకంగా కలిశారు. నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల గురించి వినతిపత్రం అందజేశారు. స్థానిక పొత్తూరివారితోట, మణిపురం బ్రిడ్జి వద్ద, రాజీవ్ గృహకల్ప, శారదా కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వివరించారు. 40 ఏళ్ల క్రితం ఆర్ డీఎస్ఎస్ పథకం కింద ఫేజ్-1 విద్యుత్ లైన్లు నిర్మించారని, ప్రస్తుతం ఇవన్నీ శిథిలావస్థకు చేరాయని తెలిపారు. అప్పటికీ ఇప్పటికీ జనాభా పెరగడంతో విద్యుత్ వినియోగం పెరిగిందని చెప్పారు. ఈ కారణంగా తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని, ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ పొత్తూరివారితోట, మణిపురం బ్రిడ్జి వద్ద, రాజీవ్ గృహకల్ప, శారదా కాలనీ ప్రాంతాల్లో ఫేజ్-3 నూతన సబ్ స్టేషన్లు నిర్మించాలని కోరారు. తద్వారా విద్యుత్ అంతరాన్ని నివారించవచ్చని మంత్రి గొట్టిపాటి రవి దృష్టికి తీసుకొచ్చారు. అదే విధంగా విద్యుత్ వైర్లు కూడా శిథిలావస్థకు చేరుకున్నాయని, దీంతో తరచూ తెగిపడిపోతున్నాయని తెలిపారు. వీటిని కూడా మార్చాలని కోరారు. ఆయా సమస్యల పరిష్కారంపై మంత్రి గొట్టిపాటి సానుకూలంగా స్పందించారు.

# తూత నాగమణి చిత్రపటానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

### కుటుంబానికి అండగా బిఆర్ఎస్ పార్టీ

### 5లక్షల రూపాయల చెక్కును కుటుంబానికి అందజేసిన జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు,ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వర రావు



భద్రాచలం, ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ఉద్యమ కారిణి తూత నాగమణి దశదిన కర్మలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, భద్రాద్రి కొత్తగూడెం



జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు, అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, ఉప్పల వెంకటరమణ, దిండిగల రాజేందర్, తదితర నేతలతో కలిసి పాల్గొని తూత నాగమణి చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుటుంబానికి అందజేయమని పంపిన 5లక్షల రూపాయల చెక్కును కుటుంబసభ్యులకు అందజేశారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో నాగమణి చేసిన కృషి మరువలేనిదనీ, అక్కచెల్లెమ్మలందరికీ ఆమె ఆదర్శమని, తెలంగాణ కోసం ఎంతో కష్టపడ్డారని, వారి చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. ఆశయమనేదు గొప్పదని ఆ ఆశయం కోసం కొట్లాడినవారు గొప్పవాళ్ళని, ఆ గొప్పవాళ్ళల్లో మన నాగమణి అక్క ఉన్నారనీ చరిత్రలో నిలిచిపోతారనీ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మాట్లాడుతూ నాగమణి ప్రతి ఉద్యమంలో ముందుండేవారనీ, పోరాటాలే తెలంగాణను తెచ్చాయని. ఇలాంటి ఉద్యమ నాయకురాలు వల్ల మన కల నెరవేరిందనీ అన్నారు. మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ నాగమణి లేకపోవడం పార్టీకి చాలా పెద్ద లోటు, కానీ ఆమె చేసిన సేవలు కొత్త తరాలకు ప్రేరణగా నిలుస్తాయనీ. బిఆర్ఎస్ పార్టీ తరఫున కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మెర రామ్మూర్తి, పగడాల నరేందర్, రావు జోగేశ్వర రావు, దొడ్డ రమేష్, కాపు సీతాలక్ష్మి, సింధు, రాజు గౌడ్, సున్నం నాగమణి, దారా యుగంధర్, అంకత ఉమా మహేశ్వరరావు, డాక్టర్ భూక్యా ప్రసాద్, మోహన్ రెడ్డి, రావుల శ్రీను, జలగం వాసు, గాజుబోయిన ఏసుబాబు, బుడే, పాకనాటి శ్రీను, నారం శేఖర్, మండవ సత్య, గుమ్మడపు విష్ణు, వల్లేపు నాగేశ్వరరావు, కుకలకుంట కిషోర్, భారత రాంబాబు, అనుదీప్, వేంపాటి భారత్, అబ్దుల్ జిన్నా, కునుసోతు చిట్టిబాబు, యాట్ల వెంకమ్మ, నల్లపు నాగేంద్ర రావు, శ్రీను, రాజు, తదితరులు ఉన్నారు.



## ఉచిత వైద్య శిబిరని అభ్యుదయ నగర్ కాలనీ వాసులు వినియోగించుకోవాలి:నరేందర్ బాబు



రాజేంద్రనగర్,ఆగస్టు20(నేటి శుభోదయ): కార్పొరేట్ వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ఉచిత వైద్య శిబిరం ఎంతగానో పడుతుందని సోషల్ వర్కర్ నరేందర్ బాబు తెలిపారు.బుధవారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అభ్యుదయ నగర్ కాలనీ పంచత్వ పార్క్‌లో ప్రతి గురువారం (ఉదయం,సాయంత్రం)ఉచిత ఆరోగ్య శిబిరం మెడిలైఫ్ వైద్యులు నిర్వహించడం జరుగుతుందన్నారు.అయితే మెడిలైఫ్ నుండి డాక్టర్ మహబూబ్ ఫోన్ చేసి సందేశాన్ని స్థానిక ప్రజలకు చెరవేయమని కోరడం జరిగిందని అభ్యుదయ నగర్ కాలనీ సోషల్ వర్కర్ నరేంద్ర బాబు తెలిపారు.అందుకు అభ్యుదయ నగర్ కాలనీ వాసులు ముందుకు వచ్చి తమ ఆరోగ్య సమస్యలను వైద్యుల పర్యవేక్షణలో మందులు తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు ఆయన తెలిపారు.

## గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులు నిర్దేశిత గడువు



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులు నిర్దేశిత గడువు మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ జరిగేలా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం కమిషనర్ ఉద్యోగనగర్, విజయపురికాలనీ, విద్యా నగర్, నవభారత్ నగర్ లలో పర్యటించి అభివృద్ధి పనులను, పొన్నూరు రోడ్ లో రోడ్, డ్రైన్ ఆక్రమణల తొలగింపుని పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ ల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువు మేరకు పూర్తీ చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పనులు జరిగే సమయంలో ఎమినిటి కార్యదర్శులు తప్పనిసరిగా అక్కడే పర్యవేక్షణ చేయాలన్నారు. పార్క్ లలో పచ్చదనం పెంపుతో పాటు, వాకింగ్ ట్రాక్ ల్లో నీరు నిల్వకుండా ముందస్తు డ్రైనేజి ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పొన్నూరు రోడ్ లో డ్రైన్, రోడ్ ఆక్రమణల తొలగింపుని పరిశీలించి, ఇప్పటికే పలు దఫాలుగా ఆక్రమణదారులకు నేరుగాను, మీడియా ద్వారాను స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించుకొని సహకరించాలని తెలిపామన్నారు. కాని కొందరు ఆక్రమణదారులు రోడ్లు, డ్రైన్లను యదేచ్ఛగా ఆక్రమణ చేసుకొని, ట్రాఫిక్, మురుగుపారుదలకు ఆటంకాలు కల్గిస్తున్నారన్నారు. ఆక్రమణల తొలగింపులో రాజీ లేదని, వాటిని నూరు శాతం తొలగిస్తామని స్పష్టం చేశారు. స్వచ్ఛందంగా తొలగించుకోకుంటే జరిగే నష్టానికి వారే భాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. పర్యటనలో సిటి ప్లానర్ రాంబాబు, డిఈఈ శ్రీనివాస్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పి.సత్య నారాయణ కూతురు వివాహానికి పుస్తె మెట్టెలు అందిచిన వట్టినగులపల్లి

### మాజీ సర్పంచ్ జి.స్వరూప నగేష్ యాదవ్.



రాజేంద్ర నగర్,ఆగస్టు20(నేటి శుభోదయ): పేదింటి ఆడ కూతురు వివాహానికి తలిదండ్రుల ఇబ్బందులను చూడలేక నావంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని వట్టినగులపల్లి మాజీ సర్పంచ్ జి.స్వరూప నగేష్ యాదవ్ తెలిపారు.బుధవారం నార్సింగి మున్సిపాలిటీ,గ్రామం వట్టినగులపల్లి మాజీ సర్పంచ్ జి.స్వరూప నగేష్ యాదవ్ పేదింటి ఆడబిడ్డ పెళ్లి కోసం ముందుకు వచ్చి అదే గ్రామానికి చెందిన పి.సత్య నారాయణ కూతురు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేయడం జరిగిందన్నారు.అంతే కాకుండా ఇకముందు ఎవరికైనా సహాయ సహకారాలు అందించాలంటే నన్ను సంప్రదించాలని ఆమె సూచించారు.

## ఆపదలో ఆదుకుంటున్న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్

### శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ 6,95,000/-బీమా చెక్కు అందజేత




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 20(నేటి శుభోదయ): నిజామాబాద్ జిల్లా ఇందాల్వాయి మండలం అన్సంపల్లి గ్రామానికి చెందిన సింగం సాయరెడ్డి 3 సంవత్సరాల క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ రఘుపతి దగ్గర పాలసీ తీసుకోవడం జరిగింది,తరువాత అనారోగ్య కారణాల వల్ల మృతి చెందడం జరిగింది.వారి కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ 6,95,000/- రూపాయలను ఇందాల్వాయి ఎస్సై సందీప్ ద్వారా నామిని అయినటువంటి భార్య సింగం రాజవ్వ కు అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో డి జి యం సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి జీవిత భీమా ఉండాలి అని భీమ యొక్క ప్రాముఖ్యతను సవివరంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి యం నగేష్,భీంగల్ బ్రాంచ్ మేనేజర్ హరికృష్ణ,నిజామాబాద్ బ్రాంచ్ మేనేజర్ అనిల్,ఎంప్లాయిస్ జైపాల్,ప్రభాకర్,మహేష్,రంజిత్, సంజీవ్,డెవలప్మెంట్ ఆఫీసర్స్ శెనిషెట్టి రఘుపతి,నరేష్, సేల్సేఆఫీసర్స్ డి.గంగాధర్, ప్రభాకర్, సుదర్శన్, నాగరాజుగ్రామ ప్రజలు ప్పాల్గొన్నారు.

## ఇండోర్ స్టడీ టూర్ కు కేఎంసి పాలకవర్గం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ ఆధ్వర్యంలో పాలకవర్గ ప్రతినిధులు ఇండోర్ నగరానికి స్టడీ టూర్‌కి బుధవారం వెళ్లారు. 20 నుండి 23 వరకు పర్యటన లో పారిశుధ్యం, వ్యర్ధ నిర్వహణ, పట్టణ అభివృద్ధి విధానాలు, స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల అమలు వంటి అంశాలను అధ్యయనం చేయడానికి ఈ పర్యటన చేపట్టారు. ఇండోర్ నగరం స్వచ్ఛ భారత్ సర్వేక్షణలో వరుసగా అగ్రస్థానంలో నిలుస్తుండటంతో, అక్కడి మోడల్‌ని పరిశీలించి ఖమ్మం నగర అభివృద్ధిలో అనుసరించాలని మేయర్ భావిస్తున్నారు. ఈ పర్యటనలో మొత్తం 75 మంది సభ్యులు వెళ్లారు.




## సమాజమే దేవాలయం పేదల సంక్షేమమే సంతృప్తి




పులిచెర్ల, ఆగష్టు 20,(నేటి శుభోదయ) :సమాజమే దేవాలయం పేదలను ఆదుకోవడంలో ఉన్న సంతృప్తి మరి ఎక్కడ ఉండదని తిరుపతి జిల్లా పంచాయతీ అధికారిణి సుశీల దేవి అన్నారు. పి పోర్ లో భాగంగా నక్కల కాలనీ నీ దత్తత తీసుకున్న రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల సారధ్యంలో తిరుపతి జిల్లా,తిరుపతి రూరల్ మండలం నక్కల కాలనీ వాసులకు శుద్ధమైన మంచినీరు కోసం ఏర్పాటు చేసిన నీటి వసతి కుళాయిలను.. డిపిఓ సుశీల దేవి ప్రారంభించారు ఈ సందర్భంగా రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా. పి ఫోర్. లో భాగస్వాములు అవ్వడం నక్కల కాలనీ దత్తత తీసుకోవడం ఆనందంగా ఉందని, ఈ కాలనీ ని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతామన్నారు,కాలనీలో మంచినీరు కుళాయిల ద్వారా రావడంతో ప్రజలు ముఖ్యంగా మహిళలు ఎంతో సంతోషపడ్డారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ కాలనీ దత్తత తీసుకున్న రమేష్ నాథ్ కు ఎంతో రుణపడి ఉంటామని అన్నారు.



## తెనాలి శ్రావణ్ కుమార్ వైసీపీ పార్టీ రాజధాని నేతలు అమరావతి రాజధాని వరదతో మునిగిపోయాయి అని గగ్గోలు పెడుతున్నారు...

### గుంటూరు...టీడీపీ ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ,తెనాలి శ్రావణ్ కుమార్ పీసీ




నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి రాంబాబు వరదలతో మునిగిపోయిందని చెప్పే అంబటి రాంబాబు కి.నీటిని ఎలా కొలుస్తారో తెలియని వ్యక్తుల కూడా మాట్లాడటం చూస్తే సిగ్గుపడాల్సి న విషయం... నాడు అమరావతి రాజధాని కోసం అసెంబ్లీ సాక్షిగా వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఎందుకు ఒప్పుకున్నాడు, తరవాత5సం. లు ఎలా పాలించారు అని ప్రశ్నించారు... దేశంలో వరదలు వస్తే మునిగకుండా వుందా అని ప్రశ్నించారు, కానీ అమరావతి నిర్మాణంలో ఎన్నో ప్రణాళికలు సిద్ధం చేసి చాలా చర్యలు చేపట్టారు... కొండవీటి వాగు, పాలవాగు, చెల్లా వాగు ద్వారా వచ్చే వరద నీరు సజావుగానే వెళ్లిపోయాయి... వైసీపీ పీకల లోతు అవినీతిలో మునిగిపోయారు కాబట్టి అమరావతి పై బురద చల్లడమే ధ్యేయంగా పని చేస్తున్నారు... జగన్మోహన్ రెడ్డి, అంబటి సోదరులకు2024లో ప్రజలు బుద్ది చెప్పినా వారి తీరు మారలేదు... అమరవతిపై విషప్రచారాలు చేయడం నాటి నుండి నేటి వరకు మానలేదు... ప్రజలు బుద్దిచెప్పి బయటకు పంపినా వరదల పేరుతో ప్రజలలోకి వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారు... మహారాష్ట్ర, ముంబై లలో వర్షాలతో మునిగిపోయాయి అదికూడా చెప్పి ప్రచారం చెయ్యండంటు ఎద్దేవా చేశారు... ఒక్కరోజులో పొన్నూరు, చేబ్రోలు లలో240మిల్లి లీటర్ల వర్షం కురిసింది... వారి చేతిలో ఉన్న పేపర్, చానల్స్ ద్వారా విష ప్రచారాలు చేయడం వైసీపీ పరిపాటిగా మారిపోయాయి... వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రకృతి సహజంగా సంపదను కన్ను మిన్ను కనకుండా దోచుకొని నేడు విచిత్రంగా మాట్లాడుతున్నారు... అంబటి సోదరులు గుంటూరు ఛానల్ పై ఇప్పుడు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు... మీరు అధికారంలో ఉన్నప్పుడుగుంటూరు ఛానల్ కి ఒక్క పైసా పని చేసారా అని ప్రశ్నించారు... అమరావతి కొండవీటి వాగు నీళ్ల పొన్నూరు నియోజకవర్గ లోకివాడిలారని అంటున్న అంబటి సోదరులు తెలియని విషయాలు చాలా వున్నాయి... కొండవీటి వాగు నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కృష్ణా నదికి పంపిన సంగతి చూడలేదేంమో అని ఎద్దేవాచేశారు... అంబటి సోదరులు ఈ మధ్యన ఎమ్ అనే అక్షరం తెగ మాట్లాడుతున్నారు... యమ్ అంటే వారి పేటెంట్ దేనికంటే మర్దర్లు, మనిలు,మోసాలు చేయడం అంబటి సోదరులకు అలవాటు... గుంటూరు జిల్లాలో నేటివరకు 240శాతం వర్ష పాతం నమోదయింది... నంబూరు గ్రామం వరదలతో మునిగి పోయిందని గగ్గోలు పెడుతున్నారు కారణం తెలుసా మీకు... నంబూరు గ్రామంలో మీ మాజీ వైకాపా ఎమ్మెల్యే రోశయ్య వేసిన వెంచర్ మూలంగా మునిగిపోయింది... వందలాది మంది వినియోగదారుల మోసం చేసి అపార్ట్మెంట్స్ కట్టి అమ్ముకొంటున్న సంగతి గుర్తుందా... రాజకీయాల కోసం మేము బ్రతకడంలేదు ప్రజా సేవకు మాత్రమే రాజకీయాలు చేస్తున్నామని అన్నారు... తెనాలి శ్రావణ్ కుమార్ ఎస్సి ఎమ్మెల్యే పైనే ఎట్రాసిటీ కేసు పెట్టిన ఘనత వైసీపీ అధినేత కె దక్కింది... రాబోయే రోజుల్లో అంబటి సోదరులు, వైకాపా నాయకులు దోచుకున్న డబ్బులు మొత్తం బయటకు లాగుతాం అని హెచ్చరించారు... టీడీపీ పార్టీపై బురదజల్లడమే ధ్యేయంగా పనిచేస్తున్నమీరు కూడా నీతి మాటలు చెబుతున్నారా?... అంబటి సోదరులపై రాబోయే రోజుల్లో సాక్షాధారాలతో వారి బాగోతాలు సీరియల్ వారిగా బయట పెడతానని హెచ్చరించారు...

## బుద్ధ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



పులిచెర్ల, ఆగష్టు 20,(నేటి శుభోదయ) :మదనపల్లి బుద్ధుని కొండలో జరిగే బౌద్ధ సమ్మేళన కార్యక్రమానికి బుద్ధిస్టులు, అంబేద్కరిస్టులు సమాజ హితం కోరే కుల సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు కోరారు. పాలకుంట శ్రీనివాసులు నేడు పీలేరులో బాస్ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో మదనపల్లి బుద్ధుని కొండలో దక్షిణాది రాష్ట్రాల బహుజన నాయకులు మరియు తెలంగాణ ,కర్ణాటక ,తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన బౌద్ధ భిక్షువులతో బౌద్ధ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించి నూతన బుద్ధుని విగ్రహాన్ని పునప్రతిష్టిస్తారని,ఈ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షులు చిదంబరం పార్లమెంట్ సభ్యులు తోల్ తిరుమావలవన్ తో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి బహుజన నాయకులు మరియు బౌద్ధ బిక్షువులు హాజరవుతున్నారనిలి కావున బౌద్ధ సమ్మేళన కార్యక్రమానికి బుద్ధిస్టులు, కుల సంఘ నాయకులు, అంబేద్కర్ వాదులు పెద్ద సంఖ్యల హాజరై జయప్రదం చేయవలసిందిగా పాలకుంట శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు ముల్లంగి గురవయ్య,గుండ్లూరి రవీంద్ర, వంగిమళ్ళ గురునాథ,సతీష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమైక్యత సమగ్రత కోసం కృషిచేసిన మహానీయుడు రాజీవ్ గాంధీ

### మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహా



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 20:): మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహ మాట్లాడుతూ.... స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని నివాళులు అర్పించడం జరిగింది అయన చేసిన సేవలు గుర్తు చేసుకోవడం జరిగింది రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించింది. కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు. దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం ఘనత అతనికే చెందుతుంది. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించాడు. శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశాడు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారు అని మండల నాయకులు గుర్తు చేసుకున్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో కొనసాగుతున్న నాలుగవ రోజు పిజి పరీక్షలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 20(నేటి శుభోదయ): తెలంగాణ యూనివర్సిటీలో నాలుగవ రోజు జరిగిన ఎం.ఏ/ ఎం.కాం/ ఎం.ఎస్సీ / ఎంబీఏ/ ఎల్.ఎల్.బి /ఇంటగ్రేటెడ్ పీజీ కోర్సుల రెండవ,నాల్గవ సెమిస్టర్ పరీక్షలకు ఉదయం 2429 మంది విద్యార్థులకు గాను 2297 మంది విద్యార్థులు హాజరైనారు 132 మంది విద్యార్థులు గైరాజరు.మధ్యాహ్నం జరిగిన బి.ఎడ్/ బి.పి.ఎడ్ పరీక్షకు 1381 మంది విద్యార్థులకు గాను 1322 మంది విద్యార్థులు హాజరైనారని 59 మంది విద్యార్థులు గైరాజరైనారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.

## వేగం కన్నా ప్రాణం మిన్న




పులిచెర్ల, ఆగష్టు 20 ,(నేటి శుభోదయ) : చిత్తూరు జిల్లా సోమల మండలం నంజంపేట జిల్లా ఉన్నత పాఠశాలలో సోమవారం ఎస్సై శివశంకర్ పాఠశాల విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సై విద్యార్థులకు మైనర్ పిల్లలు వాహనాలు నడపడం గంజాయి సైబర్ నేరాలు రేష్ డ్రైవింగ్ బాల్యవివాహాలు ఇలాంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఏం.పి.పి!కారం లక్ష్మీ,పోన్ కాల్ కి స్పందించిన జిల్లాకలెక్టర్ దినేష్ కుమార్



వి.ఆర్.పురం, ఆగస్టు 20(నేటి శుభోదయ ప్రతినిధి)ముంపు మండలాల్లో వరద సమస్యలు పరిష్కరించాలని, తక్షణమే నాలుగు మండలాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో బోట్లు ఏర్పాటు చేయాలని,వి ఆర్ పురం మండలానికి ఇన్చార్జి తహసిల్దారును నియమించాలని జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడిన వి.ఆర్ పురం మండల ఎం.పి.పి. కారం లక్ష్మి,మీడియాకు వివరించారు.తక్షణమే స్పందించిన కలెక్టర్ 21 తారీకు నుంచి అన్నీ ప్రాంతాల్లో బోట్లు ఏర్పాటు చేస్తామని, హామీ ఇచ్చారన్నారు.వి.ఆర్.పురం, మండలంలో అధికారులను అప్రమత్తం చేస్తామని హామీ ఇచ్చారని ఏం.పి.పి.కారం లక్ష్మీ, వివరించారు. స్పందించిన కలెక్టర్ గారికి విఆర్ పురం మండలం ఎం.పి.పి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన మణికొండ కాంగ్రెస్ నాయకులు:ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




రాజేంద్ర నగర్,ఆగస్టు20(నేటి శుభోదయ): ముఖ్య మంత్రి రేవతి రెడ్డి తీసుకుంటున్న విధి విధానాలు నచ్చక కాంగ్రెస్ పార్టీ వీడి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.బుదవారం మాజి మంత్రి ప్రస్తుత మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,రాష్ట్ర యువ నాయకుడు,రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లొళ్ల కార్తీక్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకొని కాంగ్రెస్ పార్టీలో పడుతున్న బాధలను బరించ లేక బి అర్ ఎస్ పార్టీలో చేరడం జరిగిందని ఆమెతో సూచించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ స్థానిక సీనియర్ నాయకులు,యువ నాయకులు,మహిళా నాయకురాళ్ళు తదితరులను పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగిందని తెలిపారు.మణికొండ కాంగ్రెసు పార్టీ మైనారిటీ సీనియర్ నాయకుడు మొహమ్మద్ దస్తగిరి,మణికొండ కాంగ్రెసు పార్టీ మైనారిటీ విభాగపు జాయింట్ కార్యదర్శి నాయకుడు మొహమ్మద్ మోసిన్,స్థానిక మైనారిటీ నాయకులు మొహమ్మద్ రియాన్,మొహమ్మద్ షాయాన్ తదితరులు భారత రాష్ట సమితి పార్టీలో చేరడం జరిగినదని మణికొండ మునిసిపాలిటీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ తెలిపారు.

## మామిడికాయల వివరాలు సరిచూసుకోండి

### నేడు కావేటిగారిపల్లెలో గ్రామసభ

పులిచెర్ల, ఆగష్టు 20,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కావేటిగారిపల్లి గ్రామ సచివాలయంలో మామిడికాయల వివరాలను సరిచూసుకొనేందుకు గ్రామ సభ నిర్వహిస్తున్నట్టు వ్యవసాయ సహాయకురాలు వేదవతి తెలిపారు. ఈ గ్రామ సభలో కావేటిగారిపల్లి, పోశంవారిపల్లి,రాయవారిపల్లి, ఎల్లంకివారిపల్లి పంచాయతీ పరిధిలో రాంపులకు,ఫ్యాక్టరీలకు మామిడికాయలు తరలించిన రైతులు వాటి వివరాలను సరిచూసుకోవచ్చునని, రైతులు తమ ఆధార్ కార్డు,బ్యాంకు పాసు పుస్తకము తీసుకొని గ్రామ సభకు రావాలని ఆమె కోరారు.

## శ్రీశ్రీశ్రీ ఈదమ్మ పోచమ్మ దేవాలయంలో ఘనంగా శంకు పూజ



రాజేంద్రనగర్ ఆగస్టు 20(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ గ్రామంలో కొలువై ఉన్న అతి పురాతనమైన శ్రీశ్రీశ్రీ ఈదమ్మ, పోచమ్మ,దేవాలయంలో శంకు పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.అమ్మవార్ల దేవాలయ నిర్మాణానికి సంబంధించిన శంకు పూజ కార్యక్రమాలు బుధవారం,వేద పండితులు శ్రీశ్రీశ్రీ రేవల్ల రాజుశర్మ నిర్వహించారు.ఈ మహోత్తర కార్యక్రమానికి వెసేల్ల గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత శివానంద్ రెడ్డి,దయానంద్,మైలార్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ ప్రతినిధి జయప్రకాష్,మాజీ కౌన్సిలర్ దయానంద్,అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్,డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు జీ.బాబురావు రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నేతలు లలిత్ వర్రీ,రగడంపల్లి శ్రవణ్,పెండ్యాల శ్రీధర్, రజినీకాంత్ గౌడ్,దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామస్థులు చుట్టుపక్కల కాలనీలు, బస్తిల వాసులు,పేద్ద సంఖ్యలో పాల్గొన్నారు.శంకు పూజ అనంతరం మహిళలు మంగళ హరతులు పట్టారు.అనంతరం దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.







## ఖమ్మం ఐడిఓసి లో కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ని కలిసిన

### వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్



ఖమ్మం, నేటి శుభోదయ ::: సమీకృత జిల్లా కార్యాలయం సముదాయం ఖమ్మం నందు బుధవారం వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ని కలిసి వైరా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులపై చర్చించి త్వరగతిన పెండింగ్ పనులను మంజూరు చేయించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గంలో రైతాంగానికి యూరియాని కొరత లేకుండా అందించాలని కోరడం జరిగింది. దానికి వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొణిజర్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, కొణిజర్ల సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్ తదితర పాల్గొన్నారు.



## గణేష్ ని మండపాల వద్ద సీసీ కెమెరాలు ఉండాలి

### ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు.
### గణేష్ ని నవరాత్రుల సన్నాహక సమావేశం.
### గణేష్ నిమజ్జనాలు చెప్పిన టైంలో జరగాలి.
### రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటాం.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 20: యాచారం మండలం లోని గణేష్ ని నవరాత్రుల సమావేశ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు మాట్లాడుతూ, గణేష్ ని పండుగ "ఏ కులానికో ఏ మతాన్నికో" సంబంధించింది కాదు, అందరూ కలిసి సమస్యలు రాకుండా, మతసామరస్యాన్ని పాటించాలి. గణేష్ ని మండపం వద్ద జాగ్రత్తలు పాటించాలి, కరెంటు వాడే విషయంలో ప్రమాదాలు చాలావరకు జరుగుతున్నాయి,వాటిని ముందుగా కరెంటు డిపార్ట్మెంట్ వాళ్లకి చెప్పి సహాయం తీసుకోవాలి, క్వాలిటీ ఉన్న వైర్లను వాడాలి అన్నారు. మండపం వద్ద అఖండ దీపం పెట్టేముందు,బియ్యం,మట్టికానీ, దీపానికి ఇరువైపులా ఉంచి అగ్ని ప్రమాదం జరగకుండా చూసుకోవాలి అన్నారు. యువత ముందుకొచ్చి గణేష్ ని మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలి, మైకులు డిజె సౌండ్లు ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి అన్నారు, ఉత్సవాల సందర్భంగా ఫ్లెక్సీలు పెడితే,వాటి వల్ల ఎలాంటి గొడవలు జరిగిన ఫ్లెక్సీ పెట్టినవాళ్లే బాధ్యులవుతారు అని తెలిపారు, యాచారం మండలంలోని గ్రామాలలో నవరాత్రులు అయిపోయేంతవరకు,బెల్టు షాపులు బందు చేసే విధంగా చర్యలు తీసుకుంటాము, మండపాల వద్ద కరెంటు వాడే విషయంలో అప్రమత్తంగా ఉండాలి, మండపం లోపల కరెంట్ ఫిట్ చేసే ముందు, వెల్డింగ్ వైరు,వాడకుండా ప్లాస్టిక్, సుతిలి,లాంటి వస్తువులను వాడాలి అని గుర్తు చేశారు. సీసీ కెమెరాలను వాడటం ఎంతో ఉత్తమం అని అన్నారు, ఈ కార్యక్రమంలో యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి, గ్రీన్ ఫార్మాసిటీ సీఐ సత్యనారాయణ, ఎంపీడీవో రాధా రాణి, డిప్యూటీ తాసిల్దార్ కే కీర్తి సాగర్, ఎంపీఓ శ్రీలత, విద్యుత్ శాఖ నుంచి చారి,యాచారం ఎస్ఐ మధు,ఎస్ఐ సత్యనారాయణ, యాచారం మండలంలోని అన్ని గ్రామాల యువజన సంఘాల బాధ్యులు,యువత,వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శివంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలకి పిఎచ్ డి పట్టా ప్రధానం



రాజేంద్ర నగర్,ఆగస్టు 20(నేటి శుభోదయ): శివంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయురాలురూపాదేవికి ఉస్మానియా యూనివర్సిటీ నుండి పిఎచ్ డి పట్టా ప్రధానం చేయడం జరిగింది.ప్రముఖ హిందీ రచయిత రాజేంద్ర యాదవ్ కథాసాహిత్యం పై పరిశోధన చేసి థీసెస్ సమర్పించినందుకు గాను వారికి పిఎచ్ డి పట్టా లభించింది.ఆగస్టు 19వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన 84వ స్నాతకోత్సవ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్,ఉస్మానియా యూనివర్సిటీ చాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ,వైస్ చాన్సలర్ ప్రో. కుమార్ మొలుగారం సమక్షంలో ముఖ్యంగా అతిథి ఐఎస్ఆర్ఓ చైర్మెన్ డాక్టర్ వి నారాయణన్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా పుచ్చుకోవడం జరిగిందన్నారు. రూపాదేవికి పిఎచ్ డి పట్టా అందుకోవడం పట్ల పాఠశాల సిబ్బంది,కుటుంబసభ్యులు,బంధు మిత్రులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.



## ఇచ్చిన మాట ప్రకారం!..

### రాష్ట్రంలోప్రజలు మెచ్చిన పాలన సాగుతుంది!..



### జెడ్పీ.టి.సి, వాళ్ళ రంగారెడ్డి!..

వి.ఆర్.పురం,ఆగస్టు20(నేటి శుభోదయ ప్రతినిధి): ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో స్త్రీశక్తి పథకంతో మహిళలకు ఆర్థిక భరోసా భద్రత కూటమి ప్రభుత్వం కల్పిస్తుందని, ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నా, ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, పథకాలు అమలు చేయడంలో,రాష్ట్రాభివృద్ధికి ఎంతో ముందు చూపుతో కష్టపడి పని చేస్తున్నారని, తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు, జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి, స్పష్టంచేశారు. బుధవారం నేటి శుభోదయ ప్రతినిధితో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు, జెడ్పీ.టి.సి,మాట్లాడుతూ ,గతప్రభుత్వ చేసిన నిర్వాహానికి, కూటమిప్రభుత్వం ఆచితూచి అడుగులు వేస్తూ అభివృద్ధి, సంక్షేమం, రెండుకళ్ళుగా పాలన సాగుతుందని వారు వివరించారు. ఇచ్చినహామీలు అమల్లోభాగంగా మహిళలకు రాష్ట్రంమొత్తం ఉచిత ప్రయాణం కల్పించారని, వారు చెప్పారు.విజనిజం కలిగిన గొప్ప నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని! ఆయన ఆలోచన, ఆయనముందు చూపు, రాబోవు కాలంలో అద్భుతంగా ఉంటుందని, వారు స్పష్టంచేశారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం తనదైన శైలిలో పాలన సాగుతోందని,వారు వివరించారు. ఉచిత సూపర్ సిక్స్ హామీల్లో ఉచిత బస్ ప్రయాణమైన శ్రీశక్తిపథకం ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,ప్రారంభించడం ఈ కూటమిప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రిపరెన్స్ ఇస్తుంధని వారు చెప్పారు.తల్లికి వందనం,నెలకు 4000/ పెన్షన్, ఉచిత బస్ ప్రయాణం,అన్నదాత సుఖీభవ,ఉచిత గ్యాస్,ఇలా ఒక్కొక్కటిగా పథకాలు అమలు చేస్తూ ప్రజల మన్నలు కూటమి ప్రభుత్వం పొందుతుందని,వారు పేర్కొన్నారు.రంపచోడవరం నియోజకవర్గంలో శాసన సభ్యురాలు మిరియాల శిరీషదేవి, సంత్సరకాలంలోనే, పేదల పక్షపాతిగా ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారని వారు వివరించారు. నిన్నగాక మొన్న పులివెందులలో జరిగిన జెడ్పీ.టి.సి, ఎన్నికల్లో మూడు దశాబ్దాల తర్వాత స్వేచ్ఛగా ఓట్లు వేశారని వారు చెప్పారు.ఎక్కడా అవినీతికి ఆస్కారం లేకుండా కూటమి ప్రభుత్వం అద్భుతమైన పాలన అందిస్తుందని ఆయన నేటి శుభోదయ ప్రతినిధితో వారు సుదీర్ఘ రాజకీయ అనుభవాలు పంచుకున్నారు.





## మహేశ్వరంలో ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహణ

### ముఖ్య అతిథిగా ఎంపీడీఓ శైలజా రెడ్డి




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 20:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కేంద్రంలో.. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో బుధవారం "ఉల్లాస్" ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి కోర్సు సమన్వయకర్త మరియు మండల విద్యాధికారి శ్రీ కస్నా నాయక్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా ఎంపీడీఓ శైలజా రెడ్డి , మండల సహాయక ప్రాజెక్ట్ మేనేజర్ (ఏపిఎం) సంతోష్, హాజరయ్యారు. సమావేశంలో ఉపాధ్యాయులు, వివో ఏ లు పాల్గొన్నారు. వయోజన విద్యను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ అక్షరాస్యత సమాజ అభివృద్ధికి పునాది అని, వయోజన విద్య ద్వారా ఆర్థిక-సామాజిక స్థితిగతులు మెరుగుపడతాయని వివరించారు. "ఉల్లాస్" కార్యక్రమం పెద్దల్లో విద్యపై ఆసక్తి పెంచి, వారిని సజాగ్రత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఎంపీడీఓ శైలజా రెడ్డి మాట్లాడుతూ....గ్రామీణ ప్రాంతాల్లో వయోజన విద్యను ప్రోత్సహించడం ద్వారా సాక్షర సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అలాగే, అక్షరాస్యత ప్రతి కుటుంబం అభివృద్ధికి దారి చూపే కాంతి అని అన్నారు.కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ విఎల్ ఆనంద్ కుమార్, మరియు పి మహేష్, శిక్షణా సదస్సును నిర్వహించారు. చివరగా పాల్గొన్న ఉపాధ్యాయులు, సిబ్బంది తమ అనుభవాలను పంచుకోగా,విద్యా శాఖ అధికారులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# ఈ వారంలోనే యూరియా సరఫరా చేయాలి

### కేంద్ర రసాయనాలు ఎరువులు మంత్రిత్వ శాఖకు మంత్రి తుమ్మల విజ్ఞప్తి
### టి బిజేపి చీఫ్ రామచంద్ర రావు వ్యాఖ్యలు అవగాహనరాహిత్యం
### సవాళ్లు కాదు సమస్య పరిష్కారం చేయాలి



హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఇతర రాష్ట్రాలకు యూరియా కేటాయింపులు సరఫరా చూస్తే మీ వాదనలో డొల్లతనం తెలుస్తుంది అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. యూరియా కొరత పై ప్రతిపక్ష పార్టీ ల వ్యాఖ్యలు అర్థరహితం అని మంత్రి తుమ్మల అన్నారు. తెలంగాణ రైతాంగం అవసరాల దృష్ట్యా ఈ వారంలోనే ప్రకటించిన 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాలని కేంద్ర రసాయనాలు ఎరువులు మంత్రిత్వ శాఖకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరతపై తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో చేసిన నిరసన ప్రదర్శనతో కేంద్ర ఎరువులు రసాయనాల మంత్రిత్వ శాఖకు పరిస్థితులు తెలిశాయని మంత్రి తుమ్మల తెలిపారు. ఎంపీల ఆందోళనతో తక్షణమే ఈ వారంలో 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కోసం కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కు ఆదేశాలు జారీ చేశారన్నారు. కర్ణాటక నుంచి 10800 మెట్రిక్ టన్నుల యూరియా మొదటి షిప్ మెంట్ ప్రారంభం అయిందనీ, ఈ వారంలో మరో మూడు షిప్ మెంట్ ల ద్వారా యూరియా సరఫరా చేయాలని కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కు డైరెక్టర్ ఆఫ్ ఫెర్టిలైజర్స్ ఆదేశాలు జారీ చేశారు.ఈ నెలలో యూరియా వినియోగం ఎక్కువగా ఉన్నందున జాప్యం లేకుండా యూరియా సరఫరా చేయాలని మంత్రి తుమ్మల కోరారు. యూరియా కొరత పై పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేసి తెలంగాణ రైతాంగం యూరియా కష్టాలపై దేశానికి తెలిసేలా చేసిన ఎంపీలకు, మద్దతుగా నిలిచిన ప్రియాంక గాంధీ కి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రల పట్ల రైతాంగం ఆలోచన చేయాలనీ తుమ్మల రైతన్నలకు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ కు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు తలెత్తాయని , కొందరు బీ.ఆర్.ఎస్ నేతలు వారి అనుచరులతో యూరియా కేంద్రాల వద్ద చెప్పులు క్యూ లైన్ లో పెట్టి యూరియా కొరత పై రైతాంగం ఆందోళన చెందే విధంగా కుట్రలు చేస్తున్నారని మంత్రి తుమ్మల మండిపడ్డారు. ఈ ఖరీఫ్ సీజన్ కు తెలంగాణ రాష్ట్రానికి 9 లక్షల 80 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్రం కేటాయింపులు చేశారు. ఆగస్ట్ 31 నాటికి 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాలి కానీ ఇప్పటి వరకు 5.42 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేశారు.కేటాయించిన యూరియా లో 2.88 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరాలో కొరత వల్ల రైతాంగంలో ఆందోళన నెలకొంది.ఈ నెలలో యూరియా వినియోగం ఎక్కువ ఉన్నందున కేటాయించిన యూరియాకు అదనంగా 80 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు రసాయనాల మంత్రిత్వ శాఖ ను మంత్రి తుమ్మల కోరారు. ఈ వారంలోనే మిగతా మూడు షిప్ మెంట్ లు ద్వారా యూరియా సరఫరా సకాలంలో చేయాలని మంత్రి తుమ్మల కోరారు. రాజకీయాలకు అతీతంగా పార్టీలు రైతాంగం పక్షాన నిలబడాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. బఫర్ స్టాక్స్ పై ప్రతిపక్ష పార్టీ ల నేతల వ్యాఖ్యలు అర్థరహితమని మంత్రి తుమ్మల వివరణ ఇచ్చారు.మార్క్ ఫెడ్ ను నోడల్ ఏజెన్సీ గా నియమించి ఎరువులు ముందుగానే తెప్పించి మే నుంచి బఫర్ స్టాక్స్ నిలువ చేయాలని ప్రతిపాదన చేస్తే కేంద్రం ప్రభుత్వం జాప్యం చేస్తూ యూరియా కొరతకు కారకులయ్యారు .ప్రణాళిక తో పనిచేస్తున్నా కూడా బీ.ఆర్.ఎస్ నేతలు రాజకీయ విమర్శలు చేస్తున్నారని తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలు రాజకీయ స్వార్థంతో చేస్తున్న యూరియా కొరత కృతిమ ఆందోళనలతో అన్నదాతలను ఆగం చేస్తున్నారని ,రైతాంగం పట్ల చిత్తశుద్ధి ఉంటే రసాయనాలు ఎరువులు తగ్గించి సేంద్రీయ వ్యవసాయం చేసేలా రైతులను ప్రోత్సహించాలి ,కానీ రైతులను ఆందోళనకు గురిచేయడం సమంజసమేనా ,రైతాంగం ప్రతిపక్ష పార్టీల ఉచ్చులో పడకుండా ఆలోచన చేయాలనీ కోరారు. తెలంగాణ బిజేపి అధ్యక్షులు రామచంద్ర రావు అవగాహన రాహిత్యంతో సమస్యను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.రైతాంగం ప్రయోజనాల కంటే రాజకీయ విమర్శలకే ప్రాధాన్యం ఇస్తున్నారని,తెలంగాణ రైతాంగం పట్ల బిజేపి నేతలకు చిత్తశుద్ధి ఉంటే యూరియా సరఫరా లో కొరత లేకుండా చేయాలని తుమ్మల సూచన చేశారు.సవాళ్లు కాదు సమస్య పరిష్కారం చేయాలని మంత్రి తుమ్మల తెలిపారు. తెలంగాణ రైతాంగం శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతాంగంకు ఎల్లపుడు ప్రభుత్వం అండగా ఉంటుందనీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## లింగంధన పల్లెమైసమ్మ గుడికి విద్యుత్ వెలుగులు

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న సహకారం
### గ్రామ కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తికి వెంటనే స్పందన



కేశంపేట (ప్రతినిధి నేటి శుభోదయ): వందల ఏళ్ల చరిత్ర కలిగిన లింగంధన గ్రామ పల్లెమైసమ్మ గుడి ఇక చీకట్లో కాదు, వెలుగుల్లో బోనాలు జరగనున్నాయి. ఎన్నో ఏళ్లుగా విద్యుత్ దీపాలు లేక బోనాలు కటిక చీకట్లోనే జరగగా, గ్రామ కాంగ్రెస్ నాయకులు సమస్యను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన శంకరన్న ఆదేశాలపై శాశ్వతంగా ఫోల్స్ కేబుల్‌తో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.గ్రామస్థుల కృతజ్ఞతలు,వెంటనే స్పందించి సమస్య పరిష్కరించినందుకు లింగంధన గ్రామ ప్రజలు ఎమ్మెల్యే శంకరర్ కు ధన్యవాదాలు తెలిపారు. పల్లెమైసమ్మ గుడి విద్యుత్ దీపాల కోసం బండెల రాజేందర్ రెడ్డి, దేవులపల్లి నరేందర్ రెడ్డి సంయుక్తంగా 4,000 రూపాయలు,విలువైన విద్యుత్ బల్బులను అందజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న వారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగిళ్ల ప్రతాప్, సీనియర్ నాయకులు పురుషోత్తం, గొడుగు పెద్ద రాములు, గొడుగు గుమ్మడయ్య, బాలరాం, యువ నాయకులు వినయ్, ప్రశాంత్, సత్యం, శేఖర్, శ్రీకాంత్, రామకృష్ణతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మన దేశానికి ఐటీ విప్లవ మార్గదర్శి.

### టీపీసీసీ రాష్ట్ర నాయకులు కొత్త కురుమ శివకుమార్.
### భారతరత్న మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి జరిపారు.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 20: బుధవారం టిపిసిసి రాష్ట్ర నాయకులు రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మాట్లాడుతూ, ఆధునిక భారత రూపశిల్ప భారత మాజీ ప్రధానమంత్రి భారతరత్న.శ్రీ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులర్పిస్తూ. శాంతి. సమానత్వం. ఐక్యతను బలపరిచే... ఆ మహానుభావునికి. హృదయపూర్వక నివాళులు అర్పిస్తూ.తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని. అంబేద్కర్ చౌరస్తాలో. రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా.ఆ మహనీయునికి ఘన నివాళు లర్పించిన.తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు.శ్రీమతి శ్రీ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో. నివాళు లర్పించడం జరిగింది. ఇందు భాగంలో.టిపిసిసి నాయకులు కౌన్సిలర్. కాకుమాను సునీల్ .మరియు. భాస్కరరావు.గుండ్ల శ్రీశైలం.దుగినీ శ్యామల.లోహిత్ రెడ్డి. రాములు. గుడ్ల అర్జున్.ఎరుకలి రవి.మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి




ఖమ్మం, నేటి శుభోదయ ::: సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు . బుధవారం భారతీయ స్టేట్ బ్యాంక్, టౌన్ హాల్ మీటింగ్ హాలులో సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి అని సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమునికి ఎస్ బి ఐ ఖమ్మం రీజియన్, రీజినల్ మేనేజర్ బి. రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా సైబర్ క్రైమ్ డిఏస్పీ సి హెచ్ ఆర్ వి ఫణిధర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఏస్పీ ఫణిధర్ సైబర్ క్రైమ్ ఎలా జరుగుచున్నవి, అప్రమత్తత అవసరం అని తెలిపారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ఎస్ బి ఐ వినియోగదారు లకు అవగాహణ కల్పించుట జరిగింది. ఎస్ బి ఐ రీజనల్ మేనేజర్ బి రాజశేఖర్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని, బ్యాంక్ సేవలనువిరివిగాఉపయోగించు కోవాలని వినియోగదారులను ఉద్దేశించి మాట్లాడారు. తొలుత భువన చంద్రిక కూచిపూడి నృత్యం సభికులను ఆధ్యతం ఆఖరించింది. అనంతరం స్పోర్ట్స్ కేటగిరిలో క్రికెట్ కోచ్ మహమ్మద్ మతీన్, అథ్లెటిక్స్ కోచ్ గౌస్, వ్యవసాయ అధికారిని వాణి, నాట్యకారిని భువన చంద్రిక లను వారు శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ వినియోగదారులు వారి అనుభవాలు, సందేహాలు బ్యాంక్ అధికారులతో పంచుకున్నారు. వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.






## పారిశుద్ధ కార్మికుడి కుటుంబానికి మానవత్వంతో సాయం చేసిన అధికారులు



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండలం సంగెం గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న జోగన్నగూడెం రమేష్ ఆకస్మికంగా మరణించడం పట్ల గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో మృతుడి దహన సంస్కారాల కోసం గ్రామ పంచాయతీ తరపున మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ కిష్టయ్య , పంచాయతీ కార్యదర్శి సందీప్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది కలిసి రూ.5,000/- ఆర్థిక సహాయం అందజేశారు. కార్మికుడి సేవలను గుర్తించి మానవత్వంతో ముందడుగు వేసిన అధికారులు, బాధలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పి తమ సానుభూతి తెలిపారు.

# బర్త్ డే గిఫ్ట్‌గా 'యూరియా బస్తా'.!!



### యువ రైతుల వినూత్న నిరసన.! - ఇది తెలంగాణాలో 'నయా ట్రెండ్'

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 20:): ప్రస్తుతం తెలంగాణలో 'నయా ట్రెండ్' సెట్టయ్యింది.! రైతుల సమస్యల పరిష్కారానికి వినూత్న పంథాలో నిరసనలు వ్యక్తం చేసే సంఘటనలు తరచూ జరుగుతుంటాయి. కానీ ఈసారి యువ రైతులు తీసుకున్న విధానం మాత్రం అందరినీ ఆకట్టుకుంది. యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులు, సమస్యపై అధికారుల దృష్టి సారింపజేయడానికి ఓ ప్రత్యేక పద్ధతి ఎంచుకున్నారు.'బర్త్ డే కేక్' స్థానంలో యూరియా బస్తా'ను గిఫ్ట్ గా ఇచ్చి శుభాకాంక్షల రూపంలో నిరసన వ్యక్తం చేస్తున్న వైనం చర్చనీయాంశమవుతోంది.!

### బర్త్ డే కేక్'కు బదులు బస్తా.!

జగిత్యాల జిల్లాలోని కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామానికి చెందిన కొంతమంది యువరైతులు తమ మిత్రుడు ముక్కెర.మధు జన్మదిన వేడుకను వినూత్నంగా జరిపారు. సాధారణంగా కేక్ కట్ చేస్తారు కానీ, ఈసారి కేక్ స్థానంలో యూరియా బస్తాను బర్త్ డే గిఫ్ట్‌గా ఇచ్చారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం ద్వారా రైతులు తమ ఆవేదనను వ్యక్తపరిచారు.ఈ వినూత్న ఒరవడి వేములవాడ మండలం శాత్రాజుపల్లిలో ఓ రైతు పుట్టినరోజు వేడుకల సందర్భంగా అతని మిత్రులు ఇదేవిధంగా 'యూరియా బస్తా'నిచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.అదే ట్రెండ్ ను తాండ్రియాల యువరైతులు ఫాలో అయ్యారు.

### యూరియా కొరతపై వ్యంగ్య నిరసన

యువరైతులు మాట్లాడుతూ.. 'ప్రస్తుతం మా పంటలకు కేక్ కాదు, యూరియానే అసలైన గిఫ్ట్.! బస్తా దొరికితే పండగ చేసుకునే పరిస్థితి వచ్చింది. ఈ కొరత కొనసాగితే పంటలు నిలబడవ'ని వారు వాపోయారు.

### సోషల్ మీడియాలో వైరల్

యువరైతుల ఈ వినూత్న నిరసన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రైతాంగం ఎదుర్కొంటున్న అసలైన పరిస్థితిని సరదా వ్యంగ్య పంథాలో చూపించడంతో ఈ నిరసన చర్చనీయాంశంగా మారింది.మొత్తానికి,'బర్త్ డే గిఫ్ట్‌గా యూరియా బస్తా'ఇచ్చి యువరైతులు చేసిన ఈ నిరసన, ఒకవైపు వారి ఆవేదనను చాటి చెబుతుంటే, మరోవైపు అధికారులను సైతం ఆలోచింపజేస్తోంది.

## ఆగస్ట్ 22న పనుల జాతర - 2025 ప్రారంభం

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### 20 మండలాల్లోని 571 గ్రామాలలో ఒకే రోజు పనుల జాతర నిర్వహణ

### పనుల జాతర - 2025 పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆగస్టు 22న పనుల జాతర- 2025 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో పూర్తి అయిన పనులకు ప్రారంభోత్సవం, క్రొత్త పనులకు భూమి పూజ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టుటకు గాను "పనుల జాతర -2025" ను నిర్వహించుటకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని 20 మండలాల పరిధిలోని 571 గ్రామాలలో ఆగస్టు 22న "పనుల జాతర-2025" నిర్వహించుటకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిందని తెలిపారు. ఉపాధి హామీ పథకం, ఆర్.డబ్ల్యూ.యస్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, స్వచ్ఛభారత్ వంటి విభాగాలలో చేపట్టిన, చేపట్టనున్న పనులకు ఈ సందర్భంగా ప్రారంభోత్సవాలు, భూమి పూజలు నిర్వహించనున్నామని అన్నారు. పనుల జాతర కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఆయా నియోజక వర్గాల పరిధిలో పాల్గొంటారని అన్నారు. నూతన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ద్వారా చేపట్టిన సెగ్రిగేషన్ షెడ్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, "ఇందిరా మహిళా శక్తి %-% ఉపాధి భరోసా" క్రింద వ్యక్తిగత ఆస్తుల కల్పన పనులు పశువుల కొట్టం, కోళ్ళ, గొర్రెల షెడ్, పండ్ల తోటలు, వానపాముల ఎరువుల తయారీ, అజోలా పిట్ నిర్మాణం, "జలనిధి" క్రింద వాన నీటి సంరక్షణ-భూగర్భ జలాలు పెంచే ఫారమ్ పాండ్స్, ఊట కుంటలు వంటి పనులకు ప్రారంభోత్సవాలు, భూమి పూజలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో ఎక్కువ రోజులు పని చేసిన కూలీలను, దివ్యాంగులను, పారిశుధ్య కార్మికులను, హరిత సంరక్షకు లను ఈ సందర్భంగా సన్మానిస్తామని, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి విభాగాల అధికారులు అనగా ఉపాధి హామీ, స్వచ్ఛభారత్, ఆర్.డబ్ల్యూ.యస్, పంచాయతీ రాజ్-ఇంజనీరింగ్, వాటర్ షెడ్ వంటి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గురుకులం లో విద్యార్థినులకు సానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే




వైరా, నేటి శుభోదయం ::: వైరా లోని కె వి సిఎం డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎం జె పి టి బి సి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినులకు బుధవారం ఎంఎల్ఏ మాలోత్ రాందాస్ నాయక్ సానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేశారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నారీ ఆరోగ్య సంకల్ప పథకం లో బాగంగా విద్యార్థినుల ప్రత్యేక అవసరాల మేరకు సానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేశారు. పాఠశాల పరిసరాలను ఎంఎల్ఏ పరిశీలించి కిచెన్,డార్మెట్రీస్ ను తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. చదువు, ఫ్యాకల్టీ ల విషయమై వివరాలు అడిగి తెలుసుకన్నారు. ఈ సందర్భంగా ఈ పాఠశాలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తానని ఎంఎల్ఏ హామీ ఇచ్చారు.కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డి రాధిక వైరా సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి,ఎదునూరి సీతారాములు, దార్న శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యత, క్రమశిక్షణ ఉంటే విజయం సాధించవచ్చు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని టీటీడీసీ నందు మై భారత్ (ఎన్.వై.కే) ఖమ్మం ఆధ్వర్యంలో తెలంగాణ గ్రాడ్యుయేషన్ యూత్ అసోసియేషన్ వారిచే నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ పథకాలపై జరిగిన వర్క్ షాపు విజయవంతమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ముందుగా వివేకానందుడు చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వల తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మనకు అవసరమయ్యే ఎన్నో రకాల పథకాలు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిందని. వాటి గురించి పూర్తిగా తెలుసుకొని భవిష్యత్తులో ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని వివరించారు. యువతకు అవసరమయ్యే పథకాలను గురించి ఈ వర్క్ షాపు నందు యువతకు అర్థమయ్యేలా వివరించినందుకు నిర్వాహకులను అభినందించారు. లీడ్ బ్యాంక్ మేనేజర్(ఎల్.డి.ఏం) రవి ప్రసాద్ మాట్లాడుతూ బ్యాంక్ అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ వర్తిస్తుందని అన్నారు ఈ సందర్భంగా జీవన్ జ్యోతి భీమా యోజన గురించి క్లుప్తంగా వివరించారు. పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నకుల్ రెడ్డి మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం సమయాన్ని వృథా చేసుకోకుండా చిన్న తరహా పరిశ్రమలను నెలకొల్పి వ్యవస్థాపకులుగా ఎదగాలని ఆర్థిక సహాయం పొందేందుకు ప్రభుత్వంలో చాలా పథకాలు ఉన్నాయన్నారు. నైపుణ్యత ఉంటే విజయం సాధించవచ్చు అన్నారు. అనంతరం వర్క్ షాపు నందు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధ్రువపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ ఆర్సెటి డైరెక్టర్ చంద్ర శేఖర్, మై భారత్ అకౌంట్స్ ఆఫీసర్ భాను చందర్, తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోడిరెక్క ఉమా శంకర్ ట్రైనర్ శివాజీ, మోటివేషనల్ స్పీకర్ తాటిపల్లి సుధీర్, తదితరులు పాల్గొన్నారు.





## ఆంధ్రప్రదేశ్ లోని బేడ బుడగ జంగం వారిని ఎస్ సి జాబితాలో చేర్చండి

### కేంద్ర మంత్రితో సమావేశమైన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



న్యూడిల్లీ, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ లో అత్యంత వెనుకబడి సంచార జాతిగా కొనసాగుతున్న బేడ బుడగ జంగం కమ్యూనిటీని షెడ్యూల్డ్ కాస్ట్ ( ఎస్. సి ) జాబితాలో కేంద్ర ప్రభుత్వం చేర్చి వారికీ న్యాయం చేయాలని కోరుతూ బుధవారం న్యూ ఢిల్లీలో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత మంత్రి డాక్టర్. వీరేంద్ర కుమార్ ను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వలో రాష్ట్రం లోని బేడ బుడగ జంగం కులస్తులను ఎస్ సి జాబితాలో చేర్చాలని అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని "బెడ బుడగ జంగం కమ్యూనిటీని షెడ్యూల్డ్ కాస్ట్ జాబితాలో చేర్చే ప్రతిపాదనపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని" కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే దీన్ని సిఫారసు చేసిందని, ఈ ప్రతిపాదన ఆమోదం లభిస్తే, చాలా కాలంగా న్యాయం కోసం ఎదురుచూస్తున్న ఈ వెనుకబడిన వర్గానికి న్యాయం జరుగుతుందని కేంద్ర మంత్రికి వివరించామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.

# అందరూ బాగుండాలి - అందులో మనముండాలి

### అప్పుడే అసలైన అభివృద్ధి సాధించినట్లన్న ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

### పేద విద్యార్థికి స్ఫూర్తి చేయూత



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: మనతో పాటు మన చుట్టూ ఉన్న సమాజం కూడా అభివృద్ధి చెందాలన్న ఆకాంక్ష ప్రతి ఒక్కరిలో పెంపొందాలని శాసనమండలి సభ్యులు, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి అభిలషించారు. అప్పుడే "పొరుగువానికి తోడుపడవోయ్" అన్న గురజాడ అప్పారావు దేశభక్తి గీతానికి సార్థకత చేకూర్చిన వారవుతామని ఆయన అభిప్రాయపడ్డారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని "అందరూ బాగుండాలి - అందులో నేనుండాలి" అన్న ఆశయంతో ముందుకు సాగాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. ఓ పేద విద్యార్థి చదువుకు స్ఫూర్తి ఫౌండేషన్ ఆలంబనగా నిలిచింది. బ్రాడీపేటకు చెందిన జివిఎల్ జోశ్రిత అనే 8వ తరగతి విద్యార్థినికి చేయూత అందించాలని స్ఫూర్తి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్ సంకల్పించారు. అందుకు అనుగుణంగా బ్రాడీపేటలోని కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి) కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి చేతుల మీదుగా 20వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, మన సాటి వారు కూడా ఎదిగినప్పుడే మనం నిజమైన అభివృద్ధి సాధించినట్లు అని వ్యాఖ్యానించారు. అందుకే సమాజం పట్ల పూర్తి సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని ఆయన కోరారు. ప్రత్యేకించి పేద విద్యార్థుల చదువుకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో చొరవ చూపాలని సూచించారు. ఎందుకంటే విద్యతోనే పేదరిక నిర్మూలన పూర్తిగా సాధ్యపడుతుందని ఆయన స్పష్టం చేశారు. అందరూ విద్యావంతులై అత్యున్నత శిఖరాలు అధిరోహిస్తే.. సమాజంలో పేదరికం మటుమాయం అవుతుందని ఆయన వెల్లడించారు. ఆ దిశగా ముందడుగు వేస్తున్న గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్, స్ఫూర్తి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బందా రవీంద్రనాథ్ సేవా నిరతిని లేళ్ళ అప్పిరెడ్డి ప్రశంసించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో మేనేజర్‌గా పని చేసి పదవీ విరమణ చేసిన తర్వాత కూడా విశ్రాంతి తీసుకోకుండా స్ఫూర్తి ఫౌండేషన్ నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమంలో కీలక పాత్ర పోషించడమే కాక వ్యక్తిగతంగా తన వంతు సాయం కూడా చేస్తూ అందరికీ ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ బందా రవీంద్రనాథ్‌ను స్ఫూర్తిగా తీసుకుని సేవా కార్యక్రమాలలో ముందుండాలని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, వెలుగూరి రత్నప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు బూసి రాజలత, షేక్ రోషన్, పడాల సుబ్బారెడ్డి, పాపతోటి అంబేద్కర్, దూపాటి వంశీ, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, నగర అధ్యక్షుడు రవీంద్ర, పార్టీ నేతలు వలివేటి వెంకటరమణ, డేవిడ్, పొట్టూరి శ్యాం, భాగ్యారావు, దాసరి రమేష్, మహేంద్ర గులేచా, విజయ మాధవి, సత్యవతి, విజయమ్మ, కరుణశ్రీ, సింగు నరసింహారావు, కౌండిన్య, సుబ్బరాజు, నవీన్, ప్రసన్న, శంకర్, నారాయణ, సుబ్బారావు, శంకర్, చందు, ఈశ్వరరెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరులో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

### భూభారతి దరఖాస్తులపై రెవెన్యూ అధికారులతో సమీక్ష

### పీ.హెచ్.సీ,జెడ్పీ హైస్కూల్,ఎరువుల గోడౌన్,తహసీల్దార్ కార్యాలయాల తనిఖీ

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణం పనుల పరిశీలన



నిజామాబాదద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగష్టు 20(నేటి శుభోదయ): ఆలూరు మండలంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.జిల్లా పరిషత్ హై స్కూల్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,సహకార సంఘం ఎరువుల గోడౌన్,తహసీల్దార్ కార్యాలయాలను కలెక్టర్ సందర్శించారు. ముందుగా కల్లడి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.పీ.హెచ్.సీ ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను,అందుబాటులో ఉన్న ఔషధ నిల్వలను కలెక్టర్ పరిశీలించారు.స్థానికంగానే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. వ్యాక్సినేషన్ వంద శాతం జరగాలని,డెంగ్యూ,మలేరియా,అతిసారం,విషజ్వరాలు వంటివి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ పక్కాగా అమలు కావాలని,గ్రామాలలో ఆరోగ్య శిబిరాలను విరివిగా నిర్వహించాలని సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని,గర్భిణీల నమోదు,వారికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు. అనంతరం కలెక్టర్ కల్లడి జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి,బోధన,బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థుల హాజరును ఫేస్ రికగ్నేషన్ విధానం (ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా చేపడుతున్నారా లేదా అని పరిశీలించారు.నూటికి నూరు శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా హాజరు అమలు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే,టెక్నికల్ విభాగం వారిని సంప్రదించి పరిష్కరించుకోవాలని అన్నారు.ఫేస్ రికగ్నేషన్ హాజరు సంపూర్ణంగా అమలు అయ్యేలా రోజువారీ పర్యవేక్షణ చేయాలని పాఠశాలల హెచ్.ఎం నాగరాజును ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేసిన కలెక్టర్,మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పాఠశాలలో ఏవైనా కొత్త పనులకు ప్రతిపాదనలు పంపించారా? అని ఆరా తీశారు.అదనపు తరగతి గదులు,టాయిలెట్స్,తాగునీటి వసతి వంటి సదుపాయాలు అవసరం ఉన్న పక్షంలో ప్రతిపాదనలు పంపాలని సూచించారు.సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్,ఎరువుల నిల్వలను పరిశీలించారు.రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని,స్టాక్ మిగిలి ఉన్నప్పుడే,కొత్త స్టాక్ తెప్పించుకోవాలని ఎరువుల గోడౌన్ నిర్వాహకులకు సూచించారు.గ్రామంలో నర్సరీల నిర్వహణ,మొక్కల పెంపకం,పారిశుద్ధ్య పనులు,దోమల నివారణ చర్యల గురించి పంచాయతీ కార్యదర్శిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీటిని అందించేలా చూడాలని, తద్వారా పంచాయతీకి ఆదాయం కూడా సమకూరుతుందని అన్నారు.ఆలూరు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్,భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు,ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి,ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని,అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ,వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని తహసిల్దార్ రమేష్ ను ఆదేశించారు.ఆలూరులో నూతనంగా చేపడుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించారు.పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట ఎంపీడీఓ ఎం.గంగాధర్,స్థానిక అధికారులు ఉన్నారు.

## రాష్ట్ర సేవికా సమితి కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం

### ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



న్యూడిల్లీ, నేటి శుభోదయ ::: రాష్ట్ర సేవికా సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు స్ఫూర్తి దాయకమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం న్యూ ఢిల్లీ లో రాష్ట్ర సేవికా సమితి' మహిళా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్ఫూర్తిదాయక కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యే అవకాశం కల్పించిన సహచర మహిళా పార్లమెంట్ సభ్యులు, ప్రత్యేకించి బాలివుడ్ నటి, ఎంపీ కంగానా రానాట్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదాలు. చెప్పారు.

## నోటీసులు ఇవ్వకుండా చిరు వ్యాపారుల షాపులు తొలగించిన గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్




నేటిశుభోదయ బ్యూరో గుంటూరు: గుంటూరు పొన్నూరు రోడ్ నందు చిరు వ్యాపారస్తులు వేసుకున్న షోపేపులను మున్సిపాల్టీ అధికారులు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా తొలగించడం వలన అక్కడి ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని, మన గుంటూరు నగర అధ్యక్షురాలు మరియు తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ షేక్ నూరి ఫాతిమా గారు అక్కడికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ – "ప్రజల జీవనాధారం, వ్యాపార అవసరాలను దృష్టిలో పెట్టుకోకుండా ఇలా ఏకపక్షంగా చర్యలు తీసుకోవడం సరైంది కాదు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు నోటీసులు ఇవ్వడం, ప్రత్యామ్నాయ సదుపాయాలు కల్పించడం మున్సిపాల్టీ బాధ్యత" అని పేర్కొన్నారు. అంతేకాకుండా అంతా ఫోన్లోనే ఎమ్మెల్యే చేస్తున్నారు ఎమ్మెల్యే కి సంబంధించిన వారు ఎవరైనా ఉంటే వారి షాపులు కోల్చకుండా ఎమ్మెల్యేకు సంబంధం లేని వారి షాపులు కొల్చడం హాస్యాస్పదంగా ఉన్నది అని తెలియజేశారు తూర్పు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి నూరి ఫాతిమా.

## ముత్యం సారు సాహిత్య కృషి మరువలేనిది. రేపాకుల శివలింగం




తిరుమలయపాలెం మండలం ఆగస్టు 20 (నేటి శుభోదయ): తెలుగు సాహిత్యంలో ఉద్యమ సాహిత్యానికి ప్రత్యేక స్థానం కల్పించిన ప్రముఖ పరిశోధకుడు రచయిత డాక్టర్ ముత్యం సారు మన మధ్య నుంచి భౌతికంగా దూరమై నేటికి సంవత్సరకాలం అవుతున్నదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు రేపాకుల శివలింగం అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం తిమ్మక్కపేట గ్రామంలో ముత్యం సారు ప్రథమ వర్ధంతి సభ లో పాల్గొని శివలింగం మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో పిడిఎస్సి అభ్యర్థిగా 1981 నుండి 82 లో ప్రతిష్టాత్మకమైన ఆర్ట్ కళాశాల ప్రెసిడెంట్ గా గెల్చొంది అప్పట్లో హార్ట్ కళాశాల ప్రెసిడెంట్ అంటే ఒక ఎమ్మెల్యే తో సమానం గుర్తింపు ఉండేదని. ముత్యం సారు విద్యార్థి నాయకుడిగా ఎన్నికయ్యనాటికి బీసీ. ఈ బీసీ ప్రభుత్వం స్కాలర్షిప్లు ఇచ్చేది కాదని రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను కూడగట్టి ఉద్యమాన్ని లేవదీసి ప్రభుత్వం దిగివచ్చేలా విద్యార్థుల సమస్య మొట్టమొదటి వ్యక్తిగా ముత్యం సార్ ఉన్నారని అన్నారు. శాతవాహన యూనివర్సిటీ తెలుగు విభాగంలో నుంచి తొమ్మిది వేల కాలంలో నాలుగు జాతీయ సెమినార్ నిర్వహించి తెలంగాణ భాషను చరిత్రను సంస్కృతిని గ్రంథాలను శాసనాలను గ్రంథస్తం చేశారని ఎన్నో పుస్తకాలను రచనలు చేశారని శివలింగం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు. మండల నాయకులు సుంచు వెంకన్న. సుంచు బిక్షం. మసూద. భద్రయ్య. బిక్షం. రామచంద్రు. తదితరులు

## ఘనంగా దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



తిరుమలాయపాలెం ఆగస్టు 20 ( నేటి శుభోదయ): దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 81వ జయంతిని పురస్కరించుకుని బుధవారం మండల పరిధిలోని గోల్ తండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు షేక్ కరీం, మాజీ సర్పంచ్ బానోత్ అనిల్, మాట్లాడుతూ భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి అని, నవ భారత నిర్మాత అని పేర్కొంటూ..నేటి యువత ఆయన మార్గదర్శ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ మదర్ రియల్ ఎస్టేట్ సైదా షేక్ ,నజీర్ షేక్ యాకూబ్, షేక్ సైదా మహమ్మద్ వలి, షేక్ మదర్, సయ్యద్ అక్రమ్, షేక్ నాగుల్ మీరా గోల్ తండా, జింకల గూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న చిగిరింత పారిజాత నరసింహారెడ్డి



( నేటిశుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 20:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బాలుపుర్ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని బడంగ్ పేట్ లో న్యూ మధురాపురి కాలనీ లోని శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి నాయకులు నవారు మల్లారెడ్డి, ఎదుల్ల ప్రతాప్ రెడ్డి, నవీన్ రెడ్డి, వినోద్ నాయక్, పోరెడ్డి సురేందర్ రెడ్డి తదితరులు

## హెూంగార్డు ఉపేందర్ చికిత్స కై లక్ష రూపాయలు అందజేసిన పోలీస్ స్టేషన్ సిబ్బంది



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: ఇటీవల తిరుమలాయపాలెం హెచ్ పి పెట్రోల్ బంకు సమీపంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాదు లో చికిత్స పొందుతున్న గుగులోత్ ఉపేందర్ హెూంగార్డు డ్రైవర్ కు తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బంది వైద్య ఖర్చుల నిమిత్తం తిరుమలాయపాలెం ఎస్ ఐ కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో ఇంటిలిజెన్స్ ఏఎస్ఐ నరసింహారెడ్డి కానిస్టేబుల్ వీరస్వామి హైదరాబాద్ యశోద ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి వైద్య చికిత్స కొరకు ఒక లక్ష రూపాయలు నగదు అందజేశారు ఈ సందర్భంగా ఉపేందర్ సతీమణి తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## దేవదాయ శాఖ ఇంజనీరింగ్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

### జెఎస్ బిపి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



మంథని /కాళేశ్వరం, ఆగష్టు-20 (నేటిశుభోదయ): మంథని నియోజకవర్గం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్ పూర్ మండలంలోని ముక్తేశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరంలో గోదావరి ఘాట్ వద్ద ఆర్చ్ నిర్మాణంలో అలసత్వం ప్రదర్శించిన దేవాదాయ శాఖ ఇంజినీరింగ్ అధికారులపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కాళేశ్వరం లో వరద ఉధృతి పరిశీలనకు వచ్చిన కలెక్టర్ ఘాట్ వద్ద ఆర్చ్ నిర్మాణ పనులను పరిశీలించారు. దేవాదాయ శాఖ ఏ ఈ అశోక్ కు నిర్మాణంలో ఎందుకు జాప్యం జరుగుతుందని సరస్వతి పుష్కరాల సమయం నుండి ఇదే పరిస్థితి కొనసాగుతుంటే ఇప్పటి వరకు ఎందుకు పూర్తి చేయలేకపోయామని అసంతృప్తి వ్యక్తం చేశారు.నిర్మాణ పనులు.పూర్తి చేయాలంటే ఇపుడు వర్షాలు వస్తున్నాయని కారణాలు చెప్పడం సరికాదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజల సౌకర్యం దృష్ట్యా నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేసి, అవసరమైన మరమ్మత్తులు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలసత్వం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నగరంలో పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 20(నేటి శుభోదయ): నిజామాబాద్ నగరంలోని పలు ప్రాంతాలలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఉదయం ఆకస్మికంగా పర్యటించి శానిటేషన్ పనులను తనిఖీ చేశారు.ఆర్యనగర్,ప్రగతినగర్, ఖిల్లా రోడ్ తదితర ప్రాంతాల్లో కొనసాగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. విధులకు హాజరైన శానిటేషన్ సిబ్బంది నిర్వర్తిస్తున్న విధులను నిశితంగా పరిశీలన జరిపి, అధికారులకు సూచనలు చేశారు.నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని నివాస ప్రాంతాలలో క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతిరోజు శానిటేషన్ సిబ్బంది ఇంటింటికి తిరిగి తడి,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా చూడాలన్నారు. డ్రైనేజీలలో చెత్తా చెదారం పేరుకుపోకుండా శుభ్రం చేయించాలని అన్నారు.ప్రజల ఆరోగ్యాలతో ముడిపడి ఉన్న శానిటేషన్ విభాగం నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ఒక్కరూ పక్కాగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ శానిటేషన్ విభాగం అధికారులు ఉన్నారు.

## మద్యం దుకాణాల టెండర్లకు నోటిఫికేషన్

### భారీగా పెరిగిన దరఖాస్తు ఫీజు




హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో వైన్స్ షాపు టెండర్లకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రంలోని మొత్తం 2,620 మద్యం దుకాణాలకు గానూ లైసెన్సుదారుల ఎంపిక ప్రక్రియకు సంబంధించి ఆబ్కారీ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది.ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్సుల గడువు నవంబర్ 30వ తేదీతో ముగియనుంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి మద్యం దుకాణాల ఏర్పాటు కావల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే కొత్త లైసెన్సులను లాటరీ ద్వారా ఎంపిక చేసేందుకు ఎక్సైజ్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. అప్లికేషన్ రుసుము 3 లక్షల రూపాయలు నాన్ రిఫండబుల్‌గా నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. జిల్లాల వారీగా ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. 2025-2027 సంవత్సరానికి వైన్స్ షాప్ టెండర్ల కు నోటిఫికేషన్ విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం ఈసారి లైసెన్స్ దరఖాస్తు ఫీజును అమాంతం పెంచేసింది. గతంలో రూ. 2 లక్షలు ఉన్న దరఖాస్తు రుసుమును ఏకంగా లక్ష రూపాయలు పెంచి రూ. 3 లక్షలు చేసింది. ఫిక్స్‌డ్ షాప్ టాక్స ఆధారంగా లాటరీ పద్ధతిలో వైన్ షాపులను కేటాయించనున్నారు. దరఖాస్తు దాఖలులో ఎలాంటి పరిమితులు లేవు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా సమర్పించుకోవచ్చు. లైసెన్స్ కాల పరిమితిలో ఎలాంటి మార్పు లేదు. డిసెంబర్ 1, 2025 నుంచి నవంబర్ 30, 2027 వరకు మాత్రమే నిర్ణయించారు. ఇకసారి మద్యం షాపు కేటాయింపుల్లో 30 రిజర్వేషన్లకు కేటాయించారు. గౌడ్స్ సామాజిక వర్గానికి 15 శాతం, షెడ్యూల్ కులాల సామాజిక వర్గాలనికి 10 శాతం, షెడ్యూల్ తెగల సమాజిక వర్గానికి 5 శాతం వైన్స్ షాపులను కేటాయించనున్నారు. టెండర్ల ప్రక్రియల్లో పాల్గొనేందుకు భాగస్వామ్య సంస్థలకు, కంపెనీలకు సైతం అవకాశం కల్పించారు. ఈసారి లైసెన్స్ ఫీజులో ఎలాంటి మార్పులు చేయలేదు. ఎంపికైన లైసెన్స్‌దారులు 6 స్లాబుల ద్వారా లైసెన్స్ ఫీజు చెల్లుకునేందుకు వీలు కల్పించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈసారి కూడా మద్యం దుకాణాల లైసెన్స్ జారీకి సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం. తెలంగాణలో మద్యం వ్యాపారం లాభాల పంటగా భావిస్తుంటారు. అందుకే ఏటికేడు ఈ వ్యాపారం వైపు చొరవ చూపేవారి సంఖ్య పెరుగుతోంది. కాగా, వైన్స్ షాపు దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన తుది తేదీలను ప్రకటించాల్సి ఉంది.

# మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాల రవాణా,వినియోగంపై గట్టి నిఘా

### డోపమ్స్ పోర్టల్ ద్వారా డ్రగ్ పెడ్లర్స్,ఇతర అనుమానితుల గుర్తింపు జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశంలో కలెక్టర్,సీపీ వెల్లడి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 20(నేటి శుభోదయ): మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాల రవాణా,విక్రయం,వినియోగంపై గట్టి నిఘా ఉంచామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి,పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య స్పష్టం చేశారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది.పోలీస్ కమిషనర్ సాయి చైతన్య,సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి,ఇకముందు అవలంభించాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్,సీపీ దిశానిర్దేశం చేశారు.గడిచిన రెండు మాసాలలో జిల్లాలో ఎక్సైజ్,పోలీస్ శాఖల అధ్వర్యంలో నిర్వహించిన దాడులు,పట్టుబడిన గంజాయి,అల్ప్రాజోలం ఇతర మత్తు పదార్థాలు,నమోదైన కేసుల గురించి అధికారులు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,యువతను,విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తున్న మాదకద్రవ్యాల రవాణా,విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు.అవసరమైతే మాదకద్రవ్యాల విక్రేతలు,రవాణ చేసే వారిపై పీ.డీ యాక్టును ప్రయోగించేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు.డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలను చైతన్యపరచేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.అన్ని పాఠశాలలు,కళాశాలల్లో ప్రహరీ క్లబ్స్,యాంటీ డ్రగ్ కమిటీలు క్రియాశీలక పాత్ర పోషించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలన్నారు. కొంతమంది గర్భిణీ మహిళలు సైతం క్లోరోఫాం,డైజోఫాం,అల్ప్రాజోలం వంటి హానికారకమైన పదార్థాలను వినియోగిస్తూ తయారు చేసిన కల్తీ కల్లు సేవిస్తున్నట్లు సమాచారం ఉందని,ఇది వారి ఆరోగ్యాన్ని దెబ్బ తీయడంతో పాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం పై కూడా తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గర్భిణీ స్త్రీలు కల్తీ కల్లు బారిన పడకుండా గ్రామగ్రామాన అంగన్వాడి కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు.'డ్రగ్ అఫెండర్స్ ప్రొఫైలింగ్ ఎనాలిసిస్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ (డోపమ్)' పోర్టల్ ద్వారా మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాలను రవాణా చేసే వారిని,వాటిని విక్రయిస్తున్న వారిని,వాటిని వినియోగిస్తున్న వారిని పక్కాగా గుర్తిస్తూ గట్టి నిఘా కొనసాగిస్తున్నామని పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య స్పష్టం చేశారు.ఈ పోర్టల్ సహాయంతో ఇప్పటికే పలువురిని అరెస్టు చేశామని, ఇకపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.జిల్లాలో ఎక్కడైనా గంజాయి,క్లోరల్ హైడ్రేట్,డైజోఫామ్,అల్ప్రాజోలం వంటి మత్తు పదార్థాల రవాణా,విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే పోలీసులకు సమాచారం అందించాలని,టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి తెలియజేయవచ్చని సీ.పి సూచించారు.మత్తును కలుగజేసే ఔషధాలు పక్కదారి పట్టకుండా,వాటి వినియోగం పై కూడా పర్యవేక్షణ జరపాలని జిల్లా ఔషధ నియంత్రణ విభాగం అధికారులకు సూచించారు. పాఠశాలలు,కళాశాలలకు 100 మీటర్ల దూరం లోపు సిగరెట్లు,గుట్కాలు వంటి విక్రయాలు జరుగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి,ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మారెడ్డి,డీఈఓ అశోక్,డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ సుధాకర్,ప్రాంతీయ రవాణా శాఖ కమిషనర్ దుర్గా ప్రమీల,డీటీఓ ఉమా మహేశ్వరరావు,జిల్లా ఔషధ నియంత్రణ అధికారిణి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు,మిలాద్-ఉన్-నబీ వేడుకలు జరుపుకోవాలి

### శాంతి కమిటీ సమావేశంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అవాంఛనీయ ఘటనలు తావులేకుండా గట్టి బందోబస్తు : సీ.పీ సాయి చైతన్య మంటపాల వద్ద సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు హితవు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 20(నేటి శుభోదయ): ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి,మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.ఈ ఉత్సవాలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.కలెక్టర్,పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేశారు.మిలాద్-ఉన్-నబీ,గణేష్ ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు,శాంతి కమిటీ సభ్యులు,ముస్లిం మత పెద్దలు,మండపాల నిర్వాహకులు పలు ప్రతిపాదనలు చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు.శాంతియుత వాతావరణంలో,భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామని అన్నారు.కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని,రోడ్ల మరమ్మతులు,శోభాయాత్రకు అడ్డంకిగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించడం వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందన్నారు.జిల్లాలో సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని,ఈసారి కూడా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని,జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని అన్నారు.గతేడాది తరహాలోనే ఈసారి కూడా వినాయక నిమజ్జనం,మిలాద్-ఉన్-నబీ వేడుక వెంటవెంటనే వస్తున్నందున భద్రతాపరమైన చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నందున మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఎవరు కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.మంటపాల వివరాలను ట్రాన్స్ కో అధికారులకు తెలియజేసి,ఆ శాఖ సిబ్బంది ద్వారానే విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు.షార్ట్ సర్క్యూట్ వంటి వాటిని నిరోధించే ఉపకరణాలను అమర్చుకోవాలని హితవు పలికారు.ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మంటపాలు ప్రతిష్టించాలని సూచించారు.భారీ శబ్దాల వల్ల చిన్నారులు,వృద్ధులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉన్నందున మంటపాల వద్ద డీ.జే సౌండ్లను నిషేధించడం జరిగిందని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు.మండపాల వద్ద భక్తి పాటలు,భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా నిర్వాహకులు కృషి చేయాలన్నారు.అదేవిధంగా మండపాల వద్ద రాత్రి సమయంలోనూ నిర్వాహకులలో ఎవరో ఒకరు తప్పనిసరిగా బస చేయాలని సూచించారు.కాగా,వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రక్రియను ఆద్యంతం అధికారులు పర్యవేక్షణ జరపాలని,గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతూ క్రేన్,లైటింగ్ వ్యవస్థ,అత్యవసర వైద్యం, అంబులెన్స్,తాగునీరు,బారికేడింగ్,ట్రాఫిక్ క్రమబద్ధీకరణ,పారిశుధ్యం వంటి చర్యలు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.విగ్రహాల ఊరేగింపు సమయంలో శోభాయాత్రలో పాల్గొనే వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, నిమజ్జన యాత్ర కొనసాగే ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా కిందికి వేలాడే కరెంటు తీగలు,వంగి ఉన్న చెట్ల కొమ్మలు వంటివి ఏవైనా అడ్డంకులు ఉంటే వాటిని తొలగించాలని,ప్యాచ్ వర్క్ చేపట్టి రోడ్లపై ఏర్పడిన గుంతలను మూసివేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువులు,గోదావరి పరీవాహక ప్రాంతాల వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు,జెండా బాలాజీ వేడుకల సందర్భంగా నిర్ణీత రోజుల్లో మద్యం విక్రయాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకూడదని, ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని,ప్రతి ఒక్కరు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు.కాగా, సమస్యాత్మక ప్రాంతాలు, ప్రార్థనాలయాల వద్ద సి.సి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య తెలిపారు.అయితే నిర్వాహకులు కూడా గణేష్ మండపాల వద్ద ఎవరికివారు సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు.మంటపాల వద్ద నిర్వాహకులు రాత్రి వేళల్లో తప్పనిసరిగా ఉండాలని అన్నారు. సామాజిక మాధ్యమాలలో చేసే పోస్టింగ్ లపై ప్రత్యేక నిఘా ఉంచుతామని, ప్రశాంతతకు భంగం కలిగిస్తూ అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సహృద్భావ వాతావరణంలో పరస్పర సహకారంతో శోభాయమానంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని, వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని,ప్రతి మండపం వద్ద పోలీసులను నియమిస్తామని అన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్,సబ్ కలెక్టర్లు వికాస్ మహతో,అభిజ్ఞాన్ మాలవ్య,ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావి, అదనపు డీసీపీ బస్వారెడ్డి, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రవి బాబు, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్,నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకటరెడ్డి,వివిధ శాఖల అధికారులు,సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు,శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గురు నానక్ లో ఘనంగా జరిగిన ఒరియెంటేషన్

### యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ సర్దార్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ అధ్యక్షతన. గురునానక్ డైరెక్టర్ పి పార్థసారథి ముఖ్య అతిథి,ఎస్ కృతి వాసన్.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 20: మంగళవారం ఇబ్రహీంపట్నం కేంద్రంలో ఉన్న గురునాన కాలేజీ

హైదరాబాద్,ఆగస్ట్ 20, 2025 గురు నానక్ విద్యాసంస్థలలో 2025%-%26 విద్యా సంవత్సరానికి సంబంధించి కొత్త విద్యార్థుల కోసం ఒరియెంటేషన్ కార్యక్రమం నూతన విద్యార్థులు మరియు వారి తల్లి తండ్రుల సమక్షంలో నేడు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం విద్యార్థుల జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించడం తోపాటు,సంస్థ యొక్క విలువలు,దృష్టికోణం మరియు విద్యా సంస్కృతిని వారికి పరిచయం చేసింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా ప్రయాగ్ కన్స్యూమర్ కేర్ సంస్థలో చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న కృతివాసన్ ఎస్, నోబుల్ 'క్యూ'



కంపెనీ జనరల్ మేనేజర్ శ్రీ సురేష్ పెరుగు, ఉన్నికృష్ణన్ సెయింట్ ఎన్టెస్ట్,ఆర్ సి ఐ-డిఆర్డిఓ హాజరయ్యారు. వారి విస్తృత పరిశ్రమ అనుభవం ఆధారంగా వారు విద్యార్థులకు ప్రేరణాత్మకంగా ప్రసంగిస్తూ,ఉన్నత లక్ష్యాలు పెట్టుకోవాలని,నిరంతర విద్య మరియు ఆవిష్కరణపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమానికి గురు నానక్ విద్య సంస్థల వైస్ చైర్మన్ మరియు గురు నానక్ యూనివర్సిటీ చాన్సలర్ అయిన సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ అధ్యక్షత వహించారు. ఆయన విద్యార్థులను హృదయపూర్వకంగా ఆహ్వానిస్తూ,సమగ్ర విద్యను అందించడంలో సంస్థ తీసుకుంటున్న కృషిని వివరించారు. గురు నానక్ ఇన్‌స్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు గురు నానక్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డా.హెచ్.ఎస్.సైనీ విద్యా ప్రణాళిక, పరిశోధన అవకాశాలు మరియు విద్యార్థుల అభ్యున్నతికి సంస్థ చేపట్టిన కార్యక్రమాలపై విశ్లేషణాత్మకంగా ప్రసంగించారు. కార్యక్రమంలో డా.ఎస్ శ్రీనాథ రెడ్డి, డైరెక్టర్,గ్నిటీసీ, డా.సంజీవ్ శ్రీవాస్తవ,డైరెక్టర్,గురు నానక్, డా.పి.పార్థసారథి, జాయింట్ డైరెక్టర్,డా.కె.వెంకట రావు,ప్రిన్సిపల్,, డా.రిషి సయాల్, అసోసియేట్ డైరెక్టర్,,డా.ఎస్.వి.రంగనాయకులు, డీన్ ,అసిస్టెంట్ డైరెక్టర్ డా.కేదార్నాథ్, ,డా.భాస్కర్,విజయలక్ష్మి, మొదటి సంవత్సరం కోఆర్డినేటర్లు, వినయ్ చోప్రా,డైరెక్టర్ - మరియు హెడ్ - కార్పొరేట్ రిలేషన్స్,కర్నల్ (రిటైర్డ్) జోయన్తా సర్కార్, జీఎం అడ్మిన్,ఇతర విభాగ అధిపతులు సిబ్బంది పాల్గొని విద్యార్థులు వారి తల్లితండ్రులకు మార్గదర్శక ఉపన్యాసాలు చేస్తూ వాటి ప్రాముఖ్యతను తెలియచేసారు. అనంతరం విద్యార్థుల కోసం ఇంటరాక్టివ్ సెషన్లు, సాంస్కృతిక ప్రదర్శనలు క్యాంపస్ టూర్ ఏర్పాటు చేస్తూ విద్యార్థులు తమ విద్యా ప్రస్థానాన్ని ఉత్సాహంగా ప్రారంభించేందుకు అనుకూల వాతావరణం కల్పించడానికి నిర్వాహకులు చేసిన కృషిని తల్లి తండ్రులు ప్రశంసించారు.

## మరణించిన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది



### మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 20(నేటి శుభోదయ): కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు,నాయకులకు వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరికెల నర్సారెడ్డి అన్నారు.బుధవారం సిరికొండ మండలంలోని తూంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ యూత్ అధ్యక్షుడు ఏషాల మహేందర్ అన్న ఇటీవల చనిపోవడంతో వారి యొక్క కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించడం జరిగింది.అనంతరం వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకొని ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు.వారితో డిసిసి డెలిగేట్ చెలిమెల నర్సయ్య, బండారి నరేష్,మోతె నవీన్ రెడ్డి,సిరిపురం గంగారెడ్డి, మగ్గిడి రాంరెడ్డి,బాలరాజ్ నాయక్,మాజీ జెడ్పిటిసి మాన్సింగ్ నాయక్,లక్ష్మణ్ రాజేశ్వర్గౌడ్,ఆసిఫ్,దిగంబర్, తిరుపతి,గరుగుల పురుషోత్తం,ఎక్స్ ఎంపిటిసి లింగం,తూంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## కొల్లి శారదా మునిసిపల్ హెూల్ సేల్ కూరగాయల మార్కెట్ తరలింపుపై వస్తున్న పుకార్లను నమ్మవద్దు మేయర్ రవీంద్ర



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని కొల్లి శారదా మునిసిపల్ హెూల్ సేల్ కూరగాయల మార్కెట్ తరలింపుపై వస్తున్న పుకార్లను నమ్మవద్దని, నగరంలో కొన్ని వ్యాపార సంఘాల వారు వ్యాపారస్తులకు అసత్య వదంతులు సృష్టిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అవి పూర్తి అవాస్తవమని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొల్లి శారదా మునిసిపల్ హెూల్ సేల్ కూరగాయల మార్కెట్ లోని 81 షాపులకు 25 సంవత్సరాలు లీజు గడువు ముగిసినందున నిబంధనల ప్రకారం ఈ నెల 18 నుండి 20వ తేదీ వరకు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించడం జరిగిందని, దీని వలన నగర పాలక సంస్థ చరిత్రలో రికార్డ్ స్తాయిలో జిఎంసికి ఆదాయం పెంచేలా వ్యాపారస్తులు భారీ సంఖ్యలో పాల్గొనడం అభినందనీయమన్నారు. నగర పాలక సంస్థ అభివృద్ధికి దోహదపడే ఆదాయ వనరుల పెంపుదలకు ఇదొక గొప్ప ఉదాహరణన్నారు. నగర పాలక సంస్థ ఆదాయానికి భంగం కలిగించేలా వ్యవహరించే ఎవరిపైనైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. కొంతమంది వ్యాపార సంఘాల పేరుతో కొల్లి శారదా హెూల్ సేల్ మార్కెట్ తరలిస్తున్నారనే వదంతులు, నగరంలోని వేరే ప్రాంతంలో నూతన హెూల్ సెల్ కూరగాయల మార్కెట్ కు అనుమతులు వచ్చినట్లు తప్పుడు ప్రచారాలు చేస్తూ, వ్యాపారస్తులను గందరగోళానికి గురిచేస్తున్నారని, ఇటువంటి వదంతులను వ్యాపారస్తులు నమ్మవద్దన్నారు. నగర పాలక సంస్థ బస్టాండ్ వద్ద గల కొల్లి శారదా హెూల్ సెల్ కూరగాయల మార్కెట్ తప్ప, నగరంలో ఏ ఇతర హెూల్ సెల్ మార్కెట్ కు అనుమతులు ఇవ్వలేదన్నారు. వదంతులు వ్యాప్తి చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రపంచ దోమల నివారణ దినోత్సవ అవగాహన ర్యాలీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 20(నేటి శుభోదయ): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ దోమల నివారణ దినోత్సవ అవగాహన ర్యాలీని నిజామాబాద్ పట్టణంలోని స్థానిక దుబ్బా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగ మాట్లాడుతూ దోమలు పుట్టకుండా,దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.దోమల ద్వారా వ్యాపించే వ్యాధులైన డెంగీ,మలేరియా,ఫైలేరియా,చికెన్ గున్యా,మెదడు వాపు లాంటి వ్యాధుల్ని నివారించాలని,ప్రధానంగా డెంగీ ప్రభలకుండా,వ్యాపించకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ప్రతి గృహంలో అవగాహన కలిగించి ప్రజలందరినీ చైతన్యం చేయాలని కోరారు.జ్వర సర్వేను ఆంటీ లార్వా చర్యలను డెంగీ పాజిటివ్ వచ్చిన గృహం చుట్టూ 50 ఇళ్ల వరకు పైరిత్రం స్ప్రే చేయాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు హజ్మతున్నీసా బేగం,శిఖరా,డిప్యూటీ డేమో నాగలక్ష్మి,హెచ్ ఇ ఓ లు నటరాజ్ గోవర్ధన్ లింబా రెడ్డి శంకర్ పర్యవేక్షణ సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిలిండర్ లీక్ నిప్పు అంటుకొని నివాస ఇల్లు దగ్ధం

### నాలుగు లక్షల ఆస్తి నష్టం అంచనా



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 20(నేటి శుభోదయ): సిరికొండ మండలంలోని కొండూరు గ్రామంలో బుధవారం ఉదయం సిలిండర్ లీక్ అయి ప్రమాదవశాత్తు నివాస ఇల్లు నిప్పు అంటుకొని దగ్ధమైనట్లు స్థానిక ఏ ఆర్ ఐ నాగయ్య తెలిపారు.నాగయ్య తెలిపిన వివరాల ప్రకారం సుంకేట విజయ భర్త సాయిలు నివాసగృహంలో ప్రమాదవశాత్తు ఉదయం ఏడు గంటల సమయంలో నిప్పంటుకొని విలువైన వస్తువులు నిత్యవసర సరుకులు బట్టలు కొద్దిపాటి బంగారం వెండి అగ్నికి ఆహుతి అయినట్లు ఆయన తెలిపారు.సుమారుగా నాలుగు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేసినట్లు ఆయన తెలిపారు. ఇట్టి నివేదికను పై అధికారులకు అందజేసినట్లు తెలిపారు.

## తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలి




తిరుమలాయపాలెం ఆగస్టు 20 ( నేటి శుభోదయ): తిరుమలయపాలెం మండల కేంద్రంలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి కి వినతి అందజేశారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో రాత్రి వేళలో వీధిలైట్లు వెలగకు ఇబ్బంది పడుతున్నారని సైడ్ డ్రైన్స్ మురుగు కాలువలు తీయాలని వర్షం వస్తే నీళ్లు ఆగి గుంటలో నిలిచిపోతున్నాయని ఆర్ అండ్ బి రోడ్ నుంచి సబ్ స్టేషన్ లోకి వెళ్లే దారి, పక్కన దారిలో రోడ్డు గుంటలు బడి బురద మయంగా మారిందని అటువైపు నడిచే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణ గురవుతున్న భూములను కాపాడాలని, బ్లీచింగ్ చెల్లి దోమల మందు కొట్టి నివారించాలని వ్యాధుల నుండి ప్రజలను రక్షించాలని మండల కేంద్రం సెంటర్లో హైమాస్ లైట్ ఏర్పాటు చేయాలని, వీధిలైట్లు లేక రాత్రి వేళల్లో రోడ్లమీద యాక్సిడెంట్లు జరుగుతున్నాయని గ్రామ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేనియెడల భవిష్యత్తులో ఆందోళన నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ మండల కేంద్రంలో రాత్రి వేళల్లో పెద్ద లైట్లు హైమాస్ లైట్ లేవపోవడం వల్ల చీకటిగా ఉంటూ డ్యూటీలో వచ్చేటువంటి హాస్పిటల్స్ సిబ్బంది మరియు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సెంటర్లో పెద్దలైట్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సెంట్రల్ లైటింగ్ కోసం అనేకసార్లు డిమాండ్ చేస్తున్న పరిష్కారం కావటం లేదని పబ్లిక్ టాయిలెట్ మంజూరైనప్పటికీ వాటిని నిర్మించకపోవడం అన్యాయమని ఒక వెల సమస్యలు పరిష్కారం కక పోతే భవిష్యత్తులో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి నెరుసుల వెంకటేష్, మద్దినేని శ్రీనివాస్, విప్పల నవీన్, కొమ్ము నాగేశ్వరరావు బొజ్జ ముత్తయ్య, నేలమడుగు పుల్లయ్య, పోలే బోయిన ముత్తయ్య, స్వాతిముత్యం తదితరులు పాల్గొన్నారు

# వచ్చే ఏడాది మార్చి కల్లా 10 లక్షల ఇళ్ల నిర్మాణం

### నెల రోజుల్లో 3 లక్షల కుటుంబాలకు గృహప్రవేశాలు

### ఇళ్లులేని పేదలను గుర్తించేందుకు 15 రోజుల్లో సర్వే

### గృహ నిర్మాణ శాఖ సమీక్ష లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

### ఏడాది కాలంలో రూ.2,013 కోట్లు ఖర్చుపెట్టిన ప్రభుత్వం

అమరావతి, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబానికి సొంతిళ్లు ఉండాలని, ఇందుకోసం తలపెట్టిన గృహనిర్మాణ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి 10 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలనే లక్ష్యాన్ని నిర్దేశించిన ముఖ్యమంత్రి వీటిలో 3 లక్షల ఇళ్లకు వచ్చే నెలలో గృహ ప్రవేశాలు జరగాలని స్పష్టం చేశారు. సంక్రాంతి కల్లా మరో 2 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్దిదారులకు అప్పగించాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన ప్రాజెక్టులను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించి నిర్మాణం చేపట్టాలని సూచించారు. బుధవారం సచివాలయంలో గృహ నిర్మాణ శాఖపై అధికారులతో సమీక్షించిన సీఎం రాష్ట్రంలో ఇంకా ఇళ్లులేని పేద కుటుంబాలను గుర్తించి జాబితా రూపొందించాలని ఆదేశించారు. దీనిపై 15 రోజుల్లోగా సర్వే పూర్తి చేయాలన్నారు. పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు పేద కుటుంబాలకు ఇస్తామన్న హామీ మేరకు అవసరమైన స్థలాలను గుర్తించాలన్నారు. పెద్ద కుటుంబాలకు ఉమ్మడి ఇళ్లు నిర్మించే యోచన చేయాలన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ పూర్తి చేసేందుకు విడతల వారీగా నిధులు ఇవ్వాలని చెప్పారు.

### త్వరలో 2,73,709 మంది లబ్దిదారులకు రూ.919 కోట్ల చెల్లింపు

రాష్ట్రానికి పీఎంఏవై(అర్బన్)బీఎల్సీ, పీఎంఏవై (గ్రామీణ్), పీఎం జన్మాన్ కింద మొత్తం 18,59,504 ఇళ్లు మంజూరు కాగా, వీటిలో ఇప్పటికి 9,51,351 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. ఈ ఏడాది కాలంలోనే 2.81 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. వచ్చే నెలలో ఇంకో 19 వేల ఇళ్లు అందుబాటులోకి వస్తాయి. ఈ ఏడాది కాలంలో గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2,013.50 కోట్లు ఖర్చు చేసింది. రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిన మొత్తం 4,305 లేఅవుట్లలో రహదారులు, డ్రైనేజీలు తదితర మౌలికవసతుల కోసం రూ.3,296.58 కోట్ల వ్యయం కానుంది. కుప్పం నియోజకవర్గంలో 4,647 మంది గృహ నిర్మాణ లబ్దిదారులకు రూ.16.37 కోట్లు చెల్లించగా, రాష్ట్రంలోని 2,73,709 మంది లబ్దిదారులకు రూ.919.29 కోట్లు త్వరలో చెల్లించనుంది. పీఎం జన్మాన్ కింద నిర్మించిన 15,753 ఇళ్లకు రూ.100 కోట్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద నిర్మించిన 15,582 ఇళ్లకు రూ.75 కోట్ల నిధులు మంజూరు చేయనుంది. మరోవైపు పీఎంఏవై అర్బన్ కింద ఇళ్లు మంజూరైనప్పటికీ 1,84,510 మంది లబ్దిదారులు ఇంకా గృహ నిర్మాణం చేపట్టలేదని అధికారులు ముఖ్యమంత్రికి వెల్లడించారు.

### తుది దశకు 84,094 టిడ్కో ఇళ్ల నిర్మాణం

2018లో 104 పట్టణ స్థానిక సంస్థల్లో 4,54,706 టిడ్కో ఇళ్లకు టెండర్లు పిలవగా, వీటిలో ప్రస్తుతం 1,77,546 ఇళ్లు పూర్తయ్యాయి. వీటిలో 300 చ.అ. విస్తీర్ణం కలిగిన 45,848 ఇళ్లు, 365 చ.అ. విస్తీర్ణం ఉన్న 12,550 ఇళ్లు, 430 చ.అ. విస్తీర్ణం ఉన్న 25,172 ఇళ్లు మొత్తం 83,570 ఇళ్లను లబ్దిదారులకు ప్రభుత్వం అందించింది. మరో 84,094 టిడ్కో ఇళ్ల నిర్మాణం తుది దశకు చేరింది.

## ఆగస్టు 30, 31 తేదీలలో జరిగే పి డి ఎస్ యూ రాష్ట్ర స్థాయి విద్యా,వైజ్ఞానిక,రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయండి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 20(నేటి శుభోదయ): మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆగస్టు 30,31 తేదీలలో జరిగే రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పి డి.ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ విద్యార్థులను కోరారు. నిజామాబాద్ నగరంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో పి డి ఎస్ యూ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతుల బ్రోచర్స్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఈ దేశంలో శాస్త్రీయ విద్య,కామన్ స్కూల్ విద్యా విధానం కోసం,విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని 50 సంవత్సరాలుగా పోరాడుతుందని, దేశ విద్యారంగంలో కార్పొరేట్ సంస్కరణలను మరియు విద్యా వ్యతిరేక విధానాలను నూతన జాతీయ విద్య విధానం 2020 లో పొందుపరుస్తూ తీసుకువచ్చారని,తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయొద్దని అన్నారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్వీర్యం చేస్తుందని,ప్రభుత్వ స్కూల్స్ నుండి యూనివర్సిటీల వరకు రాష్ట్ర బడ్జెట్ లో సరిపడ నిధులు కేటాయించలేక పోవటం వలన అభివృద్ధికి నోచుకోలేకపోతున్నారని అన్నారు.ఈ నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై సామాజిక సైద్ధాంతిక రాజకీయ చైతన్యాన్ని అందించేందుకు,విద్యారంగ సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొనుటకు ఆగస్టు 30,31 తేదీల్లో మంచిర్యాలలో జరిగే రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో పి డి ఎస్ యూ నగర నాయకులు మనోజ్,సాయికిరణ్,దుర్గాప్రసాద్,ప్రసాద్,అరవింద్,వంశీ, అనన్య,మౌనిక,శ్రీజ,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ బ్యాంక్ లో డ్వాక్రా మహిళల డబ్బులు 2 కోట్లు అవినీతి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య.

### యాచారం ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ కి వినతి పత్రం.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 20: బుధవారం యాచారం మండలంలో వ్యవసాయ కార్మిక సంఘం,జిల్లా అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ,చౌదర్ పల్లి గ్రామంలో ఇటీవల డ్వాక్రాగ్రూపు మహిళల 2 కోట్ల రూపాయల అవినీతి పై, ఎస్బిఐ బ్యాంక్ ముందు ధర్నా జరిగిన విషయం పై,వారం రోజులైనా,ఏమి చెప్పక పోవడంతో,విచారణ వేగవంతం చేసి,అవినీతి చేసిన వారిపై చర్య తీసుకోవాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో, ఎస్బిఐ యాచారం మేనేజర్ కి మెమోరండం ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు సిహెచ్ పుష్ప,మండల నాయకులు సొంటే రాములు, మణికంఠ గ్రూపు సభ్యులు బాధితులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే అభివృద్ధి పనులు

### హుస్సేన్ నగర్ లో అక్రమణల తొలగింపును అడ్డుకున్న ఎమ్మెల్యే నసీర్

### ముందస్తు సమాచారమిచ్చి ఆక్రమణలు తొలగించండి

### ప్రత్యామ్నాయం లేకుండా ఆక్రమణలు తొలగిస్తే ఇబ్బందులు

### ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టండి



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆక్రమణలు తొలగించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే నసీర్ అధికారులకు సూచించారు. బుధవారం గుంటూరు మున్సిపాలిటీ అధికారులు స్థానిక హుస్సేన్ నగర్ లో ఆక్రమణ తొలగింపు చేపట్టారు. దీంతో స్థానికులు ఎమ్మెల్యే నసీర్ కు సమాచారం ఇవ్వడంతో ఆ ప్రాంతానికి వెళ్లారు. తమకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆక్రమణలు తొలగిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు నగరాభివృద్ధికి ప్రజల సహకారం పూర్తిగా అవసరమని అధికారులకు తెలిపారు. ముందస్తుగానోటీసులు ఇవ్వకుండా ఆక్రమణలు ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. నగరంలో ఎలాంటి ఆక్రమణలు తొలగించాలన్న ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతంలో నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తుంటారని, వారికి ప్రత్యామ్నాయం లేకుండా తొలగిస్తే ఇబ్బంది పడతారని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు ఒక ప్రణాళిక ప్రకారం చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.



## జంగయ్య మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు.

### సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య.

### సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ.

### మండల పార్టీ నాయకులు భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 20: యాచారం మండలం పరిధిలో నల్లవెల్లి గ్రామంలో సిపిఎం శాఖ కార్యదర్శి ఎం ఐలయ్య తమ్ముడు, ఎం జంగయ్య ఆరోగ్యం బాగాలేక మరణించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ మాట్లాడుతూ,నల్లవెల్లి గ్రామంలో జంగయ్య మరణించడం, పార్టీకి తీరని లోటు అని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం జంగయ్య తన వంతు కృషి చేశారని అన్నారు, ఆయన మరణం పట్ల తన కుటుంబానికి కూడా ప్రగాఢ సానుభూతి తెలిపారు,అదేవిధంగా తన కుటుంబానికి సిపిఎం పార్టీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య, మండల కమిటీ సభ్యులు ఉడుతల జంగయ్య,తావు నాయక్ ,సీనియర్ నాయకులు సత్తయ్య,శ్రీశైలం, వెంకటేష్ ,చంద్రయ్య,జంగయ్య, మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### ఎస్సై లక్ష్మీకాంతం



కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు, ఆగస్టు 20, (నేటి శుభోదయ): విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రత్తిపాడు ఎస్ఐ లక్ష్మీకాంతం అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఉత్తర కంచి ఆక్స్ఫర్డ్ స్కూల్లో ఈగల్ క్లబ్స్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ఎస్సై లక్ష్మీకాంతం మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి విద్యార్థులు చెడు వ్యసనాలకు, వ్యామోహాలకు లోను కాకుండా విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని అన్నారు. విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాలు, బెట్టింగ్లు, సెల్ ఫోన్లు వినియోగించరాదన్నారు. విద్యార్థులు చదువు పట్ల దృష్టి సారించి ఉన్నత స్థాయికి చేరుకుని తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు వచ్చేలా విద్యార్థులు మెలగాలన్నారు. ఎస్సై లక్ష్మీకాంతం ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాలువా తో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.



## పీసీసీ మెంబర్ ధరణాలకోట శ్రీను ఆధ్వర్యంలో ప్రత్తిపాడులో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు, ఆగస్టు 20, (నేటి శుభోదయ): ఆధునిక భారత రూపకర్త, ఐటీ విప్లవ పితామహుడు, మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను బుధవారం మాజీ కేంద్రమంత్రి ఎం ఎం పల్లం రాజు ఆదేశాల మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నేత పిసిసి మెంబర్ ధర్నాల కోట శ్రీను ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కళామందిర్ సెంటర్లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ముందుచూపు వల్లే భారతదేశం ఇప్పుడు ఆర్థిక, సాంకేతిక రంగాల్లో పటిష్టంగా మారిందని, స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్, యువతకు 18ఏండ్లకే ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు రాజీవ్ గాంధీ హయాంలో తీసుకున్నవే అని గుర్తుచేశారు. దేశానికి ఐటీ రంగం తెచ్చిన ఘనత, విదేశీ పెట్టుబడులు,మహిళలు అభివృద్ధి పథంలో వివిధ పథకాలు ప్రవేశపెట్టడం రాజీవ్ గాంధీ ముందు చూపు వల్లే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో కందిమల్ల శామ్యూల్, దాసరి సత్తిబాబు, స్వర్ణ పూడి కోటేశ్వరరావు, మూరా రాంబాబు, కాకర నాగేశ్వరరావు, సలాది దొరబాబు, మువ్వల అప్పన్న,తదితరులు పాల్గొన్నారు

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620